17-2Pg1exHMNWJQEBVTG.qxd:17-2Pg1exHMNWJQEBVTG.qxd 1/1/02 7:35 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

17-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 17 పేజీలు: 16 వెల: 6.50

అసెంబ్లీలో కేజ్రీవాల్ విశ్వాస పరీక్ష తీర్మానం

అయోధ్య రామాలయం రోజూ గంటసేపు మూసివేత

5 లో



శుక్రవారం హర్యానాలోని రేవారి వద్ద కొత్త రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

## బంధుప్రీతి విషవలయంలో కాంగ్రెస్

### అందుకే ఆ పార్టీని వీడి వెళ్లిపోతున్నారు: జైపూర్‌లో ప్రధాని మోడీ ధ్వజం

**జైపూర్, ఫిబ్రవరి 16:** బంధుప్రీతి అనే విషవలయంలో కాంగ్రెస్‌పార్టీ చిక్కుకునిపోవడంతో ఆపార్టీని అందరూ వీడి వెళ్లిపోతున్నారని ప్రధాని నరేంద్ర మోడీ ఎద్దేవాచేసారు. వికసిత్‌భారత్; వికసిత్ రాజస్థాన్ కార్యక్రమంలో పాల్గొన్న మోడీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆపార్టీలోని నేతలు వీడి వెళ్లిపోతున్నారని, వంశపారంపర్య రాజకీయాలతో పాటు బంధుప్రీతి రాజకీయాలు ఆపార్టీలో ఎక్కువయిపోయాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మోడీని వ్యతిరేకించాలన్న ఏకైక అజెండాతో పనిచేస్తోందని, పార్టీ ఘోరంగా ఓటమి పాలయినా కూడా ఆ పార్టీ వైఖరి మారలేదని అన్నారు. వర్చువల్‌గా పాల్గొన్న ఈకార్యక్రమంలో మోడీ రాజస్థాన్‌లో 17 వేల కోట్లతో ఉన్న అభివృద్ధిప్రాజెక్టులకు ప్రారంభోత్సవం చేసారు. ఈసందర్భంగానే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మోడీని వ్యతిరేకించాలిఅన్న ఏకైక అజెండాతో పనిచేస్తోందని, మోడీపై అసత్యాలు ప్రచారంచేసి సమాజాన్ని విభజించాలని కుట్రలుచేస్తోందని, అయితే వంశపారంపర్యపాలనలోను, బంధుప్రీతి రాజకీయాలతో విసుగెత్తిన ఆపార్టీనేతలు ఒక్కొక్కరుగా పార్టీనుంచి వెళ్లిపోతున్నారని, అయినా పార్టీ ధోరణి మానుకోవడంలేదన్నారు. ఆపార్టీకి దూరదృష్టి లేకపోవడం, భవిష్యత్తును అంచనా వేయలేని స్థితిలో ఉందని, సానుకూల ప్రణాళికల నిర్మాణం చేయలేకపోతోందని, ఇందుకు నిర్దిష్టమైన రోడ్ మ్యాప్ లేదని, పార్టీకి ఉన్న రోడ్‌మ్యాప్ మొత్తం మోడీని వ్యతిరేకించడమేనని ఎద్దేవాచేసారు. ప్రధానిగా తానుఇచ్చిన హామీలు నెరవేర్చడంతో కొందరికి నిద్రపట్టడంలేదని, ప్రస్తుతం కాంగ్రెస్‌లో అదేపరిస్థితి ఉందని విమర్శించారు.

ఇటీవలే ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారని అయితే పార్టీ మాత్రం అందుకు అంగీకరించడానికి సిద్ధంగాలేద న్నారు. ఎవరైనా తనను ఎక్కువ విమర్శిస్తునారని భావిస్తే అది కాంగ్రెస్ మాత్రమేనని ప్రధాని పేర్కొన్నారు.



రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్లు పరిశీలిస్తున్న దృశ్యం

## రాజ్యసభ: ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు సక్రమమే

### స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కృతి

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యసభ ఎన్నికలకు సంబందించి ఏపీ అసెంబ్లీనుంచి ముగ్గురు సభ్యుల ఎంపిక కోసం దాఖలైన దరఖాస్తుల పరిశీలన శుక్రవారం జరిగింది.మొత్తం మూడు స్దానాలకు నలుగురు అభ్యర్దులు నామినేషన్లు పడ్డాయి.అధికార పార్టీ వైకాంగ్రెస్ అభ్యర్దులు గొల్ల బాబురావు,వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాధ్‌రెడ్డిలు రెండు సెట్లు నామినేషన్లు వేసారు. ఇండపెండెంట్‌గా పెమ్మసాని ప్రభాకర్ నాయుడు శుక్రవారం నామినేషన్ వేసారు.శుక్రవారం నామినేషన్లు ఏపీ ప్రధానఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. విజయరాజు పరిశీలించారు,పెమ్మసాని నామినేషన్ దాఖలు చేసినప్పటికి ఆయనకు నిబంధనలను అనుసరించి 10మందితో కూడిన పత్రాన్ని సమర్పించలేదన్నారు. దాంతో ఆయన >>2

# నాణ్యమైన విద్య మనవాక్కు

### 'ఎడెక్స్'తో విద్యాశాఖ ఒప్పందం

### ప్రపంచస్థాయి విద్య అందరికి అందాలి: సిఎం జగన్

### కొత్త టెక్నాలజీతో బోధన, అధ్యయనం

### 12 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం



ఎడెక్స్ ఆన్‌లైన్ కోర్సులను శుక్రవారం ప్రారంభిస్తున్న సీఎం జగన్. చిత్రంలో మంత్రి బొత్స తదితరులు

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్ని వర్గాలకు చెందిన పేద విద్యార్దులు ప్రపంచస్థాయి విద్యతో పోటీపడాలని, అప్పుడే భవిష్యత్తు మారుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.ఏపీలో చదువుల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంకు నాంది పలుకుతున్నామన్నారు. విద్య కనీస హక్కు అనే నినాదానికి తోడుగా కొత్త నినాదాన్ని ప్రభుత్వం ఇప్పుడు చేస్తోందన్నారు.పిల్లలకు నాణ్యమైన విద్య అనేది హక్కు అనేది మన కొత్త నినాదం అన్నారు.నాణ్యమైన విద్యను అందించడంలో మనం వెనుకబడితే, మిగతా వాళ్ళు మనల్నిదాటి ముందుకు వెళ్ళి పోతారన్నారు.ఈ దేశంలో ఉన్న వారితో కాదు మనపోటీ, ప్రపంచంతో మనం పోటీ పడుతున్నామన్నారు.మన పిల్లలు మెరుగైన ఉద్యోగాలు సాధించాలన్నారు, మంచి,మంచి జీతాలు సంపాదించాలన్నారు. నాణ్యమైన విద్య ద్వారానే ఇది సాధ్యం అని అన్నారు,ఉన్నత విద్యారంగంలో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది, శుక్రవారం సీఎం మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సమక్షంలో ప్రముఖ విద్యాపోర్టల్ ఎడెక్స్ ప్రతినిధులతో విద్యాశాఖ ఒప్పందంపై సంతకం చేసింది.ఎడెక్స్ వ్యవస్థాపకులు ప్రొపెసర్ అనంత అగ ర్వాల్ ఎడెక్స్ ఇతర ప్రతినిధులు ఏపీ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవ హార్‌రెడ్డి, ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, విద్యాశాఖా ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, కాలేజీ ఎడ్యుకేషన్ కమీషనర్ పోలా భాస్కర్, ప్రాథమిక విద్యాశాఖ కమిషనర్(మౌలిక వస తుల కల్పన) కాటమనేని భాస్కర్ తదితరులు ఒప్పంద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం ప్రముఖ ఆన్‌లైన్ కోర్సుల సంస్థ "ఎడెక్స్"తో , ప్రపంచ స్థాయి వర్సిటీ కోర్సులను అందించే ప్రముఖ ఈ -లెర్నింగ్ ప్లాట్‌ఫాంలమధ్య ఒప్పందం కుదిరింది.బోధన,అధ్యయనం కోసం కొత్త టెక్నాలజీ వినియోగంతో ఎడెక్స్,రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ సంయుక్త రూపొందించాయి. రాష్ట్రంలోని 12 లక్షల మందికిపైగా విద్యార్దుల వరల్డ్ క్లాస్ వర్శి టీలు, ఇతర విద్యాసంస్దలు అందించే 2,000పైగా ఎడెక్స్ ఆన్‌లైన్ కోర్సులను రెగ్యూలర్ కోర్సులతో పాటు ఉచితంగా చదువుకుని, సర్టిఫికెట్లు పొందే అవకాశం ఉంది. ప్రపంచంలో అత్యున్నత స్థాయి విశ్వవిద్యాలయాలు, సంస్దలకు చెందిన అత్యుత్తమ అధ్యాపకులతో రాష్ట్ర విద్యార్దులకు బోధన అందించనున్నారు. హార్వర్డ్.ఎంఐటీ.,ఆన్ఫర్డ్.కేంబ్రిడ్జి సహభా అత్యుత్తమ వర్శిటీల నుంచి ఆ కోర్సుల సర్టిఫికెట్లు, క్రెడిట్లు జారీకానున్నాయి,ఈ ఆన్‌లైన్ కోర్సుల చేయడం వల్ల రాష్ట్ర విద్యార్దులకు మంచి వేతనాలతో జాతీయ, అంతర్జాతీయ ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెరుగాయి.మన రాష్ట్రంలోని 12లక్షల మందికి ఎడెక్స్ ఒప్పందంతో ప్రయోజనాలు కలిగిస్తాయన్నారు. ప్రపంచంలో అనువ్యాంగా మారుతున్న శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు సామాజిక, సాంఘికశాస్త్రాలకు సంబం ధించి వివిధ సబ్జెక్టులను మన విద్యార్దులు ఉచితంగా నేర్చుకునే అవకాశం, కోర్సులో ఎక్కువ వర్టికల్స్ పెట్టడం ద్వారా విద్యార్ధి >>2



## రాష్ట్ర ఓబిసి చైర్మన్‌గా రంగనాథ్ నియామకం

**విజయవాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (అతవాలే) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి చైర్మన్‌గా గుంటూరుజిల్లా మంగళగిరికి చెందిన పరసా రంగనాధ్‌ను నియమించారు. రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జాతీయ అధ్యక్షులు కేంద్ర సామాజిక సాధికారిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అతవాలే సూచన మేరకు పార్టీ జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వరరావు రంగనాధ్‌కు జాతీయ అధ్యక్షులు కేంద్రమంత్రి సమక్షంలో నియామకపత్రాన్ని అందచేశారు. ఆ మేరకు జాతీయ అధ్యక్షులు రాందాస్ అతేవాలే, జాతీయ కార్యదర్శి నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓబిసిలను బలోపేతం చేయాలని రాష్ట్ర జిల్లా నియోజకవర >>2

## స్కిల్ స్కామ్ కేసు మార్చి1కి వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ కుంభకోణం కేసులో శిరీష్ చంద్రకాంత్‌షా అప్రూవర్‌గా మారిన నేపథ్యంలో సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణను మారి1కి వాయిదావేసింది.డొల్ల కంపెనీగా అభియోగాన్ని ఎదుర్కొంటున్న ముంబాయికి చెందిన ఎలైడ్ కంప్యూటర్స్ సంస్దలో శిరీష్ చంద్రకాంత్‌షా కీ అడ్మినిస్ట్రేటర్‌గా ఉన్నారు. స్కిల్ స్కామ్‌లో 13వ నిందితుడిగా శిరీష్ ఉన్నారు.ఆయన అప్రూవర్‌గా మారతారని సీఐడీ చెబుతుంది .ఆయనను నుంచి వాంగ్మూలాన్ని స్వీకరించాలని సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఏసీబీకోర్టు మార్చి1వ తేదీకి విచారణను వాయిదావేసింది.ఈ కేసులో రెండో నిందితుడుగా ఉన్న స్కిల్ సంస్థ మాజీ డైరెక్టర్ విశ్రాంత ఐఏఎస్ కె.లక్ష్మీనారాయణ వేసిన పిటిషన్‌ను ఏసీబీకోర్టు నేడు విచారించి వాయిదా వేసింది.

## 'వికసిత్ భారత్' దిశగా అడుగులు

### 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలబెడదాం

### జగ్గయ్యపేటలో 150 అడుగుల ఎత్తు జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** వికసిత్ భారత్ సంకల్పసిద్ధి దిశగా అడుగులు వేద్దాం అంటూ ఆ ంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచెయ్యాలంటూ, జగ్గయ్యపేటలో చారిత్రాత్మక ఔన్నత్యానికి ప్రతీకగా 150 అడుగుల ఎత్తులో రెపరెపలాడుతున్న జాతీయ జెండా ఇక నుండి స్ఫూర్తిని అందిస్తుందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం నుండి కోదాడకు పోవు రహదారిలో విష్ణుప్రియ నగర్ వద్ద ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలకవర్గ సభ్యులు సామినేని ఉదయభాను సంకల్పంతో 150 అడుగుల ఎత్తుతో ఏర్పాటుచేసిన భారీ జాతీయ జెండాను శుక్రవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆవిష్కరించారు. రాష్ట్ర గవర్నర్‌తో ఒక జాతీయ కార్యక్రమాన్ని జగ్గయ్యపేటలో నిర్వహించటం ఇదే ప్రధమం కాగా భారీ జాతీయజెండా ఆవిష్కరణ చారిత్రక వైశిష్ట్యాన్ని సంతరించుకుంది. కార్యక్రమాన్ని ఆధ్యంతం ప్రభుత్వవిప్ ఉదయభాను, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆదర్శవంతంగా నిర్వహించి సభను శోభాయమానం చేశారు. విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని), ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, యువనేత సామినేని వెంకట కృష్ణప్రసాద్, వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, మాజీ కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రామయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు. సభలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ 150 అడుగుల ఎత్తులో జాతీయ పతాకాన్ని ఏర్పాటుచేసేందుకు ఎంఎల్ఏ ఉదయభాను విశేషమైన కృషిచేశారని ప్రత్యేకంగా అభినందించారు. జాతీయపతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయమని, దేశప్రజల గుండెల్లో ఆయన నిలిచిపోతారని అన్నారు. దేశంలో 418అడుగుల అతి ఎత్తులో అటారి-వాఘ సరిహద్దు >>2



జగ్గయ్యపేటలోని తిరంగపార్కులో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు.

## మెగా డిఎస్సీ, జాబ్ క్యాలెండర్ ఏదీ?

### నిరుద్యోగులను వంచించిన సర్కార్

### ప్రభుత్వానికి అర్థమయ్యేలా చెబుతాం: పవన్

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** పాదయాత్రలో అడిగినవాళ్లకి, అడగనివాళ్లకి హామీలు గుప్పించిన జగన్‌రెడ్డి పాలనలోకి వచ్చాక, అన్నివర్గాలను క్షోభకు గురిచేశారని, భవిష్యత్‌పై ఎన్నో ఆశలుపెంచుకున్న యువతను వంచించారని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్నారు. 23వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీచేస్తూ మెగా డిఎస్సీ ప్రకటిస్తామని చెప్పారని, ఇపుడు సిఎం సలహాదారులే అసలు డిఎస్సీ ఎందుకో చెప్పండి అని దబాయించటం వైకాపా మోసాన్ని వెల్లడిస్తోందని పేర్కొన్నారు. డిఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు, గ్రూప్ 2 ఉద్యోగార్థుల ఆందోళనలు, వారు పార్టీకి అందించిన విజ్ఞాపనలను పవన్ కల్యాణ్ దృష్టికి నాయకులు శుక్రవారం సాయంత్రం తీసుకొచ్చారు.. గ్రూప్2 పరీక్షను ఈనెల 25న నిర్వహిస్తామని చెప్పారని, అదేరోజు బ్యాంకు పీఓ ఉద్యోగాలకు మెయిన్స్ ఉందని, ఏమాత్రం ప్రణాళిక లేకుండా ఏపీపీఎస్సీ షెడ్యూల్ ఇవ్వడటంపై నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని నాయకులు తెలిపారు.. ఈ అంశాలపై పవన్‌కళ్యాణ్ స్పందిస్తూ కృష్ణాజిల్లా పర్యటనలో భాగంగా అవనిగడ్డ వెళ్లినపుడు డిఎస్సీకి సిద్ధం అవుతున్న యువకుల ఆవేదన తెలుసుకున్నానని, అలాగే పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు సన్నద్ధమైన వాళ్లూ , ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు.



ఆ ఉద్యోగాలకు ప్రకటన వచ్చి ఏడాది దాటినా ఇప్పటికీ నియామకాలు చేయలేదన్నారు.. నిరుద్యోగుల ఆందోళనను గుర్తించే మనసు ఈ పాలకు లేదన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారని, ఈ హామీని కూడ గాలికొదిలేశారన్నారు. ఏరుదాటి తెప్ప తగలేసిన ఈ పాలకులకు నిరుద్యోగుల ఆందోళన ఎలా ఉందో మన పార్టీ తరపున తెలియజేద్దామన్నారు.. భవిష్యత్‌పై ఎన్నో ఆశలు పెంచుకున్న యువతకు జనసేనపార్టీ భరోసా ఇస్తుందన్నారు. త్వరలో విడుదల చేసే ఉమ్మడి మేనిఫెస్టో వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటుందని పవన్ పేర్కొన్నారు.



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాణికం ఠాగూర్

## అధికారంలోకి వస్తాం

### ప్రణాళికలు రూపొందిస్తున్నాం

### రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణికం ఠాగూర్

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రణాళికలు వేస్తున్నాం అని ఏపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాగూర్ వెల్లడించారు. ఇక్కడ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి,కర్ణాటక సీఎం సిద్ద రామయ్య తదిత >>2

# నేడే సమాచార ఉపగ్రహ ప్రయోగం

### 'షార్'లో ఏర్పాట్లు పూర్తి

### ముహూర్తం సాయంత్రం 5.35 గంటలకు

### నిర్ణీత కక్ష్యకు చేరితే డిజిటల్ ఇంటర్నెట్ రంగాలకు ఎంతో మేలు





ఇస్రో ప్రయోగిస్తున్న ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో శాస్త్రవేత్తలు మరో అత్యంత కీలకమైన ఉపయో గాత్మకమైన ఉపగ్రహాన్ని శనివారం ప్రయోగిస్తున్నారు. శ్రీహరికోట లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ 3డిఎస్ పేరుతో సమాచార సేవలకు ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టేందుకు సిద్ధమయ్యారు. 2274 కిలోల బరువు ఉన్న కనీసం పదేళ్ల పాటు దేశానికి సేవలు అందిస్తుందని అనుకుంటున్న ఇన్‌శాట్ 3డిఎస్ బహుళ ప్రయోజనాల కోసం రూపొందించబడింది. ఇప్పటికే భారత్ ఎన్నో ఇన్‌శాట్ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి ఉంది. అయితే వాటిలో కొన్ని కాలం తీరాయి. మరికొన్ని ఉపగ్రహాలు విజయవంతంగా కక్ష్యకు చేరలేకపోయాయి. గతంలో భారీ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిని అనుకున్న కక్ష్యలోకి చేర్చలేకపోయిన శాస్త్రవేత్తలు ప్రస్తుతం ఇన్‌శాట్ 3డిఎస్ పేరుతో సరికొత్తగా శాటిలైట్‌ను రూపొందించి ప్రయోగిస్తున్నారు. ఈ ఉపగ్రహ నిర్మాణం కూడా కొత్త డిజైన్‌తో రూపొందించారు. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్ఎల్‌వి) సిరీస్‌లో ఇప్పటికి 15 రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించి ఉన్నారు. రెండు వేల కిలోలకు పైగా ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి చేర్చగలిగే సామర్థ్యం కలిగిన ఈ తరహా రాకెట్లలో కొన్ని ఫెయిల్యూర్స్ ఉన్నాయి. అయితే ఇటీవల జిఎస్ఎల్‌వి ప్రయోగాలు కూడా మన సాంకేతిక పరిజ్ఞానంతోనే రూపొందించబడి విజయవంతమయ్యాయి. ప్రస్తుతం 10వసారి పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రాకెట్‌లోని మూడవ కీలకదశ అయిన క్రయోజనిక్ ఇంజన్‌ను రూపొందించుకొని శాస్త్రవేత్తలు 16వ జిఎస్ఎల్‌వి ప్రయోగానికి సిద్ధమయ్యారు. ఈ రాకెట్ మూడు దశలతో నిర్మితం కాగా, >>2

## 26 నుంచి కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

### అగ్రనేతలు ఖర్గే, ప్రియాంక రాక

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురంలో శుక్రవారం రాయలసీమలోని 8 జిల్లాల కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల, పార్టీ నాయకులతో కాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై, ఈ నెల 26వ తేది అనంతపురంలో జరగబోయే సభను విజయవంతం గురించి ప్రత్యేక సమావేశం కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. అనంతపురం శివారులోని ఒకకళ్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ >>2

17-2pg2exHNWMJQE.qxd:17-2pg2exHNWMJQE.qxd 1/1/02 7:14 AM Page 1






శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'లక్ష్య' సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ తదితరులు

# అధికారంలోకి వస్తాం

>> రులు వస్తారన్నారు. అనంతపురంలో శుక్రవారం రాయలసీమలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల పార్టీ నాయకులతో కాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రత్యేక సమావేశం కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు ఎన్.రఘువీరారెడ్డి, డాక్టర్ సైలజనాథ్, తులసిరెడ్డి, రాజు, జంగా గౌతం, శంకర్, దాదా గాంధీ, కెటి శ్రీధర్, ప్రతాప్‌రెడ్డి, కోటా సత్యం, సుధా కర్ తదితరులు రాయలసీమలోని 8 జిల్లాల కాంగ్రెస్ నాయకులు నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాగూర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎ న్నికలకు రెడీ గా ఉంది అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశాఖపట్నం జరిగే కాంగ్రెస్ సభకి వస్తున్నారని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో జరిగే ఎన్నికల ప్రచారంలో తెలంగాణ సీఎంతో పాటు కర్ణాటక కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా పాల్గొంటారని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఏపిలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం పని చేస్తారన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు రాహుల్ గాంధీ ఏపికు ప్రత్యేక హోదాకు కట్టుబడి ఉన్నారు అని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏపి ప్రయోజనాలను బిజెపి దగ్గర తాకట్టుపెట్టారని మాణిఖ్యం ఠాగూర్ విమర్శించారు. మా అజెండా చాలా క్లియర్‌గా ఉంది, రాబోయే ఎన్నికల్లో ఆంధ్రా లో కూడా తప్పకుండా గెలుస్తాం అని ఆయన జోష్యం చెప్పారు.

**26న అనంతపురం నుంచి ఎన్నికల ప్రచారం : రఘువీరారెడ్డి**

విలేకరుల సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, సిడబ్ల్యూసీ మెంబర్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 26న ఏఐసిసి అధ్యక్షులు ఖర్గేతో ఎన్నికల శంఖారావం అనంతపురం జిల్లా నుంచి ప్రారంభిస్తామన్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున పెద్ద కాంగ్రెస్ అభిమానులు సమీకరించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తాం అన్నారు. 26వ తేదిన ఖర్గే, షర్మిల, మాణిక్యం ఠాగూర్‌లతో కలసి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామన్నారు. దురదృష్టం కొద్ది ప్రాంతీయ పాఈర్టలు మూడు ఏపిని నాశనం చేశార న్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మేనిఫెస్టో తయారవుతోంది. పోలవరం, రాజధాని, ప్రత్యేక హోదా ఇవ్వన్ని మేనిఫెస్టోలో ఉంటాయని చెప్పారు. ఎ న్నికల్లో పొత్తు పెట్టుకొన్న విషయం కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమితో వచ్చే అందరితో మాట్లాడతాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ చనిపోయింది అన్న పెద్దిరెడ్డి వ్యాఖ్యలపై రఘువీరారెడ్డి ఫైర్ అయ్యారు. ఖూనీలు చేసే వారు కూడా మా గురించి మాట్లా డితే ఎలా అని మాజీ మంత్రి రఘువీరారెడ్డి తెలిపారు. బీజేపి మా పార్టీ ఖాతాలు ఫ్రీజ్ చేయడం చూస్తే మమ్మలని చూస్తే ఎంత భయంగా ఉందో అర్థం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ ఖాతాలో ఉన్న డబ్బు లు అంత ప్రజల దగ్గర నుంచి సేకరించిన విరాళాలు తీసుకున్నదే అని ఆయన వ్యాఖ్యానించారు.

## రాష్ట్ర ఓబిసి ఛైర్మన్‌గా రంగనాథ్ నియామకం

>>స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని ఓబిసిల సమస్యలపై వాటి పరిష్కార దిశగా శ్రమించాలని రంగనాథ్‌కు సూచనలు చేశారు. రాష్ట్ర ఓబిసి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన రంగనాథ్ మాట్లాడుతూ తప్పకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఓబిసిలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బలోపేతం అయ్యే విధంగా పని చేస్తామని అన్నారు.

# నాణ్యమైన విద్య మనవాక్కు

>> తనకు కావాల్సిన వర్టికల్స్ చదువుకునే వీలు కలుగు తుంది. విదేశాలకు వెళ్ళి అక్కడి మేటి కాలేజీల్లో చదువుకోలురి ఎంతో మంది విద్యార్థులు హార్వర్డ్స్, ఎంఐటీ, ఆక్స్ఫర్ట్, కేంబిడ్జి, యుసిబర్కిలీ, లండన్ స్కూల్ ఆఫ్ ఏకనామిక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ది చెందిన విశ్వవిద్యాలయాలు రూపొందించిన కోర్సులను సులభంగా నేర్చుకునే వెసులుబాటు, ఆ విశ్వవిద్యాలయం వారే ఆ సబ్జెక్టులకు అన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు ఇస్తారు. ఆ క్రెడిట్స్ మన కరిక్యూమ్లో భాగమవుతాయి. తద్వారా మన పిల్లలు గ్లోబల్ స్టూడెంట్‌గా ఎదుగుతారు. వచ్చే పదేళ్ళలో టెన్త్ విద్యార్ధి ఐబీ విద్యాబోధన అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఐబీ వాళ్ళతో ఎంవోయూ చేసుకున్నామన్నారు. వచ్చే విద్యాసం వత్సరం టీచర్లుకు సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టిపెట్టామన్నారు. ఆరో తరగతి నుంచి ప్రతి తరగతి గదిని డిజిటలైజేషన్ చేస్తున్నామన్నారు. ట్యాబ్స్ ఇచ్చి పిల్లలకు చదువులు సులభంగా అర్దమయ్యేలా చేస్తున్నామన్నారు. బైజూస్ కంటెంట్‌తో అనుసంధానం చేసామన్నారు. ఈ ప్రయాణం, ఇక్కడితో ఆగిపోకూడదన్నారు. అత్యున్నత విద్యలో కుడా ఇలాంటి అడుగులు వేయాల్సిన అవసరాన్ని భావించి దానిపై దృష్టిపెట్టామన్నారు. ఈ ఐదేళ్ళలో కుడా హయ్యర్ ఎడ్యుకేషన్‌పై పెట్టిన ధ్యాస ఇక ముందు ఎవ్వరు కుడా పెట్టలేదు. పేదరికం పిల్లల చదువులకు అడ్డు రాకూడదన్నారు. దీని కోసం పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇచ్చామన్నారు. ప్రతి ఏటా జూన్- జూలై, అలాగే విద్యాసంవత్సం చివరల్లో కుడా వసతి దీవెనను అందిస్తున్నామన్నారు, ఉద్యోగాల సాధనే ధ్యేయంగా పాఠ్య ప్రణాళిక తీసుకుని వచ్చామన్నారు. డిగ్రీలో కుడా బైలింగువల్: టెక్స్ట్ బుక్స్ తీసుకుని వచ్చామన్నారు. డిజిటల్ విద్యలో భాగంగా డిగ్రీలో కుడా బైలింగువల్ పాఠ్యపుస్తకాలు, 400లకు పైగా ద్విభాషా పాడ్ క్యాస్టులు తీపుకుని వచ్చామన్నారు. రాష్ట్రంలోని 18 యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 3295 పోస్టుల భర్తీ చేయడానికి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటికే కోర్టు కేసులు అధిగమించి, నియామక ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతొందన్నారు. 2019 నాటికి 257 ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే నాక్ గుర్తింపు పొందగా, ఈ రోజు రాష్ట్రంలో నాక్ గుర్తింపు పొందిన విద్యాసంస్థలు 437 ఉన్నాయన్నారు., ఎడెక్స్ తో ఒప్పందంతో దాదాపు 2వేలుకు పైగా కోర్సులు మన పాఠ్యప్రణాళికలో వర్టికల్స్ కింద మన పిల్లలకు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఐంఐటీ, ఎల్ఎస్ఈ, హార్వర్డ్ ఇంకా ప్రఖ్యాత కాలేజీల కోర్సులుకుడా దీని ద్వారా నేర్చుకోవచ్చునన్నారు. క్రెడిట్స్ మన పాఠ్య ప్రణాళికలో భాగం అవుతాయన్నారు. మన దగ్గర అందుబాటులో లేని కోర్సులు కుడా నేర్చుకునే అవకాశం ఉంటుంది. అత్యుత్తమ విశ్వ విద్యాలయాల నుంచి సర్టిఫికెట్లు ఉండడం వల్ల ఉద్యోగం సాధన మరింత సులభతరం అవుతుందన్నారు. మన పిల్లలకు ఇవ్వగలిగిన ఆస్తి విద్య మాత్రమే అన్నారు. నాణ్యమైన విద్య వారికి అందించగలిగితే పేదరికం నుంచి బయటపడతారన్నారు, మంచి కంపెనీల్లో ఉద్యోగాలు లభిస్తాయన్నారు. టాప్-50ర్యాంకింగ్స్‌లో ఉన్న 320 కాలేజీల్లో సీట్లు వస్తే, రూ.1,2కోట్ల వరకు కూడా ప్రభుత్వమే చెల్లిస్తోందన్నారు, విద్యామంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఆన్‌లైన్‌కోర్సులను ఇప్పుడు తమ ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకుని రావడం ద్వారా పేద విద్యార్థులకు ప్రపంచస్థాయిలో గుర్తింపు లభిస్తోందన్నారు. ఇప్పటికే మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అంత ర్జాతీయ స్ధాయిలో గుర్తింపును అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం జగన్ ఎడెక్స్ ఆన్‌లైన్ క్లాసులను ప్రారంభించారు. తన వద్దకు ఈ సందర్భంగా వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులను రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చిన నూతన విద్యావిధానం గురించి ప్రశ్నించారు. వర్చువల్‌గా వివిధ జిల్లా కలెక్టరేట్ల నుంచి ఆయన విద్యార్థుల అభిప్రాయాలను తీసుకున్నారు.

# నేడే సమాచార ఉపగ్రహ ప్రయోగం

>> అందులో మొదటిది ఘన ఇంధనం, రెండవది ద్రవఇంధనం, మూడవది క్రయోజనిక్ ఇంధనం కావడం విశేషం. ఈ రాకెట్‌తో కేవలం ఒకే ఒక్క ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి చేరుస్తున్నారు. భూమికి 170 కిలోమీటర్లు తక్కువ దూరం, భూమికి 36,647 కిలోమీటర్ల ఎక్కువదూరం దీర్ఘ వృత్తా కార కక్ష్యలోకి చేరిన తర్వాత ఈ ఉపగ్రహాన్ని భూకేంద్రాల నుంచి నియంత్రించి నిర్ణీత కక్ష్యకు చేరుస్తారు. రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత 1123 నిమిషాలకు ఇన్‌శాట్ 3డిఎస్ కక్ష్యలో ప్రవేశిస్తుంది. **షార్‌లో మొదలైన కౌంట్‌డౌన్:** శ్రీహరికోటలో జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం 2.05గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. కేవలం రెండవ దశలో ఇంధనాన్ని సమకూర్చడం, సాంకేతిక వ్యవస్థలను సరిచూసుకోవడం ఈ కౌంట్‌డౌన్ ప్రక్రియలో నిర్వహిస్తున్నారు. పదిహేడున్నర గంటల కౌంట్‌డౌన్ తర్వాత శనివారం సాయంత్రం 5.35 గంటలకు శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ నింగికి ఎగరనుంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇప్పటికే షార్‌ను చేరుకొని ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.



శుక్రవారం యాగంలో పాల్గొన్న చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు

# చంద్రబాబు నివాసంలో రాజశ్యామల యాగం

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నివాసంలో శుక్రవారం రాజశ్యామల యాగం చేపట్టారు. మూడు రోజుల పాటు ఈ యాగం జరగనుంది.. ఇందులో భాగంగాతొలిరోజున జరిగిన పూజా కార్యక్రమాలు , యాగ క్రతువులో చంద్రబాబునాయుడు, భువనేశ్వరి దంపతులు పాల్గొన్నారు. 50 మంది రిత్వికులు యాగ నిర్వహణలో పాల్గొన్నారు. రాజ శ్యామల యాగంలో భాగంగా మూడు రోజులపాటు పలురకాల పూజలు, క్రతవులు నిర్వహించనున్నారు. ఆదివారం పూర్ణాహుతితో యాగం ముగియనుంది.

# 'వికసిత్ భారత్' దిశగా అడుగులు

>> వద్ద జాతీయ పతాకం ఉన్నదన్నారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య సంబారాలను పురస్కరించుకుని నిర్వహించిన ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవటం జరిగిందన్నారు. ప్రజల్లో దేశభక్తి భావాలను పాదుకొల్పేందుకు హర్ ఘర్ తిరంగా నిర్వహించారన్నారు. గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడి వికసిత్ భారత్ సంకల్పసిద్ధి దిశగా దేశ ప్రజలకు పిలుపునిచ్చారని, 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలిపి బృహత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వవిప్ ఉదయభాను ప్రసంగిస్తూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మనకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు లభించాయన్నారు. ఆంధ్రప్రదేశ్ గేట్-వే గావున్న జగ్గయ్యపేటలో ఈకార్యక్రమం నిర్వహించుకోవటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఘన చరిత్ర కలిగిన జగ్గయ్యపేటను అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామన్నారు. ఇక నుండి జాతీయ జెండా ప్రాంతాన్ని తిరంగ్ పార్కుగా నామకరణం చేస్తున్నట్లు ఉదయభాను ప్రకటించారు. ఎంపి కేశినేని శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుజాతి గర్వపడేలా ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించుకోవటం ఆనందాన్ని కలిగిస్తుందని, ఇందుకు విప్ ఉదయభానును అభినందిస్తున్నానన్నారు. మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా పేరుపొందిన గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించుకోవటం, ప్రభుత్వవిప్ ఉదయభాను చేపట్టిన చారిత్రాత్మక విశేషమన్నారు. జగ్గయ్యపేట బౌద్ధస్తూపం వద్ద పురావస్తు మ్యూజియంను ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరుతూ గవర్నర్‌కు సభలో వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు చాలా గొప్పరోజని కొనియాడారు. కాగా సభలో జాతీయపతాక సృష్టికర్త పింగళి వెంకయ్య మనుమడు జెవిఎన్ నరసింహం దంపతులను విప్ ఉదయభాను గవర్నర్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

అలాగే జగ్గయ్యపేట అభివృద్ధిలో సిఎస్ఆర్ నిధులు అందిస్తున్న కెసిపి, ఆల్ట్రాటెక్, రాంకో, కొహెన్స లైఫ్ సైన్సెస్ తదితర కంపెనీల ప్రతినిధులను ఉదయభాను ఘనం గా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత గవర్నర్ దంపతులను పూర్ణకుంభంతో ఉదయభాను-విమలాభాను దంపతులు స్వాగతం పలికారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:16/02/24

| DAY - SINGAM SERIES Dr No:226 | DAY - KUIL SERIES Dr No:226 |
|---|---|
| 1st Prize Rs.100000/- 115798 | 1st Prize Rs.100000/- 817331 |
| 2nd Prize Rs.7000/- 77141 | 2nd Prize Rs.7000/- 44470 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04900 05558 11369 12067 41619 | 05622 15558 16810 30051 57737 |
| 43088 52175 75023 83521 94308 | 63504 84958 86846 91039 99034 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0429 0442 0831 0854 3699 3953 8415 | 0091 0750 1316 1801 4637 5634 7119 |
| 8436 8770 9377 | 7674 8672 9338 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1872 4329 4512 5159 6664 7179 7566 | 2475 2973 3218 4051 4720 5229 5374 |
| 8087 8203 8476 | 6591 7085 7890 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0101 1723 3442 5207 6553 8082 9207 | 0019 1331 2758 3984 5547 7333 8208 |
| 0122 1783 3500 5220 6620 8086 9216 | 0068 1396 2786 4198 5592 7363 8260 |
| 0124 1990 3528 5241 6734 8259 9313 | 0097 1465 2812 4243 5649 7482 8610 |
| 0211 2172 3684 5245 6872 8309 9400 | 0340 1582 3018 4245 5829 7535 8914 |
| 0237 2275 3974 5334 6915 8407 9453 | 0344 1606 3083 4463 5904 7672 8968 |
| 0408 2330 4115 5375 6926 8514 9469 | 0396 1676 3312 4527 6043 7683 9152 |
| 0707 2460 4273 5384 7160 8569 9582 | 0435 1902 3376 4582 6358 7757 9165 |
| 0771 2562 4814 5446 7211 8605 9596 | 0638 1927 3418 4590 6694 7780 9260 |
| 0869 2634 4858 5539 7259 8679 9721 | 0704 1933 3427 5106 6924 7901 9344 |
| 0991 2739 4888 5781 7297 8749 9957 | 0855 1943 3453 5115 6986 7905 9688 |
| 1033 2750 4947 5846 7714 8751 | 0878 1995 3560 5156 6995 7981 |
| 1213 3079 4985 5989 7736 8794 | 0976 1997 3588 5189 7032 8001 |
| 1306 3163 5121 6153 7898 8802 | 0992 2161 3672 5192 7147 8003 |
| 1398 3177 5143 6251 7935 8906 | 1053 2238 3722 5459 7176 8034 |
| 1567 3256 5187 6321 8016 9041 | 1227 2357 3841 5497 7277 8204 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:16/02/24

| DAY - ROSA SERIES Dr No:226 | DAY - DEAR SERIES Dr No:226 |
|---|---|
| 1st Prize Rs.100000/- 486202 | 1st Prize Rs.100000/- 354100 |
| 2nd Prize Rs.7000/- 46098 | 2nd Prize Rs.7000/- 75337 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03007 15779 17700 23235 33283 | 03029 13178 15291 23940 29172 |
| 56089 56090 58779 78505 85528 | 38005 77836 78533 88410 94675 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1294 2343 2671 2839 3851 4578 5604 | 2275 2786 3888 5224 5983 6050 6835 |
| 8227 8877 9168 | 7822 8176 8555 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1214 2170 2287 3350 4029 6162 6252 | 0412 0664 1752 2395 3182 3669 4164 |
| 7081 9698 9965 | 5852 6106 6208 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0136 1599 3330 4336 6334 7727 9316 | 0004 1380 2701 4771 6887 7935 9383 |
| 0176 1626 3349 4379 6397 7744 9332 | 0037 1503 2779 4855 7133 7989 9399 |
| 0205 2042 3436 4438 6400 8044 9362 | 0346 1673 2914 4886 7181 8393 9478 |
| 0501 2165 3508 4523 6568 8306 9455 | 0367 1692 3195 4993 7189 8399 9501 |
| 0706 2253 3653 4538 6611 8383 9534 | 0429 1809 3626 5172 7223 8427 9527 |
| 0750 2282 3794 4654 6743 8434 9782 | 0552 1855 3707 5258 7241 8535 9632 |
| 0812 2352 3806 4739 6746 8609 9800 | 0564 1914 3902 5552 7304 8880 9689 |
| 0834 2385 3854 4770 6751 8790 9820 | 0897 2029 3931 5603 7333 8931 9856 |
| 0998 2466 3900 4834 6757 8832 9882 | 0906 2137 4353 5832 7378 9067 9933 |
| 1015 2574 3995 5096 6786 8860 9969 | 0932 2142 4390 5966 7397 9088 9995 |
| 1102 2635 4005 5208 7055 8902 | 1062 2230 4447 6068 7546 9124 |
| 1113 2741 4079 5243 7070 9079 | 1094 2375 4454 6395 7727 9158 |
| 1221 2948 4088 5511 7104 9151 | 1203 2413 4547 6419 7773 9285 |
| 1245 3159 4218 5513 7635 9213 | 1216 2534 4575 6671 7799 9331 |
| 1390 3292 4323 6082 7660 9239 | 1274 2603 4578 6693 7899 9357 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:16/02/24

| DAY - THANGAM SERIES Dr No:226 | DAY - VAIRAM SERIES Dr No:85 |
|---|---|
| 1st Prize Rs.100000/- 263290 | 1st Prize Rs.50000/- 638675 |
| 2nd Prize Rs.7000/- 88185 | 2nd Prize Rs.7000/- 54827 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06695 17334 18568 21915 42425 | 07497 30570 31930 40421 57221 |
| 44177 78274 79235 86644 98955 | 58361 60932 67129 84975 97424 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0013 1793 3059 3242 3450 3840 6517 | 0472 1988 3732 4774 4835 4898 6715 |
| 6743 9687 9904 | 7231 8604 9525 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1965 2729 3009 3120 4415 4643 4812 | 1766 2226 3309 5295 7596 8340 8759 |
| 5209 7550 9196 | 9176 9275 9297 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0116 1980 3392 4905 6782 7716 9354 | 0041 1396 3561 4672 6494 8140 9431 |
| 0124 2012 3502 5028 6965 7792 9405 | 0172 1415 3616 4701 6646 8267 9516 |
| 0155 2115 3667 5150 7041 8144 9614 | 0213 1618 3668 4730 6734 8465 9536 |
| 0525 2161 3698 5471 7176 8472 9638 | 0347 1621 3728 4760 6794 8469 9549 |
| 0843 2183 3776 5704 7197 8556 9838 | 0359 1645 3748 4825 6808 8575 9723 |
| 0876 2184 3823 5911 7214 8727 9860 | 0403 1646 3970 4910 6831 8739 9768 |
| 0976 2249 4063 6002 7237 8743 9915 | 0448 1676 4044 4964 6937 8852 9790 |
| 1352 2326 4192 6274 7423 8781 9923 | 0462 1873 4054 5309 7233 8917 9808 |
| 1370 2385 4226 6337 7428 8871 9978 | 0576 2188 4099 5390 7390 8972 9946 |
| 1563 2462 4288 6357 7440 8898 9982 | 0614 2321 4226 5452 7537 9023 9976 |
| 1705 2500 4353 6461 7457 8952 | 0649 2941 4245 5610 7592 9026 |
| 1808 2558 4644 6511 7475 9012 | 0825 3481 4249 5739 7770 9042 |
| 1819 2670 4686 6531 7539 9078 | 0933 3486 4367 5745 7774 9100 |
| 1933 2730 4732 6628 7564 9120 | 0964 3544 4397 5857 7787 9205 |
| 1944 3049 4772 6630 7642 9217 | 1267 3556 4591 6198 8094 9401 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:16/02/24

| DAY - NALLANERAM SERIES Dr No:226 | DAY - MANI SERIES Dr No:85 |
|---|---|
| 1st Prize Rs.50000/- 946868 | 1st Prize Rs.50000/- 795697 |
| 2nd Prize Rs.7000/- 38134 | 2nd Prize Rs.7000/- 97572 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00301 09849 12441 30265 31101 | 11353 33830 38945 44774 46538 |
| 31597 38522 71341 76815 88560 | 59287 80009 80157 90840 99072 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0064 2105 2573 2877 4859 4897 5493 | 0220 1701 1927 3851 4125 5589 6115 |
| 8846 9248 9865 | 7787 8288 9365 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1605 2540 2681 3904 4663 5865 6157 | 0490 0881 1764 2072 2698 3764 4873 |
| 7160 9965 9986 | 4875 6559 9790 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 2124 3366 4700 6289 7381 8673 | 0045 1840 3628 4765 5939 7602 9081 |
| 0500 2241 3548 4739 6305 7412 8825 | 0139 1861 3724 4834 5989 7606 9123 |
| 0598 2337 3762 4801 6321 7736 9024 | 0159 1903 3736 4903 6140 7609 9184 |
| 0634 2342 3795 4918 6438 7852 9288 | 0343 1930 3791 4983 6191 7611 9238 |
| 0777 2410 3816 5059 6509 7907 9481 | 0457 2175 3835 5155 6300 7653 9474 |
| 0858 2477 3829 5138 6534 7971 9703 | 0476 2343 4010 5167 6387 7781 9477 |
| 1133 2484 3849 5529 6671 7993 9739 | 0543 2352 4065 5261 6400 8059 9655 |
| 1310 2772 3925 5687 6864 8188 9940 | 0775 2680 4098 5384 6502 8428 9684 |
| 1451 2825 3971 5763 6897 8201 9955 | 0878 2770 4223 5398 6689 8468 9771 |
| 1494 2848 4072 5780 6904 8269 9969 | 0961 2796 4367 5444 6860 8555 9827 |
| 1692 2888 4103 5926 7171 8296 | 1010 2852 4373 5496 7185 8606 |
| 1709 2955 4134 5954 7189 8319 | 1447 2876 4544 5692 7227 8743 |
| 1797 3272 4224 6035 7213 8416 | 1462 3057 4637 5731 7403 8789 |
| 1930 3276 4441 6127 7264 8579 | 1524 3245 4675 5877 7406 9036 |
| 2093 3297 4599 6139 7376 8672 | 1526 3293 4720 5889 7411 9066 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:16/02/24

| DAY - KUMARAN SERIES Dr No:226 | DAY - VISHNU SERIES Dr No:226 |
|---|---|
| 1st Prize Rs.50000/- 528476 | 1st Prize Rs.50000/- 842526 |
| 2nd Prize Rs.7000/- 63817 | 2nd Prize Rs.7000/- 76714 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11253 40471 43141 44187 46071 | 10912 27654 35782 36944 55032 |
| 46248 56286 68009 75954 96717 | 59582 76703 80037 81659 92315 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0906 1764 2056 3139 4920 5154 5463 | 1148 1422 1450 3549 4026 4096 4775 |
| 5828 9356 9423 | 5585 6338 8984 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0666 0988 2073 3261 5048 6115 6281 | 1532 2205 3487 3498 4101 4593 5287 |
| 7711 7955 8185 | 7370 8746 9872 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0155 1660 3354 4837 5709 7612 9106 | 0158 2547 3867 5191 6840 7925 9263 |
| 0165 1724 3395 4909 5856 7693 9279 | 0226 2549 3937 5240 6859 8009 9347 |
| 0225 1944 3433 4923 5872 7836 9283 | 0303 2600 4012 5412 6988 8212 9585 |
| 0379 2034 3521 4945 6125 7886 9297 | 0661 2671 4042 5647 7021 8298 9598 |
| 0582 2204 3704 4984 6695 7959 9382 | 1001 2698 4189 5853 7139 8339 9692 |
| 0705 2363 3898 4998 6723 7979 9493 | 1070 2950 4531 5961 7168 8379 9705 |
| 0805 2405 3924 5034 6814 8016 9652 | 1222 2969 4538 6100 7232 8469 9712 |
| 0824 2414 4043 5062 6874 8199 9711 | 1269 3081 4556 6291 7246 8472 9741 |
| 0943 2451 4055 5103 7137 8260 9776 | 1348 3151 4597 6292 7385 8484 9840 |
| 0973 2593 4113 5116 7177 8386 9892 | 1428 3247 4633 6381 7477 8602 9977 |
| 1264 2604 4216 5448 7348 8480 | 1688 3334 4662 6491 7527 8876 |
| 1357 2635 4221 5526 7467 8706 | 1901 3445 4671 6666 7533 9008 |
| 1406 2856 4260 5577 7488 8719 | 2181 3566 4793 6784 7570 9036 |
| 1415 3134 4268 5636 7550 8784 | 2380 3659 4887 6793 7787 9052 |
| 1491 3253 4794 5638 7562 8992 | 2383 3844 5056 6836 7922 9129 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:16/02/24

| SWARNALAXMI SERIES Dr No:226 | DAY - LION SERIES Dr No:85 |
|---|---|
| 1st Prize Rs.50000/- 574300 | 1st Prize Rs.50000/- 638914 |
| 2nd Prize Rs.7000/- 41463 | 2nd Prize Rs.7000/- 73139 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17354 17908 28589 39354 39736 | 16344 27236 38554 49379 49887 |
| 52454 63207 74879 85442 96936 | 51727 62187 73646 84736 95959 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0374 0613 2171 4335 5267 7112 8829 | 2085 2410 2826 6019 7529 7634 8406 |
| 8914 9040 9703 | 8884 9239 9604 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0657 3397 4282 5338 5582 7907 7986 | 2212 2722 3181 5360 5642 6505 6828 |
| 8922 9061 9988 | 7899 8895 9052 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0060 1604 2884 4859 6267 7484 9095 | 0114 1203 2460 4116 5920 7092 8783 |
| 0075 1732 3217 4920 6282 7528 9171 | 0309 1225 2584 4181 6004 7402 8858 |
| 0087 1745 3361 4947 6379 7686 9179 | 0341 1273 2585 4365 6069 7468 9019 |
| 0142 1780 3398 4987 6533 7699 9202 | 0343 1357 2651 4368 6190 7532 9138 |
| 0215 1948 3514 5030 6599 7709 9565 | 0414 1492 2701 4371 6203 7667 9276 |
| 0512 2053 3543 5035 6633 7753 9596 | 0544 1568 2781 4493 6285 7792 9427 |
| 0692 2180 3644 5140 6784 8247 9646 | 0648 1597 2907 4596 6339 7913 9457 |
| 0859 2192 3783 5142 6945 8408 9860 | 0831 1714 3002 4823 6398 7971 9555 |
| 0992 2333 3800 5193 7202 8531 9960 | 0838 1765 3163 4824 6464 7993 9872 |
| 1118 2347 3850 5225 7242 8602 9981 | 0850 1813 3201 5427 6508 8074 9906 |
| 1272 2358 4129 5251 7250 8696 | 0889 1978 3591 5462 6612 8220 |
| 1440 2484 4402 5793 7339 8885 | 1044 1983 3614 5492 6744 8361 |
| 1482 2661 4422 5854 7347 8953 | 1086 2097 3806 5688 6973 8382 |
| 1524 2692 4701 6119 7441 9046 | 1121 2336 3905 5762 6976 8476 |
| 1543 2798 4826 6249 7452 9063 | 1191 2421 3999 5810 6986 8647 |

# దేశవ్యాప్త గ్రామీణ బంద్ విఫలం

## సరిహద్దులో కొనసాగుతున్న రైతుల నిరసన, రైతు మేలుకోసమే ప్రభుత్వ పథకాలు: మోడీ



పంజాబ్-హార్యానా శంభు సరిహద్దువద్ద వాహాలతో మొహరించిన రైతులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** తాము పండించిన పంటలకు కనీస గిట్టు బాటు ధర లభించేలా చట్ట బద్ధమైన హామీ ఇవ్వాలని కోరు తూ నిరసన దీక్షలకు దిగిన రైతులు మంత్రుల కమిటీ జరి పిన చర్చలు కూడా విఫలం కావడంతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు మళ్లీ నిరసనలకే దిగారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన గ్రామీణ బంద్ ఈరోజు దేశంలో పాక్షికంగానే కనిపించింది. కొన్ని రాష్ట్రాల్లో నామమాత్రంగాకూడా లేదన్న వార్తలం దాయి. రైళ్లు, బస్సులు ఇతరరవాణా వ్యవస్థ యధాతథంగా పనిచేసింది. సంయుక్త కిసాన్ మోర్చా సహ ఈనెల16న రైతుసంఘాలు బంద్‌కు పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే. తమ డిమాండ్లసాధనకు రైతులుచేపట్టిన ర్యాలీలో భాగంగా గ్రామీణ బంద్‌ను నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈక్రమంలోనే శంభు సరిహద్దు వద్ద నిరసన తెలుపుతున్న 70 ఏళ్ల రైతు శుక్రవారం ఉదయం గుండెపోటుకు గురికావడంతో చికిత్సకోసం సమీప ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూనే ఆ రైతు మృతిచెందాడు. మరోవైపు రోహ్‌తక్ హిస్సార్ జాతీయ రహదారిపై మదీనా టోల్‌ప్లాజా, రోహ్‌తక్ పానిపట్ రహదారిపై మక్రౌలీ టోల్‌ప్లాజావైపు రైతులు ర్యాలీగా వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటలనుంచి మూడు గంటలవరకూ టోల్‌ప్లాజా కార్యకలాపాలను స్తంభింపచేసేందుకు సిద్ధం అయ్యారు. భారత్ బంద్‌కారణంగా పంజాబ్‌లో బస్సు సర్వీసులురద్దయ్యాయి. దీనితో ప్రయాణీకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించేంతవరకూ నిరసన ఆగదని రాకేష్ తికాయిత్ వంటి నేతలు ప్రభుత్వానికి అల్టిమేటమ్ ఇచ్చారు. గిట్టుబాటుధర అనేది ఈరోజుకీరోజు తెచ్చేదికాదని, పరిశీలనలో ఉందని చెపుతున్నప్పటికీ రైతులు మాత్రం తమ డిమాండ్లు పరిష్కరించేంతవరకూ ఆందోళన ఆగదని తెగేసి చెప్పారు. కేంద్రమంత్రుల ముగ్గురు కమిటీ రైతు ప్రతినిధులతో హార్యానాలోచర్చలుజరుపుతున్న సంగతి తెలిసిందే. అయితేచర్చల వివరాలు మాత్రం బయటకు వెల్లడికాలేదు.

**రైతులకు మేలుచేసే పథకాలే: పధానిమోడీ**

ఇదిలా ఉంటే శుక్రవారం హర్యాణాలోపర్యటించిన ప్రధానిమోడీ మాట్లాడుతూ రైతులకు మేలుచేసేపథకాలపైనే మా ప్రభుత్వం పనిచేస్తోందని, గతంలో అన్నదాతలకు బ్యాంకులు రుణాలిచ్చేవికావని, కానీ ఇపుడు మేం వారికి గ్యారంటీ ఇచ్చామని మోడీ తెలిపారు. రైతులు ఆందోళన కొనసాగుతున్నవేళ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇదిలా ఉంటే రైతులు ఢిల్లీ, పంజాబ్, హార్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లోనే తమ నిరసనను కొనసాగిస్తున్నారు. ఎట్టిపరిస్థితుల్లోను ఢిల్లీలోనికి ప్రవేశిస్తామని రైతునేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు.

# 26 నుంచి కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

>> అగ్రనేతలు ఎన్.రఘువీరారెడ్డి, డాక్టర్ శైలజానాథ్, తులసిరెడ్డి, రాజు, జంగా గౌతం, శంకర్, దాదాగాంధీ, కెటి శ్రీధర్, ప్రతాప్‌రెడ్డి, కోటా సత్యం, సుధాకర్, వాసు తదితరులు పాల్గొన్నారు. రాయలసీమలోని 8 జిల్లాల కాంగ్రెస్ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. ఈ నెల 26న ఏఐసిసి అధ్యక్షులు ఖర్గేతో ఎన్నికల శంఖారావం అనంతపురం జిల్లా నుంచి ప్రారంభిస్తామన్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున పెద్ద కాంగ్రెస్ అభిమామనులు సమీకరించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తాం అన్నారు. 26వ తేదిన జరుగు సభాలో ఖర్గే, షర్మిల, మాణిక్యం ఠాగూర్‌లతో కలసి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తాం అన్నారు. సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలను నేతలను కోరారు.

# నామినేషన్లు సక్రమమే

>> నామినేషన్ తిరస్కరించామన్నారు..దీంతో రాజ్యసభకు జరిగే ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు అభ్యర్థులే పోటీలో నిలిచారన్నారు. నిబంధనలను అనుసరించి ఈ నెల 20వ తేది సాయంత్రంం వరకు నామినేషన్లు ఉప సంహారణకు గడువు ఉందన్నారు. ఆ గడువు ముగిసిన తరువాత పోటీలో నిలిచిన ముగ్గురు అభ్యర్దులు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రకటిస్తామన్నారు. ఈ నామినేషన్లు పరిశీలన కార్యక్రమంలో పీవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సెక్రటరీ వనితా రాణి, అభ్యర్దుల తరపు ప్రతినిధులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 17-02-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
అష్టమి ఉ.8.16, కృత్తిక ఉ.8.45
వ.రా.1.10-2.48
దు.ఉ.6.42-8.16, ధనిష్ట కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** నిపుణుల సలహాలు పాటించి లాభపడతారు. సౌందర్య సాధకాల పట్ల ఆకర్షితులవుతారు.

**వృషభం :** సంవృద్ధికరమైన ఆర్థికవనరులు సంతోషానికి కారణం అవుతాయి.

**మిథునం :** సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**కర్కాటకం :** కార్యాలయంలో మీ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదగిస్తారు.

**సింహం :** మంచి మాటతీరుతో పదుగురి మెప్పును పొందుతారు. దైవ సందర్శనం చేసుకుంటారు.

**కన్య :** దూరప్రాంతాలలోని మీ వారితో సంభాషణలు సాగిస్తారు. ఋణాలు మంజూరవుతాయి.

**తుల :** పుస్తక పఠనం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం :** ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులు అవుతారు. ఉద్యోగస్తులకు అనుకూలం.

**ధనుస్సు :** శత్రువర్గం బలహీనతలు తెలుసుకుని నేర్పుగా వ్యవహరిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**మకరం :** గతంలో మీకు సానుకూల పడని వ్యవహారాలు నేడు సానుకూలపడతాయి.

**కుంభం :** బ్యాంకు లావాదేవీలు పరిశీలించుకుంటారు. సంతృప్తి పడతారు. హోదా పెరుగుతుంది.

**మీనం :** దీర్ఘకాలిక ఆశయాలను నెరవేర్చుకొనడానికి కీలక స్థానాలలో ఉన్న వ్యక్తులతో సంభాషణలు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాజధాని ఫైల్స్ సినిమా విడుదలపై హైకోర్టు స్టే ఎత్తివేత

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ఫైల్స్ సినిమా విడుదలపై ఏపీ హైకోర్టు స్టేను ఎత్తివేసింది.స్వేచ్ఛగా ఈ చిత్రాన్ని ప్రదర్శించుకోవచ్చునని ఆదేశాలు శుక్రవారం జారీ చేసింది.సీఎం జగన్ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు ఈ సినిమా తీసారని,గతేడాది డిసెంబర్18న సీబీఎఫ్‌సీ జారీ చేసిన దృవపత్రాన్ని రద్దు చేయాలంటూ వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఇటీవల కోర్టులో వ్యాజ్యం చేసారు.ఈ నెల 13న విచారణ జరిపిన హైకోర్టు సినిమా ప్రదర్శనను తాత్కాలికంగా నిలవరిస్తూ గురువారం మధ్యంత ఉత్తర్వులిచ్చింది,తాజా శుక్రవారం విచారణను చేపట్టిన హైకోర్టు సెన్సార్ బోర్డు రివైజింగ్ కమిటీ ఇచ్చిన ధృవపత్రాలను పరిశీలించింది.నిబంధనల మేరకు అన్ని సర్టిఫికెట్లు ఉన్నట్లు అభిప్రాయ పడింది. నేటి వరకు సినిమా విడుదలపై ఇచ్చిన స్టేను ఎత్తివేస్తున్నట్లు నేడు స్పష్టం చేసింది. నిబంధనల మేరకు అన్ని సర్టిఫికెట్ల జారీ స్పష్టం చేసింది.కౌంటర్‌ను దాఖలు చేయాలని ప్రతివాదులను హైకోర్టు ఆదేశించింది.

# సత్యవ్రత భాస్కర క్షేత్రంలో రథసప్తమి వేడుకలు

## సూర్యభగవానుని అభిషేకాలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో సూర్య భగవానునికి విశేష అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** సత్యవ్రత భాస్కర క్షేత్రంలో పురాణఇతిహాసాలు పేర్కొంటున్న శ్రీకాళహస్తి క్షేత్రంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందూ సంస్కృతీ, సాంప్రదాయాల్లో రథసప్తమి విశిష్టమైన పర్వదినంగా భావిస్తారు. ఇంటింటా సూర్యపూజలను నిర్వహించి సూర్యదేవునికి విశేష పూజలను నిర్వహించటం ఆనవాయితి.ఈ నేప ధ్యంలో శుక్రవారం పూజల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు. ఉదయం నుంచి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శివయ్యసన్నిధిలో సూర్యభగవా నునికి అభిషేకాలుః- శ్రీకాళహస్తీశ్వ రాలయం లో రథసప్తమి సందర్భంగా సూర్య దేవునికి విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయంలోని సూర్యదేవుని విగ్రహానికి విశేష అభిషేకాలు నిర్వహించి పుష్పాలంకరణలు చేసి హారతులిచ్చారు.ఈ అభిషేకాల్లో ఇఓ నాగేశ్వరరావు దంపతులు పాల్గొని పూజలు జరి పించారు. ఆలయ ఇఓ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి. అభిషేకాల్లోనూ ఆలయానికి విచ్చేసిన భక్తజనం స్వామి వారి ఆలయంలోని సూర్య దేవున్ని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో మొక్కు కున్నారు. అలాగే జలవినాయకుని సమీపంలోని సూర్యదేవుని ఆలయంలోనూ విశేష పూజలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి విశిష్ట అలంకారం చేశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో సూర్యదేవున్ని దర్శించుకొని పూజలు జరుపు కున్నారు. సూర్యపుష్కరిణి జలాలతో ఇక్కడే వెలసియున్న సూర్యపుష్కరిణి జలాలతో గతంలో స్వామి అమ్మవార్లకు నిత్యం అభిషేకాలను నిర్వహించే వారు. ఇక్కడి సూర్య పుష్కరిణి విశిష్టత గురించి పురాణాల్లో చెప్పబడి వుంది. సూర్య ప్రభ వాహనంపై స్వామి వారిని వుంచి గ్రామోత్సవం నిర్వహించారు. ఊరేగింపు: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో శుక్రవారం రథసప్తమి సందర్భంగా ఆలయంలో అభిషేకాల నిర్వహణ తరువాత స్వామి అమ్మవార్లను గ్రామోత్సవానికి తరలిం చారు. ఉత్సవంతో పాటు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రాగా వాహనాల మండపం వద్ద శ్రీకాళ హస్తీశ్వరుని సూర్యప్రభవాహనంపై ప్రతిష్టించారు. పూజలు నిర్వహించి ఉత్సవాన్ని కదలించారు. ఉత్సవాలతో పాటు ఆలయ ఇన్సెపెక్టర్ హరి యాదవ్, సూపరింటెండెంట్ నాగ భూషణం , ఆలయ ఉత్సవ ఉభయదారులు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా సాగింది, ఉత్స వానికి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా ఎఎస్ ఐ జనార్ధన్‌నాయుడు పర్యవేక్షించారు.

# రూ.53కోట్లతో స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణ

## రూ2 కోట్లతో బట్టర్ ఫ్లై లైట్ల ఏర్పాటు :ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి



స్వర్ణముఖి ఆనకట్ట పనులకు భూమి పూజ అనంతరం మాట్లాడుతున్న ఎంఎల్‌ఏ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మూడు రోజులుగా పాతిక శిలాఫలకాలు వేసామని మరో 100 వేయాల్సి ఉందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.శుక్రవారం రూ.53కోట్లతో స్వర్ణముఖి నది పై ఆనకట్ట, రూ.2కోట్లతో నాలుగుమాడావీధుల్లో శ్రీ-కాళ-హస్తిని మరపించే విధంగా విద్యుత్ బట్టర్ ఫ్లై లైట్ల ఏర్పాటుకు ఆయన భూమి పూజలు జరిపారు. దేవస్థానం సారధ్యంలో పోలో మని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు భూమి పూజలు, శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు, ౕంబాభిషేకాలు ఏర్పాటు చేసారు. ఎన్నికల కోడ్ రాకముందే తాము చేపట్టిన, చేపట్టబోయే పనులకు సంబంధించిన పునాది రాళ్ళ సంబరాలకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు. సంజీవరెడ్డి నిర్మించారు:మధుసూధనరెడ్డి అభివృద్ధి చేస్తున్నా!! శ్రీకాళహస్తి నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించుటకు 1956లో స్వర్ణముఖి నదిపై ఆనకట్ట నిర్మించి సుమారు 15వేల ఎకరాలకు చెరువుల ద్వారా నీటిని అందిచగా ఈ ప్రాజెక్టు వద్ద ప్రత్యేక ఆనకట్ట నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.53కోట్లు సాధించామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు.ఈ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో జపాన్ నిధులు రూ.19కోట్లు మంజూరు కాగా అరా కొర పనులు చేసి కాంట్రాక్టర్, తెలుగుదేశం నాయకులు దిగమింగారన్నారు. నేడు రూ.53కోట్లతో ఇక్కడ ప్రాజెక్టును రూపకల్పన చేసామన్నారు. ప్రస్తుతం ఆనకట్ట నిర్మించి ఇక్కడ నదిలో నీరు నిల్వ చేయటం వల్ల ఇదో మరో ట్యాంక్‌బండ్‌గా మారటానికి వీలుంటుందన్నారు.అంతేకాక పట్టణ ప్రజల దాహార్తిని తీర్చు భూగర్భ జలాలు పెరగటానికి వీలుంటుందని వివరించారు.మాది రైతు,ప్రజాసంక్షేమ ప్రభుత్వమన్నారు. గతంలో పరిపాలించిన వారిది ప్రకటనలు దిగమింగే పాలన అని సునిశితంగా విమర్శించారు.అంతేకాక స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణకు తుడా నిధులు రూ.7కోట్లు వెచ్చించామన్నారు. రాబోవు రోజుల్లో రూ.44కోట్లతో శివం టు శివం రింగ్ రోడ్డు నిర్మాణాన్ని స్వర్ణముఖి ఆనకట్ట పక్కనే ఏర్పాటు చేయనున్నామని వివరించారు. గతంలో మంత్రిగా ఉన్న నాయకుడు చేయలేని అభివృద్ధిని ఎంఎల్‌ఏగా ఐదేళ్ళలో చేయగలగటం గర్వకారణంగా ఉందన్నారు.ఇక దేవాలయం పరిసరాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నామని ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి వివరించారు.అలాగే నాలుగుమాడావీధుల్లో రూ.15కోట్లు వెచ్చించి అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు చేసామన్నారు. అభివృద్ధి మా అజెండా అని వివరించారు.తాముచేపట్టిన ప్రగతిని కరపత్రాలు ద్వారా ఇంటింటికి తెలియజేస్తామన్నారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు ఇరిగేషన్ ఇఇ మదనగోపాల్,ఇఓ నాగేశ్వరరావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు,మాజీ కౌన్సిలర్ కంఠాఉదయ్‌కుమార్, మాజీ చైర్మెన్ మ్యాగీక్లారా, నందా తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబసభ్యులు నేడు తిరుపతికి

## - సింహానికి బలైన మృతదేహం మార్చురీలోనే

**తిరుపతి,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ఎస్వీజూపార్కులో సింహాల ఎన్‌క్లోజర్‌పైకి ఎక్కి లోపలకు దూకి బలైన ప్రహ్లాద్‌గుజ్జర్(39) కుటుంబసభ్యులు శనివారం ఉదయం తిరుపతికి చేరుకుంటున్నారు. సింహం దాడిలో బలైన వ్యక్తి మృతదేహం తిరుపతి ఎస్వీవైద్యకళాశాల మార్చురీలోనే ఉంచారు. ఈ కేసుకు సంబంధించి తిరుపతి ఎంఆర్‌పల్లి పోలీసులు రాజస్థాన్ ఆళ్వార్‌జిల్లా పోలీసులకు సమాచారం అందించారు. అక్కడి పోలీసుల సహకారంతో మృతుని కుటుంబసభ్యులు తిరుపతికి వస్తున్నారు. మృతునికి పెళ్ళయిందని, కుటుంబకలహాలతో రెండు నెలల క్రిందట ఇంటినుండి అలిగి వచ్చేసిన గుజ్జార్ డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా తిరుపతి పోలీసులు కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. అతని కుటుంసభ్యులు నలుగురు తిరుపతికి వస్తున్నారు. వారు వస్తేగానీ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియవనేది పోలీసుల సమాచారం .అయితే గురువారం తిరుపతి జూలో ఎన్‌క్లోజర్‌లో ఉన్న రాజస్థాన్ నుండి వచ్చిన మగసింహం దొంగలపూర్ దాడిచేసి మనిషి రక్తం రుచిచూడటంతో దాన్ని జూలోనే నైట్‌సఫారీలో ఉంచారు. జూ అధికారులు ఈ సింహాన్ని బయటకు వదలడానికి కొంత సాహసం చేయడంలేదు. ఇప్పటికీ బోనులోనే ఉంచారు.

# ఎన్నికల సమయంలో చిత్తూరులో అరాచకాలు సృష్టిస్తారు

## -కేంద్రబలగాలు, పరిశీలకులను నియమించండి

### కేంద్ర ఎన్నికల కమిషన్‌కు అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** 2021 స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో ఎన్నికల సంఘాన్ని దూషిస్తూ, జిల్లా కలెక్టర్లను బెదిరించిన వైకాపా మంత్రి పెద్దిరెడ్డి రాబోయే సాధారణ ఎన్నికల్లో సైతం చిత్తూరులో అరాచ కాలు సృష్టించే అవకాశం ఉందంటూ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చన్నాయుడు భారత ఎన్నికల కమిషనర్‌కు లేఖరాశారు. 2021లో వైకాపా మంత్రి పెద్దిరెడ్డి సాక్షాత్తూ మీడియా సమక్షంలో ఎన్నికల సంఘాన్ని దూషించి, కలెక్టర్లను బెదిరించారని పేర్కొ న్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం చేసిన నిరంకుశ పాలన తీరుపై గతంలో ఎన్నికల సంఘానికి అనేకమార్లు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. వాటిని మరోమారు మీదృష్టికి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారపార్టీ వైకాపా నాయకులు అనేక అరాచకాలకు పాల్పడ్డారని, పోటీచేయాల నుకున్న వారి నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కెళ్లారని తెలిపారు.. నామినేసన్ కేంద్రంలోకి సైతం వారిని అనుమ తించలేదన్నారు. కొందరు వైకాపాశ్రేణులు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను సైతం లెక్కచేయ లేదన్నారు. రాష్ట్ర ఎనినకల కమీషనర్‌పై మౌఖిక దాడులకు దిగారన్నారు.

# సప్తవాహనాలపై శ్రీనివాసుడు, తొలివాహనంగా సూర్యప్రభవాహనం, చివరి వాహనంగా చంద్రప్రభవాహనం

## రథసప్తమి సందర్భంగా బ్రహ్మోత్సవాలను తలపించిన భక్తుల రద్దీ



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిధిలో శుక్రవారం సూర్యజయంతి పర్వదినాన శేషాచలదీశుడు శ్రీవేంకటేశ్వరుడు ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించిన భక్తులను కటాక్షించాడు. మినీబ్రహ్మోత్సవమ్‌గా పిలిచే ఈ వాహనసేవల్లో తొలివాహనంగా సూర్యప్రభపై ఉదయం 5.30గంటలకు శ్రీదేవిభూదేవితో కలసి వేంచేపుచేసిన శ్రీమలయప్పస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగారు. భక్తుల నుండి కర్పూరహారతులు అందుకున్నారు. ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా గోవింద అంటూ భక్తులు సూర్యోదయం వేళ సప్తగిరుల్లో భక్తిభావం వెల్లివిరిసింది. రథసప్తమి వాహనసేవల్లో అత్యంత ప్రధానమైనది సూర్యప్రభవాహనసేవ. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే సూర్యభగవానుడు తన ఉషారేఖలను స్వామివారి పాదాలపై స్పృశించి అంజలిఘటించాడు. ఈ వాహనసేవ అపురూప దృశ్యం తిలకించేందుకు తెల్లవారుజామున 4గంటలనుండే భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో భక్తితో పులకించారు. సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు.సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారయణుడే. మహాతేజ పూర్ణమైన సూర్యప్రభలో సూర్యనారాయణుడ్ని దర్శిస్తే ఇతోదిక బోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆరోగ్యాలు సిద్దిస్తాయి. ఈ వాహనసేవలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. ౕూర్యజయంతిన శుక్రవారం ఉదయం తిరుమలలో ఐదుతలల శేషునిపై శ్రీమలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి ఊరేగారు. శేషవాహనాన్ని దర్శిస్తే భక్తులకు కుండలినీయోగ సిద్దిఫలం లభిస్తుంది. వరుసగా గరుడవాహనంపై గజేంద్రమోక్షకుడు ఏడుకొండల దేవుడు భక్తులకు అభయమిచ్చాడు. తనకెంతో ప్రీతిపాత్రమైన గరుడుని వాహనంగా చేసుకుని రథసప్తమిన ఊరేగడం విశేషం. 108 దివ్యదేశాలలో గరుడవాహనానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు గోవిందనామాలతో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం హనుమంతవాహనంపై శేషాచలదీశుడు రామునిగా భక్తులకు దర్శనమిచ్చాడు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. త్రేతాయుగంలో శ్రీరాముడికి తనదైన సేవచేసిన భాగ్యం కావడంతో హనుమంతవాహనంగా ఊరేగారు. మధ్యాహ్నం చక్రస్నానం మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. స్వామివారి ఆలయానికి పక్కనే ఉన్న పవిత్రమైన పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు విశేష అభిషేకాలు నిర్వహించిన అర్చకులు అనంతరం మూడుసార్లు పుణ్యస్నానాలాచరించారు. భక్తులు కూడా గోవింద నామస్మరణలతో పుణ్యస్నానాలాచరించారు. సాయంత్రం కల్పవృక్షవాహనం, సర్వభూపాలవాహనం, చివరగా చంద్రప్రభవాహనాలపై స్వామివారు మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి తన భక్తులను కటాక్షించి మోక్షసిద్ది కలిగించాడు. ఈ వాహనసేవల్లో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, విఎస్ఒ నందకిశోర్,తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. టిటిడి అధికారులు సకలసౌకర్యాలు, భక్తులకు గ్యాలరీల్లో అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు, టీ,కాఫీ, మజ్జిగ నిరంతరాయంగా పంపిణీ చేశారు. సౌకర్యాలతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# జగన్‌ది ఐదేళ్ల విధ్వంస పాలన

## -పుస్తకావిష్కరణలో చంద్రబాబు: హాజరైన పవన్‌కళ్యాణ్



'విధ్వంసం' పుస్తకాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ తదితరులు

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌ది ఐదేళ్ల విధ్వంస పాలన అని 'విధ్వంసం' పుస్తకం ఒక జర్నలిస్టు ధర్మాగ్రహం అని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. ప్రజలతో సైకో అని పిలిపించుకునే ఏకైక సిఎం జగనే అని అన్నారు. బానిసలుగా ఉంటారో, తిరుగబడతారో ఆలోచించాలని పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు ఆలపాటి సురేష్‌కుమార్ రచించిన 'విధ్వంసం' పుస్తకావిష్కణ గురువారం రాత్రి విజయవాలోని ఏ1 కన్వెన్షన్‌లో జరిగింది.. ముఖ్యఅతిథిగా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ హాజరయ్యారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు.. ఈ ప్రభుత్వంలో అందరూ బాధితులమే అని అన్నారు. దళితులు, అమరావతి రైతులు, ఉద్యోగులు, పవన్‌కళ్యాణ్, నేనూ బాధితుడ్నే అని అన్నారు. రేపో ఎల్లుండో ఆలపాటి సురేష్‌కుమార్ కూడా బాధితులవుతారని అన్నారు. ఐదేళ్లలో జరిగిన సంఘటనలు ధైర్యంగా, విధ్వంసం పుస్తకంలో పొందుపరిచారన్నారు. ఇది కేవలం పుస్తకం కాదని, సమాజాన్ని, ప్రభుత్వాన్ని దగ్గరగాచూసిన ధర్మాగ్రహం అని అనాననరు. దేశ చరిత్రలో ఒక సిఎం విధ్వంసకర పాలనపైపుస్తకం రాయటం మొదటిసారి అని అన్నారు. 185 అంశాలతో పలు సంఘటనల గురించిరాశారన్నారు.. ప్రజలు, భావితరాలకు గుర్తుండే విధంగా సురేష్ రాసిన పుస్తకం అమరావతి మహిలలకు, మహిళా రైతులకు అంకితం చేయటంలో నిజాయితీ ఉందన్నారు. ఒక రాజధాని ప్రజారాజధాని కావాలని, అన్ని దేవాలయాల్లో చర్చిల్లో, మసీదుల్లో పూజలు చేసి అక్కడి మట్టిని తీసుకొచిన పునీతం చేశామని, అంతమంది దేవుళ్ల కూడా ఈ దుర్మార్గుడి చెర నుంచి అమరావతిని కాపాడలేకపోయారన్నారు.. శత్రువు కూడ పడని బాధ అమరావతి రైతులు పడ్డారన్నారు. తెలుగుజాతి నెంబర్ 1గా ఉండాలని నాకు, పవన్‌కు ఉన్న సంకల్పం అని అన్నారు. తెలుగు జాతిలో పేదరికం లేకుండా చేయటానికి పనిచేస్తామన్నారు. ఎన్నికలు అంటే ద్వంద యుద్ధమని, చొక్కాలు మడతపెట్టటానికి కాదన్నారు.. మంచికి కూడ హద్దులు ఉంటాయని, ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలే పరిష్కారం చూపిస్తారన్నారు.. ఐదేళ్ల నరకాన్ని ప్రతిఒక్కరూ చర్చించాలన్నారు.

# తిరుమల సమాచారం

## సూర్యప్రభలో బాలమందిరం విద్యార్థుల సూర్యాష్టకం



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలంకొండల్లో సూర్యజయంతి వేళ శుక్రవారం ఉదయం తొలిగా జరిగిన సూర్యప్రభవాహనసేవలో తిరుపతి ఎస్వీ బాలమందిరం విద్యార్థులు సూర్యాష్టకం పఠిం చారు. బాలమందిరంలో చదువు కుంటున్న వంద మం దికిపైగా విద్యార్థులు ఆలపించిన "ఆదిత్య హృదయం, సూర్యాష్టకం"సంస్కృత శ్లోకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తరమాఢవీధిలోకి సూర్యప్రభవాహనం చేరుకోగానే విద్యార్థులు లయబద్దంగా ఈ సూర్యాష్టకం ఆలపించారు. కొన్నేళ్ళుగా బాలమందిరం విద్యార్థులు స్వామివారి వాహనసేవలో శ్లోకాలు ఆలపిస్తున్నారు.గతంలో జరిగిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఇతర ఉత్సవాల్లోనూ విద్యార్థులు శ్రీనివాసగద్యం తదితర సంస్కృత శ్లోకాలు ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## స్థానిక ఆలయాల్లోనూ వేడుకగా రథసప్తమి



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానంకు అను బంధంగా ఉన్న తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయం, కోదండరామస్వామి ఆలయం, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో రథసప్తమి వాహనసేవలు విశేషంగా నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు పలు వాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో ఊరే గగా భక్తులు స్వామివారి సేవలో తరించారు. ఉదయం తొలివాహనంగా సూర్యప్రభవాహనంపై స్వామిఅమ్మవార్లు భక్తులకు కటాక్షించారు. తిరుపతి కోదండరామస్వామి ఆలయంలో డిప్యూటీ ఇఒ నాగరత్న, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు, చలపతి,సురేష్, గోవిందరాజస్వామి ఆలయంలో డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, ఆలయ అర్చకులు, పద్మావతిఅమ్మవారి ఆలయంలో డిప్యూటీ ఇఒ గోవిందరాజన్ ఆలయ అధికారులు, అర్చకులు భక్తులకు ప్రశాంతంగా వాహనసేవలు వీక్షించేలా చూశారు.

## నేటినుండి తిరుపతి గోవిందరాజస్వామి తెప్పోత్సవాలు



**తిరుమల,ఫిబ్రవరి 16 ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం కు అనుబంధంగా ఉన్న తిరుపతిలోని గోవింద రాజస్వామి ఆలయం పుష్కరిణిలో వారం రోజులపాటు తెప్పో త్స వాలు జరగను న్నాయి. ఏటా స్వామివారికి జరిగే ఈ తెప్పోత్సవాలకు ఆలయ పుష్కరిణి సిద్దమైంది. 17వతేదీ శనివారం సాయంత్రం నుండి 23వరకు వారంరోజులు వివిధ అలంకరణల్లో స్వామివారు తెప్పలపై విహరించి భక్తులను కటాక్షిస్తారు. 17వతేదీ శనివారం సాయంత్రం 6.30గంటల నుండి 8గటంల వరకు స్వామివారు దేవేరులతో కలసి గోవిందరాజ పుష్కరిణిలో కోదండ రామస్వామిగా, 18న రుక్మిణీ సత్యభామసమేత పార్ధసారధిస్వామిగా, 19న కల్యాణవేంకటేశ్వర స్వామి అలంకరణలో, 20న ఆండాళ్అ మ్మవారితో కలసి కృష్ణస్వామిగా, 21న 22,23న మూడు రోజులు గోవిందరాజ స్వామిగా ఉభయ దేవేరులతో కలసి కనువిందుచేస్తారు. చివరిరోజు తెప్పోత్సవం అనంతరం ఆల యానికి ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి సన్నిధికి స్వామివారు వేంచేస్తారు.

## మినీబ్రహ్మోత్సవానికి తరలివచ్చిన అశేష భక్తులు

### - సంతృప్తికరంగా సౌకర్యాలు



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** సూర్యజయంతి సందర్భంగా కలియుగవైకుంఠం తిరుమలలో శుక్రవారం జరిగిన ఏడువాహనసేవల వీక్షణకు అశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో ఏర్పాటుచేసిన తాత్కాలిక షెడ్లలో వేచివుండి స్వామివారి వాహనసేవలు వీక్షించారు. భక్తులందరికి నిరంతరాయంగా అన్నప్రసాదాలు,తాగునీరు శ్రీవారిసేవకులు పంపిణీ చేశారు. షెడ్లకు అనుబంధంగా మరుగుదొడ్లు, మూత్రవిసర్జనశాలలను భక్తులకు అందుబాటులో ఉంచారు. శ్రీవారి ఆలయం, ఇతర ముఖ్యకూడళ్ళలో శోభాయమానంగా పుష్పాలంకరణ, విద్యుద్దీపాలంకరణలు చేపట్టారు. భక్తుల రద్దీకి అనుగుణంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు. 2,900మంది శ్రీవారి సేవకులు భక్తులకు సేవలందించారు. ఆలయ మాఢవీధుల్లోని నాలుగు మూలల్లో నాలుగు వైద్యబృందాలు అందుబాటులో ఉంచారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లికా గర్గ్ నేతృత్వంలో భక్తులకు సంతృప్తికరంగా సేవలందించారు. ఏడాదిలో జరిగే బ్రహ్మోత్సవాలకు విచ్చేసే తరహాలో రథసప్తమికి దాదాపు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు చేరడంతో విశేషంగా సేవలందించారు.

# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

## -సుప్రీంకోర్టు తీర్పు పై కాంగ్రెస్ నేతల మొక్కులు

**తిరుపతి,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి** కేంద్రంలో ,ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకానుందని, ఇందుకు ప్రజలు కూడా సిద్దంగా ఉన్నారని మాజీకేంద్రమంత్రి,మాజీ ఎంపి డాక్టర్ చింతామోహన్ చెప్పారు. ఇప్పటికే కేంద్రప్రభుత్వంపై అనేక రాష్ట్రాల ప్రజలు విసిగిపోయారని, ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ప్రభుత్వం, సిఎం జగన్ పాలన మోసాలమయంగా మారిందని ,ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఓడించడానికి సిద్దంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రోల్ బాండ్స్‌పై ఐదుమంది న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ ఇచ్చిన తీర్పుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సంసిద్దతతో ఉన్నారన్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పుపై శుక్రవారం ఉదయం తిరుపతి అలిపిరి పాదాలమండపం వద్ద కాంగ్రెస్ నేతలు గోవిందనామాలతో, కొబ్బరికాయలు కొట్టి మొక్కారు. దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షించేది కాంగ్రెస్ పార్టీయేనని, సోనియాగాంధీ, మల్లికార్జునఖర్గే నాయకత్వంలో మళ్ళీ కాంగ్రెస్‌కు మంచిరోజులు వస్తాయని ఆయాన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ

నిట్ నం.46 to 47/TO/EE/R&B/TKL/2023-24 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన** తేది: 14.02.2024

టెక్కలి (R&B) డివిజన్‌లో రూ.11.44 లక్షల మొత్తంతో అత్యవసర మరమ్మతులు 2 పనులకు ఆన్‌లైన్ టెండర్‌లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీ చేయు తేదీ, సమయం: 19.02.2024 ఉ.10.00గం. నుండి 26.02.2024 మ.3.00గం. వరకు. బిడ్స్ దాఖలుకు చివరి తేదీ, సమయం: 19.02.2024 ఉ.10.00గం. నుండి 26.02.204 సా.4.00గం. ప్రైస్ బిడ్ తెరచు తేది, సమయం: 27.02.2024 ఉ.11.00గం. తదుపరి వివరాలు http://www.apeprocurement.gov.in ఇ-మార్కెట్ ప్లేస్ వద్ద చూడవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, R&B డివిజన్, టెక్కలి.

DIPR.No. 13044/CL/Advt/1/1/2022-23 తేదీ: 16.02.2024

వార్త

అందరిలోనూ మంచినే చూడటం మనం నేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.

-రామకృష్ణ పరమహంస

# విస్తరిస్తున్న ర్యాగింగ్ భూతం

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎందరు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృతరూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఇప్పటికే ఎందరో అమాయకులు బలైపోయారు. మరికొందరు విద్యాభ్యాసానికిస్వస్తి చెప్పిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. వాటిలో కొన్నిమాత్రమే వెలుగు చూస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక వారిలోవారు కుమిలిపోతున్నారు. ఇన్నేళ్లుగా చాపకింద నీరులా విస్తరిస్తున్న ర్యాగింగ్ కారకులపై పాలకులు నిర్దిష్టమైన కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఇలాంటి సంఘటనలు చాలాస్పష్టమైన సాక్ష్యాలతో వెలుగు చూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుపెట్టి చట్టప్రకారం నిందితులకు శిక్షవేయించడంలో ప్రభుత్వ యంత్రాంగం ఘోరంగా విఫలమవుతున్నది. అందుకే పాలకులు ఎన్నిసార్లు హెచ్చరించినా ఈ ర్యాగింగ్ ఆగడం లేదు. తాజాగా మొన్న సోమవారం పెద్దపల్లిజిల్లా గోదావరి ఖని సింగరేణి ఇన్స్టిట్యూట్ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో కొందరు సీనియర్లు చేసిన వికృత చేష్టలు జూనియర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. తలవెంట్రుకలు కత్తిరించడం లాంటి చర్యలతో భయాందోళనకు గురైన జూనియర్లు కాలేజీ వదిలి ఇళ్లకు వెళ్లిపోయినట్లు సమాచారం. ఈ విషయం కాలేజీ దృష్టికి రావడంతో ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్లలో కొందరిని తప్పించి, మరికొందరిపై నామమాత్రపు చర్యలు తీసుకోవడంతో విద్యార్థులంతా ఒక్కసారిగా యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. దీంతో యాజమాన్యం మిగిలిన వారిపై చర్యలకు ఒడిగట్టింది. ఇక్కడేకాదు తెలుగు రాష్ట్రాల్లోనూ, ఆ మాటకొస్తే దేశంలోనూ ర్యాగింగ్ కొనసాగుతూనే ఉన్నది. చట్టాలకు సామాన్యులు లోకువైతే సమర్థులకు చట్టాలు లోకువవుతున్నాయి. ఈ కారణంగానే నిందితులు ఏదోరకంగా బయటపడుతున్నారు. వాస్తవంగా ర్యాగింగ్ భూతాన్ని ఆనాటి ఉమ్మడి రాష్ట్రం నుంచి పారద్రోలడానికి 1997లో చట్టం తీసుకువచ్చినా అది కాగితాలకే పరిమితమవుతున్నది. ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజినీరింగ్, మెడికల్ వంటి ప్రొఫెషనల్ కాలేజీలో 19వ శతాబ్దం ఆరంభంలోనే మొదలైనట్లు చెబుతారు. ఇది రానురాను అన్ని కళాశాలలకు పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తిచేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు బెరుకు, భయం పోగొట్టడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమై ఉండేది. కానీ ఆ తర్వాత శృతిమించి కొందరి విద్యార్థులకు ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేతమనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తుపదార్థాలు ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం కొన్ని కాలేజీల్లో పరాకాష్ఠకు చేరింది. గతంలో మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో దీనికి బలైపోయారు. ర్యాగింగ్‌కు భయపడి ఎందరో విద్యార్థులు విద్యాభ్యాసానికి స్వస్తిచెప్తున్న సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ర్యాగింగ్‌ను అదుపు చేయడానికి ప్రభుత్వం అసలు ఏమీ చేయడం లేదని చెప్పడంలేదు. చర్చలు తర్జన భర్జనలు ఎన్నోసార్లు జరిగాయి. మితిమీరుతున్న ఈ విష సంస్కృతిని నిరోధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది. 1997 మార్చి18న రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ర్యాగింగ్‌చట్టం ప్రకారం ర్యాగింగ్ వేధింపులకు గురి చేసినవారికి ఆరునెలలు జైలుశిక్ష, లేదా వెయ్యి రూపాయల జరిమానా, లేదా ఏకకాలంలో రెండు శిక్షలు విధించవచ్చు. ర్యాగింగ్ పేరుతో దౌర్జన్యం చేస్తే యేడాదిపాటు జైలు, లేదా రెండువేల రూపాయల జరిమానా, లేక ఏకకాలంలో రెండు శిక్షలు విధించవచ్చు. అలాగే గాయపరిస్తే ఐదువేల రూపాయల జరిమానా, లేదా రెండేళ్ల జైలుశిక్ష, లేక రెండు శిక్షలు అమలు చేయవచ్చు. కిడ్నాప్ చేసినా, ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువైతే ఐదేళ్ల జైలుశిక్షతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకులైనా, ఆత్మహత్యలకు ప్రేరేపించినా జీవితకాలం, లేదా పదేళ్లపాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటికి మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా విద్యాసంస్థల నుంచి తొలగించడమేకాక వారిని మరోచోట ఎక్కడా చేర్చుకోరాదని చట్టంలో పేర్కొన్నారు. చట్టమైతే చేశారు కానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేసే చిత్తశుద్ధి పాలకులకు లోపించింది. అందుకే ఈ రాక్షసక్రీడ విస్తరిస్తూనే ఉన్నది. సంఘటనలు వెలుగు చూసినప్పుడు నాలుగైదు రోజులపాటు అధికారులు, నేతలు, హడావుడిచేయడం, సస్పెన్షన్ లాంటి కంటితుడుపు చర్యలతో సరిపెట్టి ఆ తర్వాత మరచిపోవడం పరిపాటిగా మారిపోయింది. అందుకే రాష్ట్రంలో ఇన్ని సంఘటనలు జరుగుతున్నా రాక్షసక్రీడ ఇంత వికృతరూపం దాలుస్తున్నా ఒక్క కేసులో కూడా నిందితులను సాక్ష్యాలతో న్యాయం స్థానం ముందు ఉంచి శిక్ష వేయించలేకపోయారంటే ఏమనుకోవాలి? ప్రాణప్రదంగా పెంచుకున్న తమ బిడ్డలు కళ్లముందే చదువు సంస్కారం ఉందనుకున్న కొందరు వింతపశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఏమిచ్చి తీర్చగలం. రాజ కీయాలకు అతీతంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని ర్యాగింగ్ పాల్పడేవారికి ప్రోత్సహించేవారికి తిరుగులేని హెచ్చరికలు అందించాలి. అప్పుడే ఈ ర్యాగింగ్ భూతాన్ని రాష్ట్రం నుంచి పారద్రోలగలుగుతాం. ఈ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, చర్చలు అన్నీ నిష్ప్రయోజనమే.

నీ శత్రువుకన్నా, నీ నిర్లక్ష్యమే నీకు ఎక్కువగా కీడు చేస్తుంది.



బెర్నార్డ్ షా

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.



సోక్రటీస్

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు

ప్రధానంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. కల్తీపాల ద్వారా దేశంలో కోట్లాది మంది అనారోగ్యం బారినపడుతున్నట్లు భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికారి సంస్థ సర్వేలో వెల్లడైంది. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యపుపిండి, యూరియా, గ్లూకోజ్, హైడ్రోజన్ పెరాక్సైడ్, కాస్టిక్ సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలను తయారు చేస్తున్నారు. కల్తీ పాలు తాగితే అజీర్తి సమస్యలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

**దామెర్ల సాయిబాబ**

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పప్పులో కల్తీ చివరకు ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ అదీఇది అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ప్రధానంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. కల్తీపాల ద్వారా దేశంలో కోట్లాది మంది అనారోగ్యం బారినపడుతున్నట్లు భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికారి సంస్థ సర్వేలో వెల్లడైంది. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యపు పిండి, యూరియా, గ్లూకోజ్, హైడ్రోజన్ పెరాక్సైడ్, కాస్టిక్ సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలను తయారు చేస్తున్నారు. కల్తీ పాలు తాగితే అజీర్తి సమస్యలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీవ్యవస్థపై ప్రభావం పడుతుంది. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్‌వచ్చే ప్రమాదంఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక పాలల్లో చిక్కదనం రావాలని ఇటీవల కాలంలో ప్రొటీన్‌శాతాన్ని పెంచేందుకు ప్రమాదకరమైన మైలమన్ రసాయన పొడిని కలుపుతున్నారు. 2008లో చైనాలో ఈ రసాయనిక పొడులు కలిపిన పాలుతాగి మూడులక్షల మందికిపైగా పిల్లలు అస్వస్థలకు గురయ్యారు. అందులో కొందరు చిన్నారులు మృత్యువాతపడ్డారు. అది ప్రపంచ వ్యాప్తంగా కలకలంరేపింది. ఆ దేశపు ప్రభుత్వం పటిష్టమైన, కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. మనదేశంలో మహారాష్ట్రలో 2019లో పాలల్లో మైలమన్ పొడిని కలిపినట్లు పరీక్షల్లో బయటపడింది. ఇక క్రిమిసంహారక మందులు పిచికారి చేసిన మేతను పశువులకు వేయడంతో దుష్ప్రభావాలకు కారణాలవుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో పాడిపశువులకు గాలికుంటు లాంటి వ్యాధులు సోకినప్పుడు, అనారోగ్యానికి గురైన కొన్ని మందులు వాడినపుడు పాలు పితకకూడదు. కానీ అవేమీ పాటించడం లేదు. ఇలాంటి ఎన్నో కారణాలతో పాలు కల్తీ అయిపోతున్నాయి. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. యేడాది యేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆస్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ముప్పైశాతం లోటు కన్పిస్తున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. వేసవి కాలంలో ఇది మరింత పెరుగుతుంది. హోటళ్లల్లో విక్రయించే పన్నీర్‌బటర్ మసాల కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్ జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీ చేస్తే భారీఎత్తున కల్తీ జరిగినట్లు ఎఫ్ఎఫ్ఎస్ఐ వెల్లడించింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఒక పాలవ్యాపారి ఇంటిపై దాడి చేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కృత్రిమ పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఏనీళ్లను అంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్, తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంత

## ఒక్క మాట

ప్రభావం పడుతుందో గుర్తించడం లేదు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలుఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో ఎనభైశాతంమంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు. పాలరైతులకు ఇచ్చే ప్రోత్సాహకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు, నగరాల నుంచి గ్రామాలకు ప్యాకెట్ పాలు సరఫరా అయ్యే దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుపుతున్న డయిరీలు నష్టాల ఊబిలో దిగబడిపోతున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురించాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేదలపరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తికి అది ఒకమార్గం. కానీ స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో దేశంలో ఆనాడు సదుపాయం లేకపోవడంతో పాలపొడిని తయారుచేస్తేనే వర్షాకాలంలో మిగులు, ఎండాకాలంలో కొరతను అధిగమించి రైతులకు గిట్టుబాటు ధరను కల్పించవచ్చుననే అభిప్రాయాలు వెల్లడయ్యాయి. నెదర్లాండ్ నుంచి కంపెనీ ప్రతినిధులు మనదేశానికి వచ్చి అప్పటి దేశ పరిస్థితులు పరిశీలించి బహిరంగ మరుగుదొడ్ల వల్ల వాతావరణం అంతా బ్యాక్టీరియాతో కలుషితమైందని ఆవు పాలు తప్ప గేదెపాలతో కండెన్సీ పాలను తయారు చేయలేమని నిస్సహాయత వ్యక్తం చేశారు. ఆనాడు సర్దార్‌వల్లభాయ్ పటేల్ ప్రోత్సాహంతో కురియన్ రంగప్రవేశం చేసి గేదెపాలతో పాశ్చాత్య దేశాలకు దీటుగా కండెన్సీపాలను తయారు చేశారు. నిజం చెప్పాలంటే భారతదేశంలో క్షీరవిప్లవానికి నాందిపలికిన వ్యక్తి కురియన్. ఇక్కడ కురియన్ గురించి కొంత ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. కేరళ రాష్ట్రానికి చెందిన కురియన్ అమెరికాలో చదువు పూర్తి చేసుకొని గుజరాత్‌లో ఆనంద్ అనే గ్రామానికి ఒక చిన్న పరిశ్రమలో ఉద్యోగిగా చేరాడు. సర్దార్‌వల్లభాయ్ పటేల్ సహచరుడు కేశవ్‌భాయ్ పటేల్ కురియన్‌లో దాగివున్న అసాధారణ ప్రతిభను గుర్తించి అప్పటికే గ్రామాల్లో నష్టాల ఊబిలో నడుస్తున్న పాల ఉత్పత్తిదారుల సంఘం నిర్వహణకు సహకరించమని అభ్యర్థించారు. ఆయన అందుకు ముందుగా నిరాకరించినా ఆ తర్వాత అంగీకరించి భాగస్వామ్యం కావడంతో ఆ పాలసంఘాల ఆర్థిక పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. దశలవారీగా పాల ఉత్పత్తి ఉద్యమం గుజరాత్ రాష్ట్రమంతా విస్తరించి ఢిల్లీకి చేరింది. ఆనాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ కూడా కొంతవరకు ప్రోత్సహించారు. ఆ తర్వాత ప్రధానిగా వచ్చిన లాల్‌బహదూర్ శాస్త్రి ఈ విషయం తెలుసుకొని అందులో నిజానిజాలను క్షేత్రస్థాయికి వెళ్లి చూడాలని ఆ గ్రామంలోని ఒక రైతు ఇంటికి వెళ్లాడు. కానీ ఆ రైతుకు తన ఇంటికి వచ్చింది ఎవరో తెలియదు. ఆ రాత్రి శాస్త్రి రైతు ఇంట్లోనే ఉండి ఆ కుటుంబం మొత్తానికి కావలసిన రొట్టెలు తానే స్వయంగా చేసి ఇచ్చారు. అలా వారిని మాటల్లోకి దింపి పాలఉత్పత్తిలోని సాధకబాధకాలను, ఎలా వారు విజయపథంలో నడిచింది తెలుసుకున్నారు. మరుసటి రోజు ఉదయం అధికారులు వచ్చిశాస్త్రిని కలిసేవరకు తమ ఇంటికి వచ్చింది, తమతో గడిపింది దేశ ప్రధాని అనే విషయం ఆ రైతుకు కానీ, గ్రామ ప్రజలకు తెలియదు. అక్కడ పరిస్థితులు గమనించిన శాస్త్రి నేషనల్ డయిరీ డెవలప్‌మెంట్ బోర్డును స్థాపిస్తానని, దానికి నేతృత్వం వహించేందుకు ఢిల్లీకి రమ్మని ఎంత నచ్చచెప్పే ప్రయత్నం చేసినా కురియన్ మర్యాదపూర్వకంగా తిరస్కరించారు. తాను ఢిల్లీ రాలేనని, వచ్చినా ఉపయోగం ఉండదని అక్కడ అధికారులు తప్ప పాల రైతులు ఉండరని కురియన్ శాస్త్రికి సూటిగా చెప్పాడు. అందులోని వాస్తవాన్ని గ్రహించిన లాల్‌బహదూర్ శాస్త్రి నేషనల్ డయిరీ డెవలప్‌మెంట్ బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఢిల్లీలో కాకుండా కురియన్ ఉంటున్న ఆ గ్రామంలోనే నెలకొల్పి సారథ్యం, బాధ్యత ఆయనకి అప్పగించారు. ఒక వ్యక్తి త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే ఎంత మేలు చేయవచ్చో కురియన్ చేతల్లో చేసిచూపించారు. గుజరాత్ పాలసహకార సంఘాలఉత్పత్తి ఆనాడు కేవలం రెండు వందల నలభైఏడు లీటర్లు మాత్రమే. ఇప్పుడది ఆరేడు వందల కోట్ల లీటర్లకు చేరుకుంది. ప్రపంచంలో భారీగానే పాలఉత్పత్తిని చేసి భారతదేశానికి ఖ్యాతిగడించింది. అమూల్ బ్రాండ్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపు లభించింది. కురియన్ సాధించిన క్షీర విప్లవంవల్ల దేశంలో కోట్లాది రైతు కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డాయి. ఒకనాడు ఉండటానికి చిన్న ఇల్లు ఇవ్వడానికి ఇష్టపడని ఆ గ్రామప్రజలకు ఆ తరువాత ఆయన ఆరాధ్యదైవం అయ్యారు. కురియన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. అంతటి అంకితభావంతో పనిచేయకపోతేపోయారు ఆ బాటలో పయనించే దిశగా పాలకులు అడుగులు వేస్తే పాల ఉత్పత్తి పెరిగి కల్తీ బెడద తగ్గిపోతుంది. ●

# కోర్టు తీర్పులతోనే భారత ప్రజాస్వామ్య నడక!

**ఐ.ప్రసాదరావు**

భారతదేశంలో అత్యున్నతంగా పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన అందరికీ అందించాలనే ఉద్దేశంతో స్వాతంత్ర్య సమర యోధులు, మన రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. దానికి అనుగుణంగా డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి మనకు అందించారు. కొన్ని దశాబ్దాలపాటు ముఖ్యంగా ప్రజాప్రతినిధులు సేవానిరతితో పనిచేశారు. నైతిక, ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, ఫెడరల్ ఆశయాలసాధనకై కృషి చేశారు. మంచి చట్టాలు చేశారు. ప్రజాస్వామ్య గౌరవాన్ని కాపాడారు. ఆత్మసాక్షిగా పనిచేశారు. అందుకే రైలు ప్రమాదంజరిగితే లాల్ బహదూర్‌శాస్త్రి నైతిక బాధ్యతవహిస్తూ రాజీనామా చేసి తనపై ఉన్న గౌరవాన్ని మరింత ఉన్నంతగా తీర్చిదిద్దుకున్నారు. మరి నేటి మన ప్రజాస్వామ్యదేశంలో ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు ఏ ప్రజాస్వామ్య, నైతిక విలువలతో ప్రవర్తిస్తున్నారో అవలోకనం చేసుకోవాల్సిన అవశ్యకత ఉంది. ముఖ్యంగా 1958 నుంచే అధికార పార్టీలకు కార్పొరేట్ సంస్థలు, వ్యక్తులు భారీ స్థాయిలో విరాళాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న తరుణంలోనే జస్టిస్ చాగ్లా తన తీర్పుతో ముకుతాడు వేయడం జరిగింది. కారణం కార్పొరేట్ వ్యక్తులకు ప్రభుత్వం లొంగి, వారికి అనుకూలమైన విధానాలు, చట్టాలుచేసి, సామాన్య ప్రజలను గాలికి వదిలేస్తుందని, ప్రజాస్వామ్యాన్ని పక్కదోవ పట్టిస్తుందని భావించారు. అయితే 1968 నుంచి భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో అనేక వక్రమార్గాలు వేళ్లనుకూంటూ నేడు బడా పారిశ్రామికవేత్తలకు, సంస్థలకు అనుకూలంగా పనిచేసే ప్రభుత్వాలు అటుకేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాలలోనూ కొలువు తీరుతున్నాయి. 1990-91 నుంచి దేశంలో ఆచరణలోకి వచ్చిన సరళీకృత ఆర్థిక విధానాలు మరింత వేగంగా అన్నిరంగాల్లో అమలు చేయడంతో మొత్తం రాజకీయ పార్టీలు, నాయకులు పెద్దఎత్తున కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోయింది. వాస్తవానికి నేడు మనదేశంలో శాసనసభల్లో, పార్లమెంటు సభ్యుల్లో ఎక్కువ మంది వ్యాపారవేత్తలు, కార్పొరేట్ వ్యక్తులు, ధనికులున్నారు అంటే అతిశయోక్తి కాదు. అందుచేతనే భవిష్యత్తులో తమ అడుగుజాడల్లో నడిచే ప్రభుత్వాలే కేంద్రంలో, రాష్ట్రాల్లో ఉండాలనే ఉద్దేశ్యంతోనే వారికి అనుకూలమైన చట్టాలు తయారు చేయించుకుంటున్నారు. వీరికి ఉపయోగపడే రాజకీయ పార్టీలకు వివిధ రూపాల్లో ఎన్నికలవేళ భారీ విరాళాలు వివిధరూపాల్లో అందిస్తున్నారు. దీనిలో భాగంగా గతంలో కేంద్రప్రభుత్వం చేసిన వ్యవసాయ చట్టాలు, ఎన్నికల బాండ్లు, నూతన పెన్షన్ స్కీమ్, లేబర్ కోడ్ సవరణ చట్టాలు తదితరమైనవి. అందుచేతనే ప్రజలకు, ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులకు, రైతులకు వివిధ వర్గాల వారికి నష్టం వాటిల్లే చట్టాలపై తరచూ ఆయా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ప్రస్తుతం దేశరాజధాని న్యూఢిల్లీలో జరుగుతున్న రైతులు నిరసనలు, దేశవ్యాప్తంగా బంద్‌లు, 'హిట్ అండ్ రన్' చట్టానికి వ్యతిరేకంగా లారీ, ట్రక్కుల వారి ఆందోళన, సి.పి.యస్ రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికవర్గం ఆందోళనలు, నూతన లేబర్ కోడ్ వ్యతిరేకంగా శ్రామికులు ధర్నాలు, కొన్ని వర్గాల వారిని అణచివేసే ధోరణులకు వ్యతిరేకంగా మణిపూర్‌లో ఆందోళనలు, ఇంకా నిరుద్యోగం, అధిక ధరలు వంటి వాటిపై అనేక పోరాటాలు రోజురోజుకు ఉధృతం అవుతూ, దేశం అంతా అలజడులతో నిండిపోతుంది. కానీ మనదేశం అభివృద్ధి చెందుతున్నది అని నేటిపాలకులు ఊదరగొడుతూ ఉపన్యాసాలుఇస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ 'న్యాయస్థానాలే' కీలకపాత్రపోషిస్తూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను తమ తీర్పులతో నియంత్రణ చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇటీవల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న చట్టాలను రద్దు చేస్తూ సంచలన తీర్పు ఇస్తున్నారు. తాజాగా 'ఎలక్ట్రల్ బాండ్ల రద్దు తీర్పుప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు, శాసనసభ్యులు, శాసనమండలి సామాన్య ప్రజలకు అవసరమైన చట్టాలు చేయాలి. ప్రజల సామాజిక ఆర్థిక స్థాయినిపెంచి, అందరూ సమాన అభివృద్ధి, ఐక్యరాజ్యసమితి కోరుకుంటున్నట్లు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరే విధంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు పనిచేయాలి. కానీ నేడు ప్రజాస్వామ్య వ్యవస్థలు కార్పొరేట్ సంస్థలకు, వ్యక్తులకు లాభాలు చేకూర్చే విధానాలు అమలు చేస్తూ, సామాన్య ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. అందుచేతనే వివిధ ఆందోళనల ద్వారా ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు తమ బాధలు, ఇబ్బందులు 'పిల్' వివిధ న్యాయ పద్ధతుల ద్వారా న్యాయస్థానాలను ఆశ్రయించి ఏకపక్షంగా చేస్తున్న చట్టాలను రద్దుచేయించుకోవడం సర్వసాధారణం అయిపోతున్నది. కొన్ని సందర్భాల్లో సుమోటోగా కొన్ని కేసులు నమోదుచేసి విచారణ జరుపుతున్నారు. ప్రజాప్రతినిధులు తమకు సహకరించే కార్పొరేట్ వ్యక్తులకు, కొన్ని ఇతరసంస్థలకు అనుకూలంగా పనిచేయడానికి సిద్ధపడుతున్నారు. అందుచేతనే భారత రాజ్యాంగ నియమాలు, ఆశయాలు, ప్రజాస్వామ్య లౌకికసామ్యవాద ఫెడరల్ విధానాలు సక్రమంగా అమలు చేయడానికి సాక్షాత్తు న్యాయవ్యవస్థలే నేడు మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నాయంటే అతిశయోక్తికాదు. ●

# ప్రజావాక్కు



## సిరిధాన్యాలకు మద్దతేది?

దేశంలో జీవనశైలి వ్యాధులు విజృంభిస్తున్నాయి. 25 శాతం భారతీయులు మధుమేహం, బి.పి వంటి వాటితో బాధపడుతున్నారు. పాతికశాతం భారతీయులు పోషకాహారలోపంతో బాధపడుతున్నారు. వీటికి పరిష్కారం ప్రజల ఆహారపు అలవాట్లలో సిరిధాన్యాలకు తగినంత పెంచడం. గతసంవత్సరం 2023చిరుధాన్యాల సంవత్సరంగా ప్రపంచమంతా పాటించినప్పటికీ ప్రజలలో వీటి వినియోగంపై ఆశించినగుణాత్మక మార్పురాలేదు. ప్రభుత్వం వైపు నుంచి కూడా చిరుధాన్యాలు పండించే రైతులకు తగిన సహకారం అందడం లేదు. చిరుధాన్యాలలో ఎనిమిది రకాలున్నప్పటికీ కేవలం సజ్జలు, రాగులకే మద్దతు ధరలు అందుతున్నాయి. వీటి విత్తనాలను కూడా రైతులకు రాయితీపై ప్రభుత్వం సమకూర్చడం లేదు. ఆరోగ్యకర సమాజం ఏర్పడడానికి ప్రభుత్వం చిరుధాన్యాలు పండించే రైతులను ప్రోత్సహించడంతోపాటు ప్రజల ఆహారపు అలవాట్లలో మార్పులు తీసుకురావడానికి తగిన ప్రచారం కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

## ఉచితాలు ఇవ్వడం మానుకోండి

ప్రతి వస్తువు ఉచితంగా ఇస్తే ఎవ్వరూ కష్టపడరు. అందరూ కష్టపడాల్సిందే. ఉచితంగా భోజనం, విద్య, వైద్యం, పేదరికంతో ఉన్నవాళ్లకి ఇవ్వాలి. అంతేగాని అందరికీకాదు. ఉద్యోగులకు, పెన్షనర్లకు ఉచిత పథకాలు రద్దు చేయాలి. సాధారణంగా ఆరోగ్యం, విద్య వంటి వాటి దగ్గర ఎవరూ పసినారితనం చేయరు. డబ్బులు ఖర్చు చేస్తారు. అలాంటి వాళ్లు ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి. అలా చేస్తే పేదవాళ్లకి ఆసరా కల్పించినవారవుతారు.

-వి.వివేక్, విశాఖపట్నం

## సామాజిక మాధ్యమాలతో ముప్పు

ప్రస్తుత కాలంలో సామాజిక మాధ్యమాల వల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో అంతకురెట్టింపు నష్టాలు కూడా ఉన్నాయి. ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యుడి దగ్గరికివెళ్లి సంప్రదించకుండాసొంతంగా యూట్యూబ్, గూగుల్ వంటి సోషల్‌మీడియాలో వెతికి వచ్చిన రోగానికి సంబంధించిన మందులను మెడికల్ దుకాణాల్లో తెచ్చుకొని వేసుకుంటున్నారు. వీటివల్ల తాత్కాలిక ఉపశమనం లభించినా దీర్ఘకాలికంగా నష్టాలే ఎక్కువగా ఉన్నాయి.

-ఎన్.రామారావు, కర్నూలుజిల్లా

## మద్దతు ధర పెంచాలి

ఈ సంవత్సరం వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది. వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రసుత్తం మార్కెట్లో పత్తి క్వింటాలుకు 6,500 రూపాయలుగా ఉంది. పెరిగిన పంటసాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరనునిర్ణయించాలని 'స్వామినాథన్'కమిటీ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలేదు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కావునా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకుల సమస్యలను పరిష్కరించాలి.

-జి. నారాయణ, నల్గొండజిల్లా

## ట్రాఫిక్ నియమాలు పాటించండి

ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదు. ప్రతి వ్యక్తి రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు గమనిస్తూనేఉంటారు. ప్రమాదాలు ముఖ్యంగా నాలుగు రకాలుగా జరుగుతున్నాయి. అవి ఒకటి యువకులు 2వీలర్‌లో ప్రయాణం చేసే వారికి లైసెన్సులు ఉండవు. అయినప్పటికీ అతివేగంగా ప్రయాణం చేయడంతోప్రమాదాలు చేస్తూ ఉంటారు. మరొకటి కొంతమంది ఆటోవాళ్లు అతి వేగంగా ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాలకు గురి చేస్తూ ఉంటారు. మరో కొంత మంది అల్లరిమూకలు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయి.

-కె.సుబ్బరాయుడు, సాయిపేట, కడప

## నీటిఎద్దడిని అరికట్టలేమా?

గత సంవత్సరం ఆద్యంతం వరుణుడు మొరాయించి, బొత్తిగా కరుణించక అటు రాష్ట్రవ్యాప్తంగా, రైతు సోదరులు అనావృష్టి పరిస్థితులతో తీవ్రంగా తమ వ్యవసాయరంగంలో నష్టపోవడంతోపాటు, ఇటు ఈ రాష్ట్ర నప్రజలు కూడా చాలా తీవ్రంగా తాగు నీటికి ఈపాటికే అష్టకష్టాలు చవిచూశారు అనేమాట అక్షర సత్యం. ఇది ఇలావుంటే అతి త్వరలో రానున్న మండువేసవి కాలంలోతాగునీటికి ప్రజలఇంకెంత ఇబ్బందుల పాలుకావాలో, ముఖ్యంగా గ్రామాల్లోని ప్రజలు నీటికోసం ఎన్నికిలోమీటర్లు ప్రయాణించాలో తెలియని అగమ్యగోచర పరిస్థితి వారిది. కనుక వెంటనే సమస్యకు పరిష్కారం కనుగొనాలి.

-బి.మధుసూదన్, బేతంచెర్ల, నంద్యాల జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఢిల్లీ సరిహద్దులో అన్నదాతల ఆందోళన

**జాజుల దినేష్**

రెండువేల ఇరవైలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏడాదిపాటూ రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు చేశారు. అప్పట్లో మూడు కీలక వ్యవసాయ బిల్లుల సవరణను కేంద్రం వెనక్కి తీసుకుంది. ఇప్పుడు మళ్లీ ఆందోళనకు రైతులు సిద్ధమయ్యారు. ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ రాష్ట్ర రైతు సంఘాలు 'మెగా మార్చ్' నిర్వహించనున్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతోపాటు తమ ఇతర డిమాండ్లు పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చాతోపాటు మరికొన్ని రైతు సంఘాలు దాదాపు 200కుపైగా రైతుసంఘాలు 'చలో ఢిల్లీకి' మార్చ్ నిర్వహించ తలపెట్టాయి. 2021లో రైతులు తమ ఆందోళనను విరమించుకున్నప్పుడు పెట్టిన షరతుల్లో తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ పార్లమెంటు ఎదుట నిరసనకు సిద్ధమయ్యాయి. ఇప్పుడు తమ డిమాండ్ల సాధనకు మరోసారి హస్తినబాట పట్టేందుకుసిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే వివిధరాష్ట్రాల నుంచి ఢిల్లీకి మెగామార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈక్రమంలోనే రైతుల ఉద్యమాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్నిరకాల ముందస్తు చర్యలతో సిద్ధం అయింది. ఇందులో భాగంగానే మార్చి 12వ తేదీవరకు నెల రోజుల పాటు ఢిల్లీలో 144 సెక్షన్ విధిస్తూ పోలీసులు ఆదేశాలు జారీచేశారు. ఢిల్లీలోకి రైతులు ప్రవేశించకుండా కొన్ని ప్రాంతాల్లో సరిహద్దులను మూసివేసింది. ఇక మరికొన్ని సరిహద్దుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి భారీ భద్రతా బలగాలను రంగంలోకి దింపింది. శాంతి, భద్రతల సమస్య తలెత్తవచ్చున్న ఆందోళనల నేపథ్యంలో నిర్ణయం తీసుకున్నామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. రైతుల నిరసనల కారణంగా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశంతోపాటు హింస చెలరేగే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. డిమాండ్ల



సాధన కోసం దేశవ్యాప్తంగా రైతులు మరోసారి కదం తొక్కేందుకు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలోనే దేశ రాజధాని చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే అసలు రైతులు ఎందుకు ఆందోళన చేస్తున్నారు. రైతుల డిమాండ్లలో మరికొన్ని ఉన్నాయి. 2020-21లో తమపై పెట్టిన కేసుల్ని తొలగించాలనీ, లఖింపూర్ ఖేరీ ఘటనలో బాధితులకు న్యాయం చేయాలని, 2023ఎలక్ట్రిసిటీ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, ఎమ్ఎస్‌పిపై స్వామినాథన్ కమిషన్ రిపోర్టును అమలు చేయాలని, దేశవ్యాప్తంగా రైతులు, రైతుకూలీల రుణాలను మాఫీ చేయాలని, ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి భారత్ తొలగాలనీ, వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై ఇంపోర్ట్ డ్యూటీ తగ్గించడం మానుకోవాలనీ, ఇంపోర్ట్ డ్యూటీ పెంచి దేశీయ రైతులను కాపాడాలనీ ఇలా చాలా డిమాండ్లను రైతులు వినిపిస్తున్నారు. అన్నదాతలు ట్రాక్టర్ ర్యాలీని 13న ఉదయం ప్రారంభించారు. పంజాబ్ ఫతేగడ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీ బయలుదేరారు. కొన్ని బృందాలుగా ఇంద్రప్రస్థ దిశగా కదిలింది. దీంతో దేశ రాజధాని సరిహద్దుల్లో పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది. వాహనాల రాకపోకలకు అంతరాయం కూడా ఏర్పడింది. సుదీర్ఘ ఆందోళనకు సిద్ధపడి అందుకు తగిన ఏర్పాట్లను చేసుకుని వచ్చినట్లు రైతులు వెల్లడించారు. ఆరు నెలలకు సరిపడే సామాగ్రి, వాహనాలకు డీజిల్‌ను తమవెంట తెచ్చుకున్నామని పంజాబ్‌కు చెందిన రైతులు తెలిపారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు ఆందోళన నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. తమ సహనానికి పరీక్ష పెట్టినా డిమాండ్లు నెరవేరే వరకు నిరసనను కొనసాగిస్తామని తెలియ చేస్తున్నారు. రైతులను అరెస్టు రూపంలో అరికట్టడం సాధ్యపడదు అని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. డ్రోన్ల సహాయంతో టియర్ గ్యాస్‌ను ప్రయోగించడంతో, ఆందోళనకారులు తలోదిక్కు పరుగులుతీశారు. అయినా వెనక్కి తగ్గని అన్నదాతలు గతంలో నిరసన తెలిపిన రైతులు ప్రభుత్వం ఇచ్చిన హామీలతో విరమించారు. అసలు ఆ హామీల అమలు ఎక్కడి వరకు వచ్చింది. మరి నేటి రైతుల ఆందోళనలపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో అని దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ●

# అసెంబ్లీలో కేజ్రీవాల్ విశ్వాస పరీక్ష తీర్మానం

## నేడు చర్చ.. ఓటింగ్

### ఇడి అరెస్టు వార్తల నేపథ్యంలో తాజా వ్యూహం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** మద్యం పాలసీ కుంభకోణంలో తన ప్రమేయం ఉందన్న ఆరోపణలపై ఈడీ అధికారులు పంపించిన ఆరు సమన్లను వ్యతిరేకించిన కేజ్రీవాల్‌ను ఏనిమిషంలో నయినా ఈడీ అధికారులు అరెస్టులు చేయవచ్చున్న ప్రచారం జోరందుకున్న నేపథ్యంలో కేజ్రీవాల్ ఢిల్లీ అసెంబ్లీలో హటాత్తుగా విశ్వాసపరీక్షకు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై శనివారం చర్చ జరగనున్నది. అసెంబ్లీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారన్న నేపథ్యంలో ఏడుగురు బిజెపి ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధించిన తర్వాత కేజ్రీవాల్ ఆకస్మికంగా విశ్వాసపరీక్షకు ప్రాధాన్యతనిచ్చారు. మొత్తం 21 మంది ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేస్తోందని, ఒక్కొక్కరికీ రూ.25కోట్ల చొప్పున ఇస్తోందని, త్వరలోనే మీ సీఎం కేజ్రీవాల్‌ను ఈడీ అదికారులు అరెస్టులు చేస్తారని ఇద్దరు బిజెపి నేతలు తమ ఎమ్మెల్యేలను సంప్రదించారని కేజ్రీవాల్ మీడియాకు తెలిపారు. ఇద్దరు ఎమ్మెల్యేలను సంప్రదించిన బిజెపి నేతలు వారికి భారీ ఆఫర్లు ఇచ్చినా వారంతా తిరస్కరించారని ముందు 21 మంది ఎమ్మెల్యేలు వస్తున్నారని చెప్పారని, ఆ తర్వాత ఏడుగురితో చర్చలు జరిపామని చెపుతున్నారని ఇదంతా బిజెపి మైండ్‌గేమ్ అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో కేసులు నమోదు చేసినట్లుగానే ఢిల్లీలో కూడా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోసేందుకు ఇలాంటి నీచమైన కొనుగోళ్ల ప్యాకేజిలను బిజెపి అమలుచేస్తోందని, ఒకసారి విఫలం అయిన బిజెపి మరోసారి ఆపరేషన్ లోటస్ చేపట్టిందని కేజ్రీవాల్ ఆరోపించారు. అందుకే తమ ఎమ్మెల్యేలంతా సంఘటితంగా ఆప్‌తోనే కొనసాగుతున్నారని ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకే తాము విశ్వాసపరీక్ష పెడుతున్నట్లుచెప్పారు. 70 మంది ఎమ్మెల్యేలున్న ఢిల్లీ అసెంబ్లీలో ఆమ్ ఆద్మీపార్టీకి 62 మంది ఎమ్మెల్యేలుంటే, బిజెపికి ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్నారు. శనివారం చర్చల అనంతరం నిర్వహించే విశ్వాసపరీక్ష ఓటింగ్‌లో కేజ్రీవాల్ నిస్సందేహంగా నెగ్గుతారు. అయితే ఈడీ అధికారులు ఇప్పటికే మంత్రి అతిషి, కేజ్రీవాల్‌లకు నోటీసులు జారీచేసింది.

బిజెపి తమ ఎమ్మెల్యే లను కొనుగోలు చేసేందుకు కుట్రలు చేస్తోందని వీరు చేసిన ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు నోటీ సులు జారీచేసారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేయడం బిజెపికి ఇది రెండోసారి అని వీరు ఆరోపించిన సంగతి తెలిసిందే. 2022లో కూడా ఆప్‌ప్రభుత్వం ఇదే విధంగా విశ్వాసపరీక్షను ప్రవేశపెట్టి ఓటింగ్‌లో విజయం సాధించిందని అన్నారు.

## గుజరాత్ హైకోర్టులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ఆప్ నేతలకు గుజరాత్ హైకోర్టులో చుక్కెదురైంది. ప్రధాని నరేంద్ర మోడీ విద్యా ర్హతపై చేసిన వ్యాఖ్యలపై ఓ విశ్వ విద్యాలయం దాఖలు చేసిన పరువు నష్టం కేసులో ఆ పార్టీ నేతలు అరవింద్ కేజ్రీవాల్, సంజయ్ సింగ్‌లకు ఊరట లభించలేదు. ఈ కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టు జారీ చేసిన సమన్లను రద్దు చేయాలంటూ వారు హైకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఈ అభ్యర్థనలపై జస్టిస్ హస్ముఖ్ సుతార్ స్పందిస్తూ, ట్రయల్ కోర్టులోనే వారి వాదనలు వినిపించాలని సూచిస్తూ పిటిషన్లు కొట్టేశారు. తమ వ్యాఖ్యలపై గుజరాత్ యూనివర్శిటీ సెషన్స్ కోర్టును ఆశ్రయించకుండా, మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయలేరని ఆప్ నేతలు వాదించారు. పిఎం మోడీ డిగ్రీ విషయంలో ఆప్ నేతల వ్యా ఖ్యలు వెకిలిగా, అవమానకరంగా ఉన్నాయంటూ గుజరాత్ యూనివర్శిటీ గతేడాది ఏప్రిల్‌లో మెట్రోపాలిటిన్ కోర్టును ఆశ్రయించింది. అదే నెలలో 15వ తేదీన న్యాయస్థానం ఇద్దరు నేతలకూ సమన్లు జారీచేసింది. దీంతో కేజ్రీవాల్, సంజయ్‌సింగ్‌పై కోర్టులో ఈ సమన్లను సమీక్షించాలని కోరారు. అక్కడ దిగువ న్యాయ స్థానం చర్యలను సెషన్స్ కోర్టు సమర్థించింది. దీంతో ఇద్దరు నేతలు తాత్కాలిక స్టే కోసం హైకోర్టును ఆశ్రయించగా అక్కడ ఊరటలభించలేదు. దీంతో సుప్రీంకోర్టుకువెళ్లగా విచారణకు నిరాకరించారు. ఆతర్వాత సెషన్స్‌కోర్టు కొత్తబెంచ్‌కు ఈ విషయాన్ని అప్పజెప్పిన తర్వాత 10రోజుల్లో విచారణ పూర్తి చేయాలని హైకోర్టు సూచించింది.

# రష్యా ప్రతిపక్షనేత అలెక్సీ నవాల్ని జైలులో మృతి



**మాస్కో, ఫిబ్రవరి 16:** రష్యా ప్రతిపక్ష నాయకుడు అలెక్సీ నవాల్ని ఆర్కిటిక్ జైలు కాలనీలో మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. రష్యా ఫెడరల్ విచారణాధికారుల కేసుల్లోనే నవాల్నికి 19 ఏళ్ల జైలుశిక్షను విధించారు. జైలులో ఉదయం లేచిన తర్వాత కొంతదూరం నడిచేందుకు వెళ్లిన నవాల్ని స్పృహ కోల్పోయారని జైలులోని వైద్యులు ఆయనకు సపర్యలుచేసినా ఫలితం కనిపించలేదని మరణించినట్లు ధృవీకరించారని జైలు అధికారులు తెలిపారు. తిరిగి స్పృహలోకి వచ్చేవిధంగా అన్ని చర్యలు చేపట్టారని, అయితే సానుకూల ఫలితాలు రాలేదని, పారామెడికల్‌సిబ్బంది ఈ ఖైదీ చనిపోయినట్లు ధృవీకరించారన్నారు. మరణానికి గల కారణాలను గుర్తించాల్సి ఉందని రష్యా అధికారులు చెప్పారు. రష్యా విచారణకమిటీ మాట్లాడుతూ ఇందుకు సంబంధించి దర్యాప్తునకు ఆదేశించామన్నారు. నవాల్ని ప్రెస్ కార్యదర్శి కీరా యార్మిస్ మాట్లాడుతూ నవాల్ని మరణం సమాచారాన్ని తమకు ఇప్పటివరకూ అందించలేదని ఆరోపించారు. అలెక్సీ న్యాయవాది ఇపుడు ఖార్ప్ ప్రాంతానికి వెళుతున్నారని, జైలు అధికారులను కలిసి మొత్తం వివరాలు రాబడతారని చెప్పారు. నవాల్ని మృతి సమాచారాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు కూడా చేరవేసారు. 47ఏళ్ల నవాల్ని రష్యాలో పేరుపొందిన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. వ్లాదిమిర్‌పుతిన్ అవినీతి పాలనపై ఆయన గళమెత్తారు. ఆయనకున్న యూట్యూబ్ ఛానల్‌లో పుతిన్ అవినీతిని ఎండగట్టారు. వేలాదిగా రష్యన్లు ఆయన విడియోలుచూసి వీధుల్లోకి వచ్చి నిరసనప్రదర్శనలు చేసారు. రష్యాలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలపై కఠిన చట్టాలున్నప్పటికీ ప్రజలు వీధుల్లోకి వచ్చారు. జర్మనీనుంచి రష్యాకు వచ్చిన వెంటనే రష్యా దర్యాప్తు అధికారులు 2021 తొలినాళ్లలోనే అరెస్టుచేసారు. జర్మనీలోనే నవాల్నిపై నోవిచోక్ అనే ప్రమాదకర రసాయనంతో ఆయనపై దాడిచేసారు. ఆయనపై నమోదయిన కేసులను విచారించిన రష్యా కోర్టులు ఆయనకు 19 ఏళ్ల జైలుశిక్షణు వేసాయి. గత ఏడాది చివరిలోనే నవాల్నిని రష్యాకు ఉత్తర ప్రాంత సైబీరియాలోని ఆర్కిటిక్‌ప్రిజన్‌కాలనీకి అంటే కఠినమైన జైలుకు తరలించారు. నవాల్ని టెలిగ్రామ్ ఛానల్‌లో నవాల్ని మృతికి ఘననివాళులు అర్పించారు. ప్రేమికులరోజునే నవాల్ని తన భార్యకు నివాళులర్పిస్తూ పోస్టుచేసినట్లు ఆయన బృందం వెల్లడించింది. ప్రతిపక్షనేతగా ప్రజల్లో విస్తృత ప్రాచుర్యం పొందిన నవాల్నిని 74వ ఏటవరకూ జైలులోనే ఉంచేవిధంగా పుతిన్ ప్రభుత్వం కేసులునమోదుచేసి ఆయన్ను జైలుకు పంపించింది. 19 ఏళ్ల జైలుశిక్షకు అదనంగా మరో ఐదు తీర్పులతో మొత్తం 12 ఏళ్ల జైలు శిక్షను జోడించారు. నవాల్నిపై పుతిన్ ప్రభుత్వం అనుసరిస్తున్న దమననీతిపై పాశ్చాత్యదేశాలు ఇప్పటికీ విమర్శిస్తూనే ఉన్నాయి. 2021నుంచి నవాల్ని జైలులోనే ఉన్నారు. అంతకుముందు ఆయనకు జర్మనీనుంచి మాస్కోకు వస్తుండగా విమానంలోనే విషప్రయోగం జరిగిందన్న ఆరోపణలున్నాయి. రష్యా ఆసుపత్రినుంచి బెర్లిన్‌కు చికిత్స కోసం ఆయన్ను తరలించారు. ఐదునెలల తర్వాత రష్యాకువచ్చిన వెంటనే నవాల్నిని మళ్లీ అరెస్టుచేసారు. రెండున్నరేళ్లపాటు జైలులో ఉంచారు. ఇలా జైలుశిక్షను పొడిగిస్తూనే ఉన్న తరుణంలో గత ఏడాది డిసెంబరునుంచి ఆయన జైలులో కనిపించడంలేదన్న వార్తలు కూడా భగ్గుమన్నాయి. ఆ తర్వాత కొన్నిరోజులకు పోలార్ తోడేలు అన్న పేరున్న ఆర్కిటిక్ జైలుకు నవాల్నిని తరలించారు. జైలులో ఉండగానే నవాల్ని కన్నుమూసారు.




## నేవీ నిఘా విమానాల కొనుగోలు!

### రూ.29 వేల కోట్ల డీల్‌కు రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** భారత నావికా దళానికి తొమ్మిది సముద్ర నిఘా విమానాలు, కోస్ట్‌గార్డ్‌కు ఆరు గస్తీ విమానాలను కొనుగోలు చేసేందుకు రక్షణ మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. మేడ్ ఇన్ ఇండియా ప్రాజెక్టు కింద దేశంలో 15 మారిటైమ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను తయారు చేయనున్నారు. వీటితో పాటు సి295 రవాణా విమానాలను సైతం తయారు చేయనున్నారు. ఈ డీల్ విలువ మొత్తం రూ.29 వేల కోట్లు. రక్షణ మంత్రిత్వ శాఖ కాన్పూర్‌కు చెందిన కంపెనీతో రూ.1752. 13 కోట్లతో ఒప్పందం చేసుకున్నది. ఈ డీల్ కింద 12.7 ఎంఎం రిమోట్ కంట్రోల్డ్ గన్స్ 463 కొనుగోలు చేయనున్నది. ఈ గన్స్‌ను నేవీతో పాటు కోస్ట్‌గార్డ్ సిబ్బందికి అందించనున్నారు. ఈ ఒప్పందాలు భారతదేశ సముద్రశక్తిని పెంచడంతో పాటు స్వావలంబన భారత్‌కు ప్రోత్సాహం అందిస్తాయని రక్షణశాఖ మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఎయిర్‌బస్ సంయుక్తంగా విమానాలను తయారు చేయనున్నారు. వీటిలో అత్యాధునిక రాడార్, సెన్సార్లు అమరుస్తారు. హిందు మహాసముద్రంలో పట్టు సాధించేందుకు చైనా ప్రయత్నిస్తున్నది. అదే సమయంలో అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాలపై దాడులు పెరుగుతున్నాయి. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత నావికాదళం సామర్థ్యం నిరంతరం పెంచుకుంటున్నది. భారత వైమానిక దళం ప్రకారం, 16 విమానాలను స్పెయిన్‌లో తయారు చేస్తారు. మిగతా 40విమానాలను గుజరాత్‌లోని వడోదరలో టాటా కంపెనీ తయారు చేయనున్నది.

# భారత్ సైన్యానికి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ

## చైనా దూకుడుకు చెక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైన్యంలలో భారత్ సైన్యం కూడా ఒకటి. దేశాన్ని రక్షించడం కోసం ఎలాంటి సమయాల్లోనైనా ఎలాంటి యుద్ధానికైనా ముందుంటారు. ఇక సైన్యం అలా సిద్ధంగా ఉండటానికి వారికి కఠోర శిక్షణ ఇస్తారు. ఈ క్రమంలోనే 2020లో చైనాతో గల్వాన్ లోయ లో జరిగిన ఘర్షణ తర్వాత కేంద్ర ప్రభుత్వం.. భారత సైనికుల శిక్షణలో కీలక మార్పులు చేసింది. ఆ ఘటన తర్వాత సైన్యానికి మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇప్పించి.. వారిని రాటుదేలుస్తోంది. ఆయుధాలు వాడనిసమయంలో కూడా ప్రత్యర్థిని మట్టికరిపించి..దేశాన్ని రక్షించేందుకు సైన్యాన్ని తయారు చేస్తున్నారు. ఇండియన్ ఆర్మీలోని ఆయా రెజిమెంట్ల సైనికులకు రోజువారీ ఫిట్‌నెస్ శిక్షణతోపాటు.. వివిధ మార్షల్ ఆర్ట్స్‌ను కూడా నేర్పిస్తున్నట్లు సైనిక వర్గాలు చెప్పినట్లు నేషనల్ మీడియాలో ఒక కథనాన్ని ప్రచురించింది. పంజాబ్ రెజిమెంట్‌లోని సైనికులకు ఘాతక్.. గూర్ఖా రెజిమెంట్‌కు కుక్రీ డ్యాన్స్.. మద్రాస్ రెజిమెం ట్‌కు కలిరిపయట్టు వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే పంజాబ్ రెజిమెంట్ సైనికులను అరుణాచల్‌ప్రదేశ్‌లోని కిబితు ప్రాంతంలో ఉన్నతాధికారులు మోహరించారు. ఆ రెజిమెం ట్‌కు చెందిన సైనికులు ఇటీవలే జర్నలిస్టుల ముందు మార్షల్ ఆర్ట్స్ ను ప్రదర్శించడంతో బయటపడింది.



ఇక పంజాబ్ రెజిమెంట్ యూనిట్‌కు చెందిన మేజర్ కార్తికేయ జైస్వాల్ ఈ మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ గురించి మీడియాతో మాట్లాడారు. స్థానికంగా విధులు నిర్వర్తించే భూభాగం, ఆ ప్రాంతాలతోపాటు సైనికులు సరిహద్దుల్లో గస్తీ కాసే సమయంలో ఎదురయ్యే సవాళ్లు భిన్నంగా ఉంటాయని పేర్కొన్నారు. వేగంగా ప్రవహించే నదులు, ముళ్లు,వర్షాలు, ఎప్పటికప్పుడు త్వరంగా మారిపోయే వాతావరణం, ఎత్తయిన శిఖరాలు సరిహద్దుల్లో ఉంటాయని తెలిపారు. అందు కోసం సైనికులకు రోజువారీ శిక్షణ అవసరమని వెల్లడించారు. అందులో మార్షల్స్ ఆర్ట్స్ కూడా భాగమని వివరించారు. ఇక మేజర్ కార్తికేయ జైస్వాల్ చెప్పిన విషయాన్నే పంజాబ్ రెజిమెంట్ యూనిట్ కమాండింగ్ అధికారి కర్నల్ ప్రిన్స్ రోహిత్ కూడా వెల్లడించారు.

చైనా సైనికులతో భారత్ సైనికులు 2020జూన్‌లో గల్వాన్ లోయ ల్ ఘర్షణ పడిన తర్వాత ఇండియన్ ఆర్మీ ఈ మార్షల్‌ఆర్ట్స్‌ను మిలటరీ ట్రైనింగ్‌లో ప్రవేశపె ట్టింది. ఉధంపూర్‌లోని నార్తన్ కమాండ్.. ఇజ్రాయెల్‌కు చెందిన క్రావ్ మాగా అనే మార్షల్ ఆర్ట్స్‌ను ట్రైనింగ్‌లో భాంగం చేశారు. ఈ మేరకు ఆయా యూనిట్లకు నార్తర్న్ కమాండ్ లేఖలు రాసింది. ఈ నేపథ్యంలోనే ఆయా యూనిట్లు తమకు అవసరమైన మార్షల్ ఆర్ట్స్‌ను ఎంచుకు న్నాయని సైనిక అధికారి ఒకరు వెల్లడించారు. భారత సైనికులకు ప్రస్తుతం నేర్పించిన మార్షల్స్ ఆర్ట్స్ కారణంగా ఇప్పుడు సరిహద్దుల వెంట ఘర్షణలు జరిగినా ఎం ఆందోళన చెందాల్సిన అవస రం లేదని పేర్కొన్నారు.

# కార్టొశాట్-2 ఉపగ్రహం తీసి పంపించిన భూమి చిత్రాలు



కార్టొశాట్-2 తీసి పంపించిన భారత భూభాగం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గతంలో ప్రయోగించిన కార్టొశాట్-2 ఉపగ్రహం హై రిజల్యూషన్ ఇమేజింగ్‌తో భూమి చిత్రాలను తీసి శాస్త్రవేత్తలకు పంపించింది. అత్యంత శక్తివంతమైన ఈ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం ఈ నెల 14న ఇస్రో శాస్త్రవేత్తలకు విలువైన సమాచారం అందించినట్లు శుక్రవారం ప్రకటించారు. భూమికి 635 కిలోమీటర్లు-380 కిలోమీటర్ల మధ్య దూరంలో పరిభ్రమిస్తున్న కార్టొశాట్-2 ఉపగ్రహం అక్కడి నుంచే మన దేశంలోని భూభాగాన్ని నిశితంగా పరిశీలించి ఫొటోల ద్వారా సమాచారం అందించింది. ఈ ఫొటోలను ఇస్రో తన ఎక్స్ ఖాతాలో ప్రచురించింది.

# ఏడుగురు కేంద్ర మంత్రుల్ని తిరిగి రాజ్యసభకు పంపని బిజెపి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దేశంలోని 15 రాష్ట్రాల్లో ఉన్న 56 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు ఈ నెలలో జరగనున్నాయి. ఈ నెల 27న జరిగే ఈ ఎన్నికల్లో అధికార, విపక్ష పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాజ్యసభ ఎన్నికల విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలు చర్చనీయాంశమవుతున్నాయి. ఇదే క్రమంలో ఇప్పటికే రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఏడుగురు కేంద్రమంత్రుల్ని మరోసారి బిజెపి నామినేట్ చేయకపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా, విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్, జూనియర్ ఐటి మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్, మత్స్య మంత్రి పురుషోత్తమ్ రూపాల, మైక్రో, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రి నారాయణ్ రాణే, జూనియర్ విదేశాంగ మంత్రి వి.మురళీధరన్‌లకు ఈసారి బిజెపి రాజ్యసభ టికెట్లు నిరాకరించింది. అయితే మరికొన్ని రోజుల్లో లోక్‌సభ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో కేంద్రమంత్రులుగా ఉన్న వీరిని కాదని ఇతరులను బిజెపి రాజ్యసభకు పంపుతోంది. అదే సమయంలో వీరిని లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దింపబోతోంది. ఈసారి అయోధ్య రామమందిరం నిర్మాణం పూర్తికావడంతో దేశ వ్యాప్తంగా బిజెపి గాలి బలంగా ఉంటుందన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో వీరిని లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దింపితే సునాయాసంగా గెలిచి వస్తారని బిజెపి లెక్కలేస్తోంది. దీంతో వీరికి బదులుగా ఇతరుల్ని రాజ్యసభకు పంపుతోంది.

# ఎయిర్‌పోర్టులో వీల్‌చైర్ లేక.. నడుచుకుంటూ వెళ్లి వృద్ధుడి మృతి

**ముంబై, ఫిబ్రవరి 16:** మహారాష్ట్రలోని ముంబై ఎయిర్‌పోర్టులో విషాదకర ఘటన చోటు చేసుకుంది. చక్రాల కుర్చీ అందుబాటులో లేకపోవడంతో 80యేళ్ల వృద్ధుడు ప్రాణాలు కోల్పోయారు. విమానం నుంచి ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్దకు నడుచుకుంటూ వెళ్లి అక్కడే కుప్పకూలి చనిపోయాడు. ఫిబ్రవరి 12న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అమెరికాలోని భారత సంతతికి చెందిన వృద్ధుడు గత సోమవారం తన భార్యతో కలిసి ఎయిరిండియా విమానంలో న్యూయర్క్ నుంచి ముంబై చేరుకున్నారు. టిక్కెట్ కొనుగోలు సమయంలోనే వీరిద్దరూ వీల్‌ఛైర్ ప్రయాణికులుగా బుక్ చేసుకున్నారు. ఎయిర్‌పోర్టులో సరిపడా చక్రాల కుర్చీలు అందుబాటులో లేకపోవడంతో వీరికి ఒకటే ఇచ్చారు. అందులో తన భార్యను కూర్చోబెట్టిన అతడు, ఆమె వెంట నడుచుకుంటూ వెళ్లాడు. విమానం దిగిన ప్రాంతం నుంచి దాదాపు 1.5 కిలోమీటర్లు నడిచిన అతడు ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్దకు రాగానే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఎయిర్‌పోర్టు సిబ్బంది వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయినట్లు ధ్రువీకరించారు. ఘటనపై ఎయిరిండియా దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 'ఇది దురదృష్టకర ఘటన. ఆ రోజు వీల్‌ఛైర్‌లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. చక్రాల కుర్చీని ఏర్పాటు చేసే వరకు ఎదురుచూడాలని మేం ఆ ప్రయాణికుడికి చెప్పాం. కానీ ఆయన తన భార్య వెంటే నడుచుకుంటూ వెళ్తానని చెప్పారు. మృతుడి కుటుంబంతో మేం సంప్రదింపులు జరుపుతున్నాం. వారికి అవసరమైన సాయం అందిస్తాం' అని ఎయిరిండియా తన ప్రకటనలో వెల్లడించింది.

ఘటనపై ముంబై ఎయిర్‌పోర్టు ప్రతినిధులు స్పందించలేదు. న్యూయార్క్ నుంచి ముంబై చేరుకున్న ఆ విమానంలో 32 మంది వీల్‌ఛైర్ కోసం బుక్ చేసుకున్నట్లు ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. గ్రౌండ్ సిబ్బంది వద్ద కేవలం 15 మాత్రమే అందుబాటులో ఉన్నా యని పేర్కొన్నాయి.

## అయోధ్య రామాలయం ప్రతిరోజు గంటసేపు మూసివేత!



**అయోధ్య, ఫిబ్రవరి 16:** అయోధ్యలో రామాలయాన్ని ఈ శుక్రవారం నుంచి ప్రతిరోజు ఒక గంట సేపు మూసి ఉంచనున్నారు. మధ్యాహ్నం వేళ ఆలయాన్ని మూసివేయనున్నారు. ఆ ఆలయ ప్రధాన పూజారి ఈ విషయాన్ని తెలిపారు. జనవరి 22వ తేదీన ఆలయాన్ని ఓపెన్ చేసిన విషయం తెలిసిందే. అయితే భారీ సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో ఇప్పటి వరకు ఆలయాన్ని మధ్యాహ్నం మూసివేయలేదు. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆలయాన్ని తెరిచి ఉంచుతారు. తెల్లవారుఝామున 4 గంటలకే బాలరాముడికి పూజలు చేస్తారు. కానీ రెండు గంటలు విరామం తీసుకుని ఆరు గంటల నుంచి దర్శనానికి అవకాశం కల్పిస్తారు. రామ్‌లల్లా అయిదేళ్ల బాలుడు అని అన్ని గంటలపాటు విశ్రాంతి తీసుకోకుండా ఆ చిన్నారి ఉండలేరని, రామ్‌లల్లాకు విశ్రాంతి అవసరమని, మధ్యాహ్నం 12.30 నిమిషాల నుంచి 1.30 వరకు ఆలయాన్ని మూసివేయాలని ట్రస్ట్ నిర్ణయించినట్లు ఆచార్య సత్యేంద్ర దాస్ తెలిపారు. రామాలయాన్ని తెరవడానికి ముందు టెంటులో ఉన్న సమయంలో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు దర్శనం ఉండేది. దాంట్లో మధ్యాహ్నం 1.30 నుంచి 3.30 వరకు బ్రేక్ తీసుకునేవారు.

# ఆస్పత్రిలో చేరిన ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీవాద్రా ఆస్పత్రిలో చేరారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేరానని, అందువల్ల శుక్రవారం భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొనలేనంటూ ట్వీట్ చేశారు. కాగా, ప్రియాంక గాంధీ సోదరుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్‌యాత్ర శుక్రవారం సాయంత్రం బీహార్ రాష్ట్రం నుంచి ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశించనుంది. న్యాయ్ యాత్ర యుపిలోకి ప్రవేశించిన తర్వాత చందౌలీలో తన సోదరుడితో ప్రియాంకగాంధీ చేరాల్సి ఉంది. అయితే అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేరడంవల్ల ఇవాళ యాత్రలో పాల్గొనలేనంటూ వెల్లడించారు. 'భారత్ జోడో న్యాయ్ యాత్ర ఉత్తరప్రదశ్‌కు చేరుకోవడానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురు చూశాను. కానీ అనారోగ్యం కారణంగా ఈరోజే నేను ఆస్పత్రిలో చేరాల్సి వచ్చింది. ఆరోగ్యం కుదు టపడగానే యాత్రలో చేరతాను' అంటూ ట్వీట్ చేశారు. యాత్ర యుపిలో ప్రవేశిస్తున్న సందర్భంగా తన సోదరుడు రాహుల్‌గాంధీ, ఇతర కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల స్తంభన! ఐటి ట్రిబ్యునల్‌లో అప్పీలుతో మళ్లీ పునరుద్ధరణ

## ఇదంతా ఎన్డీయే కుటక్రోణమేనన్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దేశంలో సార్వత్రిక ఎన్నికల హడావుడి నడుస్తోన్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. తమ పార్టీ బ్యాంకు ఖాతాలు స్తంభించాయని శుక్రవారం ప్రకటించింది. వాటిలో యూత్ కాంగ్రెస్ ఖాతాలు కూడా ఉన్నాయని తెలిపింది. ఆదాయపు పన్నుశాఖ అధికారులు తమ ఖాతాలను స్తంభింపచేసారని ప్రకటించిన వెనువెంటనే కొద్దిసేపటికే మళ్లీ ఖాతాలను పునరుద్ధరించారు. 'ఇది ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతం కలిగించే దెబ్బ' అని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అజయ్ మాకెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాతాలను ఆదాయపన్ను శాఖ స్తంభింపచేసిందని చెప్పారు. 'ఖాతాల స్తంభనపై ఆదాయపు పన్నుశాఖ ఢిల్లీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో అప్పీలుచేయడంతో ఖాతాలపై స్తంభనను తొలగించారని డిపిసిసి అధ్యక్షుడు అజయ్‌మాకెన్ చెప్పారు. విద్యుత్ బిల్లులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి ప్రస్తుతం మా చేతిలో ఒక్క రూపాయి కూడా లేదు. న్యాయ యాత్రతో పాటు పార్టీకి చెందిన రాజకీయ కార్యకలాపాలపై ఈ నిర్ణయం ప్రభావం చూపనుంది. మేం జారీచేసిన చెక్కులను బ్యాంకులు అంగీకరించడం లేదని మాకు సమాచారం అందించింది.కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్‌అయ్యాయి. క్రౌడ్ ఫండింగ్ ద్వారా వచ్చిన డబ్బు నిలిచిపోయింది' అని మాకెన్ తెలిపారు.



## ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం..11 మంది సజీవ దహనం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16:** దేశ రాజధాని ప్రాంతంలో ఘోరం జరిగింది. అలీపూర్ పెయింట్ ఫ్యాక్టరీలో పేలుడు సంభవించిన మంటలు చెలరేగగా పదకొండు మంది మృతిచెందారు.మంటలు అదుపులోకి వచ్చినప్పటికీ మరికొందరి ఆచూకీ లేకపోవడంతో మృతులసంఖ్య ఇంకా పెరగవచ్చని భావిస్తున్నారు.అలీపూర్ దయాల్‌పూర్ మార్కెట్‌లో ఓపెయింట్ ఫ్యాక్టరీలో మంటలు చెలరేగగా అవి చుట్టు పక్కల ఇళ్లు, దుకాణాలకు సైతం వేగంగా వ్యాపించాయి.సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం అక్కడికి చేరుకని గాయపడినవారిని ఆస్పత్రికి తరలించారు.సమాచారం 5గం.లకు సమాచారాం చేరగా అక్కడికి చేరుకుని 9గం.లలోపు మంటలు అదుపులోకి వచ్చాయి.22 ఫైరింజన్లలో అతికష్టం మీదే అదుపులోకి వచ్చాయని గాయపడినవారిని ఆసుపత్రికి తరలించారన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

## మణిపూర్‌లో మళ్లీ హింస: ఇద్దరు మృతి

**ఇంఫాల్, ఫిబ్రవరి 16:** మణిపూర్‌లో మరోసారి హింసాత్మక పరిస్థితులు నెలకొన్నాయి. కుకీ, జో తెగలు అధికంగా ఉండే చురచంద్‌పూర్ జిల్లాలో గురువారం అర్ధరాత్రి వందలాది మంది పోలీస్ సూపరిండెంట్ కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. దీంతో ఇద్దరు మృతి చెందగా, 25 మందికిపైగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 14న చురచంద్‌పూర్ జిల్లాకు చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సియామ్‌లాల్‌పాల్ రాష్ట్రంలో అల్లర్లకు పాల్పడుతున్న సాయుధ వ్యక్తులతో సెల్ఫీ దిగిన విడియో సోషల్ మీడియాలో వైరలైంది. దీంతో జిల్లా ఎస్పీ శివానంద్ ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో హెడ్ కానిస్టేబుల్‌ను అన్యాయంగా సస్పెండ్ చేశారని ఆరోపించారు. తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్‌తో సుమారు 400 మందితో కూడిన సాయుధ గుంపు ఎస్పీ కార్యాలయంపై దాడికి పాల్పడింది. ఆఫీస్‌లోకి చొరబడి ఆస్తులను ధ్వంసం చేశారు. అంతేకాకుండా రాళ్లతో విరుచుకుపడ్డారు. ఈ దాడికి ప్రతిస్పందనగా భద్రతా బలగాలు ఆందోళన కారులపైకి టియర్ గ్యాస్ షెల్స్‌ను ప్రయోగించారు. ఈ క్రమంలోనే ఇద్దరు మరణించగా, 25 మందికిపైగా గాయపడ్డట్టు పోలీసులు తెలిపారు. కాగా చురచంద్‌పూర్ కుకీ-జో తెగల ఆధిపత్యం ఉన్న జిల్లా. గతేడాది ప్రారంభమైన జాతి ఘర్షణల వల్ల ఎక్కువగా ప్రభావితమైన ప్రాంతం ఇదే కావడం విశేషం.

## చినగంట్యాడలో వికసిత భారత్ సంకల్పయాత్ర



గాజువాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

చినగంట్యాడ కూడలిలో జీవీఎంసి ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్పయాత్ర సభ శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎన్.ఎఫ్.డిబి సభ్యులు సిరసపల్లి నూకరాజు, గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ ప్రధాని మోదీ తొమ్మిదిన్నర యేళ్లలో పేదల కోసం పియం స్వనిధి, ముద్ర యోజన, పిఎం విశ్వకర్మ, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల యోజన, ఆవాస్ యోజన వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని ప్రజలు వాటిని ఉపయోగించుకొని ఆర్థికంగా స్థిరపడాలని అన్నారు. రోడ్లు, రైల్వే, పోర్టులు, విమానయాన రంగాలను అభివృద్ధి చేశారని అన్నారు. నరసింగరావు మాట్లాడుతూ పిఎం విశ్వకర్మ పథకం ద్వారా అర్హత వున్న ప్రతి ఒక్కరికీ ఉచితం కుట్టు శిక్షణ మూడు వేల ఐదు వందల రూపాయలు నగదు, పదిహేను వేల రూపాయల విలువ గల కుట్టు మిషను ఉచితంగా ఇస్తామని చెప్పారు. గాజువాక పంతులు మేడ వద్ద వున్న తమ కార్యాలయంలో పేర్లు ఉచితంగా నమోదు చేస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు, కుటుంబ సభ్యుల అందరి ఆదార్ కార్డులు,బ్యాంక్ బుక్కు కాపీలు, పోటోలు అప్లికేషన్ నింపడానికి అవసరమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సిరసపల్లి సత్యనారాయణ, వి.రోహిణి, బొండా యల్లాజీరావు, శశిధరన్ పిల్లై, జివిఎంసి అధికారులు సూర్యనారాయణ, మెడికల్ ఆఫీషర్ నాగఅప్పారావు, రంజిత్, పోస్టల్ ఆఫీషర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ బాబు ఎన్నికల శంఖారావసభను విజయవంతం చేయండి: పార్టీ శ్రేణులకు పల్లా పిలుపు



గాజువాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్నికల శంఖారావసభలు చూసి వైసిపి నాయకులు గుండెల్లో ప్రకంపన మొదలెయ్యని గాజువాక నియోజవర్గం మాజీ శాసనసభ్యులు విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలతో 19 వ తేదీన పాత గాజువాక లంక గ్రౌండ్స్‌లో జరగబోవు ఎన్నికల శంఖారావం సభ ఏర్పాటు పై చర్చించారు. జాతీయ పార్టీ ఇచ్చిన ఆదేశాలు మేరకు పూర్తిస్థాయిలో జన సమీకరణ జరపాలని. 4 సంవత్సరాల 11 నెలల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో నవ్యాంధ్ర నవ్వులు పాలు అయిందని అన్నారు. 19 గాజువాక నియోజకవర్గం లోకేష్ బాబు పర్యటనను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు పాత్ర ఉండేలా దశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో గాజువాక తెదేపా సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శన అడ్డుకోవడం హేయమైన చర్య

గాజువాక, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త



వైకాపా నాయకులు రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శన అడ్డుకోవడం హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. శుక్రవారం రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శనను అడ్డుకోవడంపై స్పందిస్తూ గతంలో టిడిపి జనసేన ను చూసి భయపడిన వైఎస్ఆర్సిపి నాయకులు ఇప్పుడు ఎవరో సమాజం పట్ల ఉన్న బాధ్యతతో తీసిన ఈ సినిమాను అడ్డుకోవడం వాళ్ల పిరికితనాన్ని తెలియజేయడంగా భావిస్తున్నామని అన్నారు. రైతులు కష్టనష్టాలను చూపించడంలో భాగంగా ఈ సినిమాను రూపొందించారు. రాష్ట్రంలో మూడు రాజధానులు చేస్తానంటూ గత ఐదు సంవత్సరాల నుంచి ఇప్పటివరకు రాజధాని లేని రాష్ట్రంగా చేసి ఇంటికి పరిమితమైన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు నాలుగో రాజధాని హైదరాబాద్ చేస్తానంటూ కల్లబొల్లి మాటలు చెప్పుకుంటూ పొంతనలేని హామీలు గుప్పిస్తూ ప్రజలను మభ్యపెట్టే దిశలో ప్రయత్నాలు చేస్తున్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు.

## ప్రశాంతంగా ముగిసిన దేశ వ్యాప్త సమ్మె

### గాజువాకలో మహా కార్మిక ప్రదర్శన



గాజువాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కార్మిక వర్గం ఆధ్వర్యంలో శుక్రవారం గాజువాకలో నిర్వహించిన దేశ వ్యాప్త సమ్మె విజయవంతంగా ముగిసింది. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ పాత గాజువాక జనక్షన్ నుండి కొత్త గాజువాక జరక్షన్ వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించిన ర్యాలీ విజయవంతంగా చేపట్టారు. జోన్ కార్యదర్శి వి.నూకేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఐటియు నాయకులు సి.హెచ్. నర్సింగరావు, జిల్లా సిపిఐ (ఎం) పార్టీ జిల్లా నాయకులు ఎం.జగ్గు నాయుడు, ఎం.రాంబాబు, కే ఎం.శ్రీను, బద్నా నాయకులు కే.సంతోష్, జివిఎంసి మున్సిపల్ నాయకులు, గొలగాని అప్పారావు, పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్త కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ విధానం రద్దుచేసి, ఉద్యోగ కార్మికుల్ని పర్మినెంట్ చెయ్యాలని, కాలపరిమితి ముగిసిన అన్ని షెడ్యూల్ ఎంప్లాయి మెంట్లు కనీస వేతనాల జీవోలను వెంటనే గెజిట్ చేసి అమలు చెయ్యాలని, కనీస పెన్షన్ రూ.10వేలకు పెంచాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత పథకాన్ని ప్రవేశ పెట్టాలని, అన్ని రకాల ఆహార వస్తువులపై జిఎస్టిని ఉపసంహరించాలని, కేంద్ర స్కీంలకు బడ్జెట్ తగ్గించొద్దు అని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వేతనాలు పెంచాలని, అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకం, ప్రైవేటుకరణ చెయ్యడం ఆపాలని, తదితర డిమాండ్లతో మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలపై చేస్తున్న తీరును ఎండగట్టాలని, పెద్ద ఎత్తున కార్మిక వర్గం చైతన్యం చేసి రాష్ట్ర దేశ ప్రజలను మేల్కొల్పాలని ఈ సమ్మె ఉద్దేశం అని అన్నారు. ఈ సమావేశంలో కే.కిరీటం, కొవిరి అప్పలరాజు, నమ్మి రమణ, గొల్ల రాము, డి.రవణ, మీనాక్షి, గణేష్, నాగరాజు, క్లీన్ ఎన్విరాన్ మెంట్ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

## 87వ వార్డులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాగిరెడ్డి శంకుస్థాపన

గాజువాక, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో కణితి కాళింగ కాలనీలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శంకుస్థాపన చేశారు. మహాత్మ గాంధీ విగ్రహం వద్ద గ్రంథాలయం నిర్మాణానికి, కణితి కాళింగ వీధిలో ఓపెన్ జిమ్, వడ్లపూడి ప్రధాన కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.2.34 కోట్లతో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 87వ వార్డు నాయకులు ప్రగడ వేణుబాబు, ప్రగడ శంకరరావు, దుగ్గపు దానప్పలు, ముద్దపు దామోదర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### ఏఐటియూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్య ఆంజనేయ

గాజువాక, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మెలో భాగంగా పారిశ్రామిక ప్రాంతంలో విశాఖ హెచ్‌పిసిఎల్ గేటు వద్ద అఖిలపక్ష యూనియన్ నాయకులు సిపిఐ పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్య ఆంజనేయ టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు నక్క లక్ష్మణరావు, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం అలాగే సిపిఎం ఎం.జగ్గునాయుడు ఒప్పంద కార్మికులతో కలిసి శుక్రవారం నిరసన తెలిపారు. కాంద్రేగుల సత్యాంజనేయ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి. ఒప్పంద కార్మికులకు పనిలో భద్రత కనీస వేతనాలు ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం గాలికి వదిలేసింది. కార్మికుల చట్టం సాధించేవరకు యూనియన్ నాయకులు కార్మికులంతా ఏకతాటిపై కొచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం హెచ్‌పిసిఎల్, ఐఓసి ,కోరమండల్, షిప్ యార్డ్, డాక్‌యార్డ్ గేట్లు వద్ద నిరసన చేశారు. ఈ నిరసనలో యూనియన్ నాయకులు గుడాల రాంబాబు టీ కామేశ్వరరావు దేవర అప్పలరాజు పైడ్రాజు కుమార్ వేలాది సంఖ్యలో ఒప్పంద కార్మికులు పాల్గొన్నారు.

## వైభవంగా మళ్ల వారి దేవతమ్మ పండుగ

మునగపాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మండలంలోని నాగులాపల్లి గ్రామంలో ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే మళ్ల కుటుంబీకుల దేవతమ్మ పండుగ శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవతమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో మేళతాళాలు, సేవ గరిడీలు, కేరళ డప్పు వాయిద్యాలు, కోలాటాలు వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలతో దేవతమ్మ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు భారీ అన్నసమారాధన నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి దేవతమ్మను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఫలితం పదింతలొచ్చేలా!

### పెదబోదుగల్లం హైస్కూలు ఉపాధ్యాయులపై ప్రశంసల వర్షం



నక్కపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ప్రతీ స్టూడెంట్‌పై వ్యక్తిగత శ్రద్ధ, ఎప్పటికప్పుడు తల్లిదండ్రులతో పిల్లల ప్రగతిపై సమావేశం, గత కొంత కాలంగా ఉపాధ్యాయులు, దాతల ఆర్థిక సహకారంతో రాత్రి వేళ ఎనిమిది గంటలవరకూ ప్రతీరోజు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో అదనపుతరగతులు నిర్వహణ. ఇవన్నీ ఏదో కార్పోరేట్ స్కూల్‌లో అనుకుంటే తప్పులో కాలేసినట్లే. జగనన్న ప్రభుత్వంలో జిల్లా విద్యాశాఖ ప్రభుత్వ స్కూల్‌లలో సైతం వీటిని అమలుచేసి విద్యాభివృద్ధికి ఒక అడుగు ముందుకు వేసింది. రాత్రివేళ స్థానిక మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో రాత్రి వేళ నిర్వహిస్తున్న అదనపుతరగతులకు అటు తల్లిదండ్రులు నుండి ఇటు విద్యార్థులు వరకు విశేష స్పందన కనబడుతోంది. నక్కపల్లి మండలం పెదబోదుగల్లం హైస్కూలులో ఈ ఏడాది శతశాతం ఉత్తీర్ణత సాధించేలా పక్కా ప్రణాళికలతో రాత్రివేళల్లో ఉపాధ్యాయులు అదనపు తరగతులను నిర్వహించి విద్యార్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసి మెరికల్లా తీర్చిదిద్దుతున్నారు. ప్రతిభగలిగిన విద్యార్థులతో పాటు వెనుకబడిన విద్యార్థులను సబ్జెక్ట్‌ల వారీగా వారి స్థాయిని బట్టి తగిన శిక్షణ ఇస్తున్నారు. ఉదయం ఎనిమిది గంటల నుండి రాత్రి ఎనిమిది గంటలవరకు ఈ తరగతులను నిర్వహిస్తూ పదింతల ఫలితాలు కోసం ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. గత కొంతకాలంగా పదిలో మంచి ఫలితాలు రావాలనే ఉద్దేశ్యంతో తరగతి గదులకే పరిమితం కాకుండా రాత్రి పదిగంటలకు ఫోన్ చేసి చదువుతున్నారా? లేదా? అని ఫోన్ ద్వారా ఆరా తీస్తున్నారు. పేరెంట్స్ సమావేశాలను నిర్వహించి తల్లిదండ్రులకు వారి భాధ్యత కూడా తెలియజేస్తున్నారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా వారాంతపు పరీక్షలు నిర్వహించి వారు సాధించిన ప్రగతితో పాటు వెనుకబడిన విద్యార్థులకు తీసుకుంటున్న చర్యలను తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు వివరిస్తున్నారు.

### రాత్రి వేళ రుచికరమైన అల్పాహారం....

ప్రతీరోజూ రాత్రి వేళ నిర్వహించే అదనపుతరగతులలో ఉపాధ్యాయులు, దాతల, గ్రామపెద్దల ఆర్థిక సహకారంతో రోజుకొక విధమైన రుచికరమైన అల్పాహారాన్ని విద్యార్థులకు అందిస్తున్నారు. ఉపాధ్యాయుల కృషిని గ్రామపెద్దలు సర్పంచ్ ఫాతిమున్నీషా బేగంతో పాటు పలువురు తల్లిదండ్రులు ప్రశంసల వర్షం కురిపించారు. పాఠశాలలో హెచ్.ఎం. ఉపాధ్యాయులు అన్న బేధం లేకుండా పబ్లిక్ పరీక్షలు పూర్తయ్యేవరకు రాత్రి వేళల్లో కూడా కృషిచేసి మెరుగైన ఫలితాలను సాధించడానికి ఉపాధ్యాయులు కంకణం కట్టుకున్నారు. విద్యార్థులలో ఆత్మస్థైర్యం, పట్టుదల, పెరిగేలా కృషి చేస్తున్నారు. డీసీఈబీ స్టడీమెటీరియల్‌లో అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు.

### ఇప్పటికే అన్ని పాఠశాలల్లో సిలబస్ పూర్తి...



ఈ ఏడాది మండలంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల నుండి తెలుగు మాధ్యమంలో 470, ఇంగ్లీషు మాధ్యమంలో 503 వెరసి మొత్తం 973 మంది పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో సిలబస్ పూర్తిచేసి రివిజన్ చేస్తున్నారు. విద్యార్థులను వారి స్థాయికను గుణంగా బోధనచేస్తున్నారు. అన్ని పాఠశాలల్లో ఉదయం సాయంత్రం అదనపు తరగతులను నిర్వహించి సందేహాలను నివృత్తి చేస్తున్నారు. కొంతమంది ఉపాధ్యాయులు రాత్రి తరగతులను నిర్వహిస్తున్నారు. మండలంలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం.

**-కె.నరేష్, మండల విద్యాశాఖాధికారి, నక్కపల్లి**



### ప్రశ్నలు సులభంగా రాసేలా అవగాహన కల్పిస్తున్నాం...



విద్యార్థులను ఎ.బి.సి.డి గ్రూప్‌లుగా స్థాయిలను బట్టి విభజించాం. చదువులో వెనుకబడిన వారికి 1 లేదా 2 మార్కుల ప్రశ్నలు సులభంగా రాసేలా అవగాహన కల్పిస్తున్నాం. పరిచిత అపరిచిత గద్యాలపై ప్రశ్నలకు జవాబులు స్వంతంగా వ్రాసేలా తర్ఫీదు నిస్తున్నాం. వీరితోపాటు ప్రతిభగల విద్యార్థులను అన్ని అంశాలపై శిక్షణ ఇస్తున్నాం. రివిజన్ నిర్వహిస్తున్నాం.

**-ఎన్.వి.ఎస్.ఆచార్యులు, తెలుగు ఉపాధ్యాయుడు, పెదబోదుగల్లం**



### ఆంగ్లంలో గ్రామర్ పాయింట్లుపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాం..

వెనుకబడిన విద్యార్థుల కొరకు వ్యక్తిగత శ్రద్ధ పెడుతున్నాం. లెటర్ రైటింగ్, పాసేజ్ క్వశ్చన్స్ ఎలా రాయాలో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాం. శతశాతం ఉత్తీర్ణులయ్యేలా ప్రణాళికలు తయారుచేసి అమలు చేస్తున్నాం. నైట్ స్టడీ అవర్‌లలో మంచి ఆహారాన్ని అందిస్తున్నాం. ఎప్పటికప్పుడు తల్లిదండ్రులతో పిల్లల ప్రగతిపై చర్చిస్తున్నాం.

**-ఎస్.ఫల్గుణరావు, ఆంగ్ల భాషోపాధ్యాయుడు, పెదబోదుగల్లం**

### సలహాలు, సూచనలు ఇస్తున్నారు..



గతంలో ఎన్నడూ లేని విధంగా పెదబొదుగల్లం హైస్కూలులో ఉపాధ్యాయులు మా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అదనపు తరగతులను నిర్వహిస్తున్నారు. రాత్రిపూట స్టడీ అవర్‌లతో మా అబ్బాయి చదువుపై ఆసక్తి చూపిస్తున్నాడు. సందేహాలను నివృత్తి చేయడం అరుదైన విషయం. చక్కని పోషక ఆహారాన్ని అందిస్తున్నారు. ఉపాధ్యాయులకు ధన్యవాదాలు...

**-సగరపు సత్యవతి, పేరెంట్**

### పరీక్షలు అంటే భయం పోయింది...



మాకు ఎప్పటికప్పుడు వారాంతపు పరీక్షలు నిర్వహిస్తున్నారు. సందేహాలు నివృత్తి చేస్తున్నారు. మంచి మార్కులు వచ్చే విధంగా ప్రణాళికాయుతంగా చదివిస్తున్నారు. రాత్రి స్టడీ అవర్ అనంతరం ఇంటికి వెళ్ళేక చెప్పిన అంశాలను మరలా రివిజన్ చేస్తున్నాను. మాకు పరీక్షలు అంటే భయంలేకుండా మా ఉపాధ్యాయులు ధైర్యం చెబుతున్నారు.

**-అనపర్తి ప్రసన్న, పదవ తరగతి, పెదబోదుగల్లం**

### స్టడీ అవర్‌లతో మరింత ధైర్యం కలిగింది..



మా స్కూల్‌లో ఉదయం ఎనిమిది నుండి రాత్రి ఎనిమిది వరకుఅన్ని సబ్జెక్ట్‌లను బాగా బోధిస్తున్నారు. పరీక్షలకు ఇంకా నెలరోజుల సమయమే ఉన్నప్పటికీ రోజుకు 12గం.లు పాఠశాలలోనే ఉంటూ వ్యక్తిగత శ్రద్ధ కనబరిచి చదివిస్తున్నారు. ఉపాధ్యాయులు పర్యవేక్షణలో చదువుకోవడం వలన నాకు పరీక్షలు అంటే భయం పోయి నూతన ఉత్సాహం కలిగింది. నేను 10/10 సాధిస్తాననే నమ్మకం కలిగింది..

**-మొహ్మద్ షబీర్ అహ్మద్, పదవతరగతి, పెదబోదుగల్లం**

## ఘనంగా ఆంధ్ర భోజుడు శ్రీకృష్ణ దేవరాయల 553వ జయంతి వేడుకలు

గాజువాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



గాజువాక పాతకర్నవానిపాలెం శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో అడహక్ కమిటీ అధ్యక్షులు గుడివాడ అమ్మన్న అధ్యక్షతన శ్రీకృష్ణ దేవరాయల 553వ జయంతి వేడుకలు శుక్రవారం ఘణంగా జరిగాయి. ముఖ్య అతిధిగా పాల్గొన్న శ్రీకృష్ణ దేవరాయ సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షులు, బీజేపి గాజువాక నియోజవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్యాన్ని ఇరవై యేళ్ల పాటు ఏకదాటిగా పరిపాలించిన గొప్ప చక్రవర్తి అని అన్నారు. శ్రీకృష్ణ దేవరాయల వారసులుగా అందరం కలసి వచ్చే ఎన్నికల్లో గాజువాక నుండి కాపు అభ్యర్ధినే గెలుపించుకోవాలని అన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ కలసి కాపుల ఐక్యత చాటి చెప్పాలని పిలుపు నిచ్చారు. అనంతరం చినగంట్యాడ శ్రీకృష్ణదేవ రాయలు కూడలిలో ఆయన విగ్రహానికి పూలమాల వేసారు. కార్యక్రమంలో నాయకులు కరణం కనకారావు, గూటూరు శంకరరావు, గడసాల అప్పారావు, జగదీశ్, గంధం వెంకట్రావు, నాగేశ్వరరావు, ప్రసాద్, గోపిశెట్టి వెంకట్రావు, కొండలరావు, మహాలక్ష్మి నాయుడు, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

### సిఐటియు మండల కన్వీనర్ ఎస్.బ్రహ్మాజీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆళ్ల మహేశ్వరరావులు పిలుపు



మునగపాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సిఐటియు మండల కార్యదర్శి ఎస్.బ్రహ్మాజీ, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి ఆళ్ళ మహేశ్వరావులు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్ పిలుపులో భాగంగా శుక్రవారం అంగన్వాడి, ఆశ, వివోఏ, వీఆర్ఏ, వ్యవసాయ కార్మిక సంఘాలతో కలిసి స్థానిక మెయిన్ రోడ్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చిన 10సం.ల కాలంలో పేద, మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి అత్యంత దుర్భరంగా మారిందన్నారు. ధరలు నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి పాలకులు ధరలు 30% నుండి 50% వరకు పెంచారని ఆవేదన వెలిబుచ్చారు. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మిక హక్కులను కాల రాసిందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను అపర కుబేరులైన ఆదానీ, అంబానీలకు దోచిపెడుతూ లక్షలాదిమంది కార్మికులను రోడ్డున పడేసేలా బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆవేదన వెలిబుచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో వామపక్షాల కృషి వలన వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని కుట్ర పన్నుతోందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించి 200 రోజులు పని దినాలు కల్పించి రూ.600లు కనీస వేతనం ఇవ్వాలన్న డిమాండ్ ను ఖాతర చేయక పోవడం అత్యంత దుర్మార్గం అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు రైతులు పండించిన పంటకు అన్ని వ్యవసాయ ఉత్పత్తుల కు చట్టబద్ధత కల్పించాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకురావాలని, బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేయాలని, విద్యుత్ రంగ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, మూడు రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలనే పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయం సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీలు జయలక్ష్మి, రామలక్ష్మి, అంజలి, హేమలత, సరస్వతి, ఉమా వీఆర్ఏలు సన్యాసినాయుడు, చిన్న, పద్మ ఆశాలు పార్వతి, కుమారి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అప్పన్న, సూర్యనారాయణ, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నుండి నాగులపల్లిలో రాష్ట్రస్థాయి మహిళ, జిల్లాస్థాయి పురుషుల కబడ్డీ పోటీలు

### క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న ప్రగడ

మునగపాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మండలంలో నాగులాపల్లి గ్రామంలో ఈ నెల 17 నుండి 19 వరకు మాజీ ఎంపీ పెతకం శెట్టి అప్పల నరసింహం జయంతి సందర్భంగా నిర్వహించే నారా లోకేష్ యువగళం విజయోత్సవ కప్-2024 నిర్వహణ ఏర్పాట్లపై మండల పార్టీ ప్రెసిడెంట్ దొడ్డి శ్రీనివాసరావుతో కలిసి యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు గ్రౌండ్ ఏర్పాట్లు, స్టేజ్, కటౌట్లు, బైక్ ర్యాలీ మీటింగ్ నిర్వహణ,నాయకుల ఆహ్వాన ఏర్పాట్లు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఐటిడిపి ఇంచార్జ్ శరగడం యోగి నాగేశ్వరరావు, పొలమరశెట్టి మురళి, గ్రామ ఉపసర్పంచ్ గోసాల గోవింద్, పెతకంశెట్టి రాజునాయుడు, కోరిబిల్లి రాము, పొలమరశెట్టి నూకాలయ్య, బీమిశెట్టి వెంకట సత్యనారాయణ, కొణతాల రమేష్, కొణతాల రాజు, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 104 వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి

### గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగా అప్పలనాయుడు



మునగపాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో 104 వాహనాలు ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగా అప్పలనాయుడు కోరారు. మండలంలో మూలాపేట గ్రామంలో 104 వాహనం ద్వారా వైద్య సేవలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో అవసరమైన వారందరికీ షుగరు,బీపీ,ఇతర వ్యాధులకు సంబంధించిన మందులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ యామిని ప్రియా, ఏఎన్ఎం రమణి, హెల్త్ అసిస్టెంట్ విశ్వనాథం, మెడికల్ సిబ్బంది, ఆశ వర్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు, బాలింతలకు సంపూర్ణ పోషకాహార కిట్లు పంపిణీ

### కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ గంగా అప్పలనాయుడు

మునగపాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మండలంలో మూలాపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణీలకు, బాలింతలకు వైఎస్సార్ పోషకాహార కిట్లును గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగా అప్పలనాయుడు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సి వైద్యాధికారి విమలగిరి, పీహెచ్‌సి సిబ్బంది, ఎఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాలుగు మండలాలకు విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్‌లో 17 తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకూ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఈఈ యూసఫ్ తెలిపారు. నేషనల్ హైవే రోడ్ల విస్తరణలో భాగంగా గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి, వై.రామవరం మండలాలకు సంబంధించిన గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరంచవలసిందిగా విద్యుత్ శాఖ ఇ.ఇ ఎం.డి.యూసఫ్ కోరుతున్నారు.

## జగనన్న సురక్ష ద్వారా 250 మందికి వైద్య సేవలు

రంపచోడవరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం మండల ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమం రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మంగా బొజ్జయ్య మాట్లాడుతూ ప్రత్యేక వైద్యాధికారుల పర్యవేక్షణలో సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అనేకమంది పేద ప్రజలు గిరిజనులు ఆరోగ్య సేవలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు వార్డు మెంబర్లు గృహసారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



హుకుంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మండల కేంద్రంలో సీఐటీయూ మండల కార్యదర్శి తమర్బా అప్పలకొండ పడాల్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. హుకుంపేట సీఐటీయూ కార్యాలయం నుండి కామయ్యపేట జంక్షన్ వరకు నిర్వహించిన ఈభారీ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసీపీ జగన్ ప్రభుత్వం ఉద్యోగులు,కార్మికుల కు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వటంలో నిర్లక్ష్యంగా చేస్తున్నాయని ఆరోపించారు, రైతులు పండించిన పంటలకు ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిపార్సుల ప్రకారం మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ కనీస జీతం అమలు చేస్తున్నారని తెలిపారు. మోడీ అధికారంలోకి రాక ముందు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి, ఉన్న ప్రభుత్వ కంపెనీలైన విశాఖ స్టీల్ ప్లాంట్ వంటి కంపెనీలను, ప్రైవేటు వారికి అమ్మేసి, ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులకు, సమ్మెలో ఇచ్చిన హామీ ప్రకారం జీతాలుపెంచాలని డిమాండ్ చేశారు. 23 వేల టీచర్ పోస్టులతో జనరల్ డీఎస్సి, గిరిజనులకు స్పెషల్ డీఎస్సి నిర్వహించాలన్నారు. కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న మోడీ, జగన్ ప్రభుత్వాలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం జిల్లా నాయలురాలు సొంటేన హైమావతి, వైసిపి శివుడు పల్లి కొండలరావు, ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి తాపుల కృష్ణా రావు, నాయకులు పాంగి లింగమూర్తి, సుబ్బారావు, రవి కుమార్, రాజారావు, నాయుడు, వసంత కుమారి, కిల్లో బుజ్జిబాబు, వంతాల స్వప్న, సోమరన్న, కోటేశ్వరరావు, టీ.కోటిబాబు, పీ.నర్సింహమూర్తి, ఎం.సింహాచలం, చంద్రకళ, ఈశ్వరమ్మ, బీబీ ప్రసాద్, విజయ్‌కుమార్, కామేష్, గంగరాజు, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం, 17 ఫిబ్రవరి, 2024


## ఆడారి ఆనంద్‌కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపిన కాపు సంఘం నాయకులు



8లో

## టిడ్కో ఇల్లుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : ఆడారి



8లో



విశాఖపట్నంలోని శ్రీశారద పీఠం వార్షికోత్సవాల్లో భాగంగా రాజశ్యామల అమ్మవారిని దర్శించుకుని అనంతరం శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి వారు, శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వార్ల ఆశీష్సులు తీసికున్న ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు (ఎంపీ) డాక్టర్ వై వి సుబ్బారెడ్డి.

## వైకాపా నాయకులు చొక్కాలు మడతపెడితే....రాష్ట్ర ప్రజలు కుర్చీలు మడతపెడతారు



రాముడి విగ్రహం తలనరికిన సైకోలకు కటకటాలు తప్పవు
-రామతీర్థం బాధితులకు యువనేత భరోసా
-అమాయకులపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తేస్తాం
-టీడీపీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్

8లో



## నిరాశ్రయులను రాత్రి బసలకు తరలించండి

### జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

విశాఖ నగరంలో రోడ్లు పుట్పాత్తులు ఫ్లై ఓవర్లు, రోడ్ల సెంటర్ మీడియన్లలో నిద్రిస్తున్న నిరాశ్రయులను జీవీఎంసీ నిర్వహిస్తున్న నైట్ షెల్టర్లకు తరలించేలా చర్యలు చేపట్టాలని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత వర్మ ప్రాజెక్ట్‌డైరెక్టర్ (యుసిడి) కె వి పాపునాయుడును ఆదేశించారు శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జివిఎంసీ అదనపు కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్‌తో కలిసి నైట్ షెల్ట్‌ర్ల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రాత్రిపూట నిరాశ్రయులు రోడ్లపైన, బహిరంగ ప్రధేశాలలో నిద్రించకుండా వారిని నైట్ షెల్టర్‌కు మిగతా 8లో

## కాపు నేత రంగా హత్య కేసులో నిందితుడు ఎమ్మెల్యే వెలగపూడి

### తూర్పు సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ



8లో

## రాజధాని ఫైల్స్ అనే సినిమా వాస్తవ పరిస్థితులకు సజీవ సాక్ష్యం పడుతుంది

### రాష్ట్రంలో విచిత్ర సంఘటనలు జరుగుతున్నాయి -మాజీ మంత్రి, టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు



8లో

## విశాఖ ఉత్తర నియోజకవర్గం అభివృద్ధి ప్రజా సంక్షేమమే నా లక్ష్యం

### 51వ వార్డులో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేసిన కెకె రాజు



8లో

## ఈజ్ ఇంగ్లీష్-ఉచిత శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్



8లో



## బీఆర్‌టీఎస్ రోడ్డులో పరిశుభ్రతా పనులు చేపట్టండి

### జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



8లో



ఎంపీ వైసీపీ అభ్యర్థి వై వి సుబ్బారెడ్డి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన తిప్పల వంశీరెడ్డి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తదితరులు -విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఎమ్మెల్సీ వంశీపై ఎంపీ ఎంవివి పోలీసులకు ఫిర్యాదు

### తన పరువుకు భంగం కలిగించారంటూ చర్యలకు విజ్ఞప్తి



విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త


తనపై దుర్భాషలాడిన జనసేన నాయకుడు ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పై ఎంపీ తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం ఎమ్మెల్యే వెలగపూడితో కలిసి వంశీకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ తనపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని మండిపడ్డారు. ఇంటికొచ్చి తంతానని హెచ్చరించడాన్ని ఎంవివి తీవ్రంగా పరిగణించారు. ఎంపీ ఎంవివిని ఎలాగైనా ఓడిస్తామని, అందుకోసం ఎందాకైనా పోరాడతామని వెలగపూడి, వంశీకృష్ణ యాదవ్ హెచ్చరించిన విషయం తెల్సిందే ఇప్పుడి వ్యాఖ్యలే పోలీస్ కేసు వరకూ దారి తీశాయి. అంతేకాకుండా మిగతా 8లో

## రథసప్తమి సందర్భంగా సూర్యనమస్కారాలు యోగా కార్యక్రమాలు



8లో

## భూలోకానికి వెలుగునిచ్చే తేజోస్వరూపుడు సూర్యభగవానుడు



8లో

## బీజేపీ మద్దతు పార్టీలను ఓడించండి

### అఖిలపక్ష ప్రజా కార్మిక సంఘాల నేతలు -దేశవ్యాప్త సార్వత్రిక బంద్ పిలుపు -విశాఖలో ర్యాలీ



11లో

## నిరాశ్రయులను రాత్రి బసలకు తరలించండి

7వ పేజీ తరువాయి..

తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అందుకు మూడు బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు రాత్రిపూట నిరాశ్రయులు ఎక్కడబడితే అక్కడ నిద్రించడం వలన పలు ప్రమాదాలు ఇతర సంఘటనలకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు. రాత్రి బసకి తీసుకువచ్చిన నిరాశ్రేయులను మరుసటి రోజు వారికి సంబంధించిన ప్రాంతాలకు వెళ్ళేలా వారికి సూచించేలా చర్యలు చేపట్టాలని నైట్ షెల్టర్ నిర్వాహకులకు తెలిపారు పోలీస్ కేసులో ఉన్న మహిళా నిరాశ్రయులను నైట్ షెల్టర్‌కు తరలించకుండా ప్రత్యేకంగా ఐసిడిసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా బస కేంద్రాలకు తరలించాలన్నారు. రోడ్లపై తిరిగే వృద్ధులు అనాథలు మానసికంగా ఉన్న వారిని గుర్తించి నగరంలో సేవా దృక్పథంతో నిర్వహిస్తున్న పలు వృద్ధాశ్రమలకు నిరాశ్రయ కేంద్రాలకు తరలించే ఏర్పాటు చేయాలని అదనపు కమిషనర్‌కు ప్రాజెక్టు డైరెక్టర్‌కు కమీషనర్ సూచించారు. ప్రతి నెల నైట్ షెల్టర్ నిర్వాహకులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని అందరూ విధిగా సమావేశానికి హాజరుకావాలని కమిషనర్ ఆదేశించార అనంతరం పలువురు నైట్ షెల్టర్ నిర్వాహకులు నగరంలో నిరాశ్రయుల సంఖ్య పెరుగుతున్నందున కొత్తగా మరిన్ని రాత్రి బసలు ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తి మేరకు కమిషనర్ స్పందిస్తూ జీవీఎంసీ రెవెన్యూ విభాగంతో సమన్వయం చేసుకొని వారికి గాజువాక అనకాపల్లి జోన్లలో నైట్ షెల్టర్‌ను ఏర్పాటుకు కేంద్రాలను గుర్తించాలని అదనపు కమిషనర్‌కు ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు సూచించారు. అలాగే నైట్ షెల్టర్ నిర్వాహకుల మొక్క గౌరవ వేతనాలను పెంచేందుకు చర్యలు చేపడతామని నిర్వాహకులకు కమిషనర్ తెలిపారు.జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎన్ని నైట్ షెల్టర్లు నిర్వహిస్తున్నారు. ఏ ఏ షెల్టర్లలో ఎంతమంది నిరాధయులు ఉన్నారు?వారికి సమకూరుస్తున్న మౌలిక వసతులపై ఆరా తీసి నిరాశ్రయులు ఏ ఒక్కరు రోడ్లపై నిద్రించకుండా రాత్రి బసలతో బస చేసే విధంగా చర్యలు చేపట్టాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈసమావేశంలో భూపేష్ నగర నైట్ షెల్టర్ నిర్వాహకులతోపాటు జివిఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర నరేష్‌కుమార్ పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి సందర్భంగా సూర్యనమస్కారాలు యోగా కార్యక్రమాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

యోగమాస్టర్ జిల్లా యోగా అసోసియేషన్స్ సెక్రటరీ ఓం ఉచిత యోగా సంస్థల వ్యవస్థాపకుడు చిలక వెంకటరమేష్ రథసప్తమి సందర్భంగా లాన్సమ్ అక్సిజన్ టవర్స్ సీతమ్మధారలో 108 రౌండ్స్ (1296) ఆసనాలు) పూర్య నమస్కారాలు యోగా కార క్రమం నిర్వహించడం జరిగింది. యోగా సాధకులు పాల్గొన్న ఈకార్యక్రమంలో యోగా సాధకులు పాల్గొన్న ఈకార్యక్రమంలో యోగా గురువు యోగరాజు, ఓం యోగ సెంటర్ ప్రెసిడెంట్ శాంతారామ్ ఆంధ్రా యూనివర్సిటీ యోగ డైరెక్టర్ భానుకుమార్, సురేష్‌బాబు బీజేపీ స్టేట్ జనరల్ సెక్రటరీ,సెయిల్ డైరెక్టర్ కాశీ విశ్వనాథ్ బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి, ఎక్స్‌వైస్ ఛాన్స్‌లర్ రామకృష్ణ పాల్గొని యోగా విశిష్టతను తెలుపుతూ దీనిని ఉచితంగా నేర్పిస్తున్న చిలకరమేష్ ను ప్రసంసించారు.

## కాపు నేత రంగా హత్య కేసులో నిందితుడు ఎమ్మెల్యే వెలగపూడి

**నేను కల్తీ సారా అమ్మి అభివృద్ధి చెందలేదు-వెలగపూడి రామకృష్ణబాబు నా వెంట్రుకతో సమానం-వంశీకృష్ణ యాదవ్ స్థాయి మరిచి మాట్లాడుతున్నారు-పార్టీ మారిన తర్వాత వంశీకృష్ణ నాపై పలు విమర్శలు చేస్తున్నారు-వంశీకృష్ణ చెబితే తూర్పులో ఓట్లు వేసే పరిస్థితి లేదు-దమ్ముంటే మీరిద్దరూ నాపై చేసిన ఆరోపణలు నిరూపించండి-విశాఖ పార్లమెంట్ సభ్యులు**

ఆరిలోవ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కాపు నేత వంగవీటి రంగా హత్య కేసులో కీలక సూత్రదారి తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అని విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం లసెన్స్‌బైకాలనీలో ఉన్న పార్టీ కార్యలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంవీవీ మాట్లాడుతూ వంగవీటి హత్యకేసులో కీలక సూత్రదారి ఎమ్మెల్యే వెలగపూడి అని, అయితే ఇప్పటికే ఆ కేసులో పలు ఎఫ్ఐఆర్ కేసులు నమోదయాయని చార్జిషీట్ కూడా నమోదు చేశారని తెలిపారు. మూడు సార్లు తూర్పు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిచిన వెలగపూడి రామకృష్ణబాబు ప్రజలకు ఏంచాశారో చెప్పాలని ప్రశ్నించారు. కల్తీ సారా అమ్ముకొని లక్షల రూపాయలు సంపాదించిన ఎమ్మెల్యే వెలగపూడి ఈ రోజు నేను కోట్ల స్కాములు..భూస్కాములు చేశానని ఆరోపించడం సరికాదన్నారు. యాదవ సామాజిక వర్గాన్ని ఏ రోజు గుర్తించలేదన్నారు. నాపై మీడియా సమావేశంలో మాట్లాడేందుకు సిగ్గులేకుండా వంశీకృష్ణ ఇంటికి వెళ్ళి నవ్వుతున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు.వంశీ ఏంటీరా ఖబడ్దార్ ... వంశీకృష్ణ యాదవ్ జనసేన పార్టీలో చేరిన తర్వాత నాపై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని, నీ దిగజారుడు మాటలు వింటుంటే తనకు జాలి వేస్తుందన్నారు. విజయసాయిరెడ్డి చొరవతో అతి కష్టం మీద కార్పొరేటర్‌గా గెలిచిన నిన్ను ఈ రోజు ఎమ్మెల్సీ స్థాయికి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వెన్నుపోటు పొడిచేందుకు నువ్వు ఎప్పుడు రెడీగా ఉంటావన్నారు. రాబోయే ఎన్నికల్లో నీ పార్టీ టిక్కెట్టు ఏ నియోజకవర్గానికి వస్తుందో ఏ నియోజకవర్గంలో పోటీ చేస్తావో, అసలు సీటు వస్తుందో రాదో.. నీకే తెలియదని, ఒక వేళ సీటు వచ్చిన నామినేషన్ వేయడానికి డబ్బులు లేని నువ్వు నా స్థాయి గురించి మాట్లాడడానికి సరిపోవన్నారు. విశాఖ పార్లమెంట్ సభ్యుడిగా గెలిచిన నేను 25 లక్ష మేరా ప్రజలు నన్ను గెలిపించారని, అదే విధంగా యాదవులందరూ నీ వెనకాలే ఉన్నారని అపోహ పడవద్దని తెలిపారు. భూ ఆక్రమణలు చేశారని నిరూపిస్తే బహిరంగ చర్చకు నేను సిద్ధంగా ఉన్నానని మీడియా పూర్వకంగా తెలిపారు. రానున్న ఎన్నికల్లో మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించేదిగా ప్రతి ఒక్కరూ మద్దతు తెలుపుతున్నారన్నారు. ఈ సమావేశంలో తూర్పు ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు,గొలగాని శ్రీనివాస్, 9వ వార్డు కార్పొరేటర్ ఉమ్మడి స్వాతిదాస్, 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి, 20వ వార్డు కార్పొరేటర్ మువ్వల లక్ష్మి సురేష్,17వ వార్డు కార్పొరేటర్ గేదల లావణ్య నాగరాజు, 13వ వార్డు ఇంచార్జు కెల్ల సత్యనారాయణ, పల్ల దుర్గారావు, 19,21,22 వార్డుల ఇంచార్జులు, అధ్యక్షులు సూరాడ వెంకటలక్ష్మీదాస్, మధుపాడ రమకుమార్, పీతల గోవింద్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## భూలోకానికి వెలుగునిచ్చే తేజోస్వరూపుడు సూర్యభగవానుడు

సింహాచలం,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం వరాహలక్ష్మినరసింహ స్వామివారి ఆలయం,కృష్ణాపురం గోశాలలో రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ విశ్వమంతటికీ వెలుగునిచ్చే తేజోస్వరూపుడు. అటువంటి సూర్యుని జయంతిగా నిర్వహించే రథసప్తమి వేడుకలు సింహాద్రినాథుని బేడామండపం ప్రక్కన ఉన్న ,కృష్ణాపురం గోశాలలో నూతనంగా నిర్మించిన సూర్యనారాయణ స్వామివారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకస్వాములు సింహాద్రినాథుని సూర్యనారాయణునిగా ప్రత్యేకంగా అలంకరించి రాథిరథం పైన, కృష్ణాపురం గోశాలలో సూర్యనారాయణుడిని అధిష్టింపచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ఆలయంలో ప్రతి ఏటా రథసప్తమి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. రథసప్తమి రోజు తెల్లవారుజామున ఆగమశాస్త్రసంప్రదాయం ప్రకారం అభిషేకానికి క్షీరాభిషేకం నిర్వహించారు. సూర్యప్రభ వాహనం అధిరోహించి తిరువీధుల్లో విహరించారు. సూర్యోదయ వేళ శ్రీవారు వాయువ్య వైపునకు విచ్చేసి,ఉదయభాను కిరణాలు తనపై ప్రసరిస్తుండగా కర్పూర హారతి స్వీకరించి భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంలో అశేష భక్తుల నారాయణ నారాయణ అంటూ కీర్తనలతో సింహాచలం ప్రతిధ్వనించింది. అనంతరం స్వామివారి నిత్యకల్యాణం రాథిరథంపై నిర్వహించడం జరిగింది. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తిరువీధుల్లో విహరిస్తున్న స్వామివారికి భక్తులు కర్పూర హారతులు,నైవేద్యాలు సమర్పించి తన్మయత్వానికి గురయ్యారు. అనంతరం గోశాలలో పూర్ణాహుతి కార్యక్రమం,ప్రసాదాలు భక్తులకు దేవస్థానం వారు అందజేశారు. అనంతరం ఆలయ స్థానాచార్యులు టిపి రాజగోపాల్ మాట్లాడుతూ మాఘమాసమైనారాయణ సూర్యవ్రతం ఎంతో గొప్పది. రథ సప్తమి మరి ప్రశస్తమైనది. కారణం ఇప్పటి బ్రహ్మకల్పంలో (శ్వేతవరాహ కల్ప ప్రారంభంలో) అంటే సుమారు నేటికి నూటతొంభై ఏడు కోట్ల సంవత్సరాలకు పూర్వం ఈ మూడు శుద్ధ సప్తమినాడు ఏకచక్రరథారూఢుడై సూర్యుడు ఆవిర్భవించాడు.ఆయన ఆవిర్భవించిన రోజు కాబట్టి ఇది రథసప్తమిగా ప్రసిద్ధి చెందినదని వ్యాఖ్యానించారు..అందుకని ఈ రోజుకు రథసప్తమి అని పేరు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస మూర్తి, ఏఈలు,సూపరిడెంట్లు,సిబ్బంది భక్తులు తదితరులు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఈజీ ఇంగ్లీష్-ఉచిత శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో యువకులకు ఇంగ్లీషులో నైపుణ్యం పెంపొందించేందుకు డా. మేధా చిరంజీవి నిర్వహించబడే ఈజ్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ కొరకు అభ్యర్థులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో శుక్రవారం ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. నేటి తరం భాషను గౌరవిస్తూనే ఇంగ్లీషు భాషను నేర్చుకోవడం మనకు ఎంతో అవసరం శుక్రవారం ఉదయం 10గంటలకు శ్రీనివాస్ మిల్స్ నగర దగ్గర కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ ఆనుకొని ఉన్న విశాల్ డైట్ స్కూల్ ఆడిటోరియం లో ఈజ్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ కొరకు అభ్యర్థులకు నిర్వహించే ఓరియెంటేషన్ అవేర్నెస్ సెమినార్‌కి వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషను గౌరవిస్తూనే ఇంగ్లీష్ కూడా మనం నేర్చుకోవడం ఎంతో అవసరం అని విద్యార్థులకు తెలియజేశారు. కొద్దిరోజుల క్రితం పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహించిన జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ యువకులు ఇంగ్లీష్ భాష రాక ఇబ్బంది పడి ఒక ఉద్యోగం పొందలేక పోయారని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాఠశాలలను ఆధునీకరించి ప్రవేట పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలు యువత, ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు మరింత సమాచారం మేరకు 9000818467, 9000938467 నంబర్లను సంప్రదించగలరని ఆయన తెలిపారు. అనంతరం మేధా చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీషు భాష మీద పట్టు సాధించాలని ఆయన తెలిపారు.అనుకున్న లక్ష్యం దిశగా యువత పయనించాలని విద్యార్థులకు సూచించారు. ఇంగ్లీషు భాష అంటే భయం వదిలి నేర్చుకుంటే అది భవిష్యత్తులో మీకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ సలహాదారు మిలినియం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఇంగ్లీషు భాషలో నైపుణ్యం సాధించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు రెహమాన్, వార్డు కార్పొరేటర్లు, మండల పార్టీ ప్రెసిడెంట్లు, జెసిఎస్ఇన్ఛార్జ్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు వాలంటీర్లు గృహసారథులు జెసిఎస్ సైన్యం విద్యార్థులు సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

## రాజధాని ఫైల్స్ అనే సినిమా వాస్తవ పరిస్థితులకు సజీవ సాక్ష్యం పడుతుంది

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

రైతులు చేసిన పోరాటాన్ని చిత్రంలో చూపించడం జరిగిందని సాకులు చెప్పి అడ్డుకోవడం దారుణం అని అన్నారు అలాంటి సినిమాను అడ్డుకోవడం కోర్టుకి వెళ్లిన పరిస్థితి ఏర్పడింది న్యాయ స్థానంతో అనుమతులు రావడం అని సినిమా కూడా ప్రజలకు దగ్గరైంది ఎన్నికలకు ముందు ప్రతిపక్షనాయకుడిగా జగన్ అసెంబ్లీలో అమరావతికి మద్దతు తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత మడం తిప్పడు...మూగు రాజధానులు అన్నారు. కానీ అదికూడా చేయలేకపోయాడు అని వివరించారు. విశాఖలో వివాదాలతో కూడిన విలాసవంతమైన భావం కట్టుకోగలిగారు. ఇప్పుడు వైవి సుబ్బారెడ్డి కొత్త రాగం ఎత్తుకుని ఉమ్మడి రాజధాని అనేది తెచ్చారు దీన్ని అదే పార్టీ మంత్రులు సర్దిచెప్పడం జరిగింది ఏవేవో మాట్లాడుతూ గందరగోళానికి గురిచేస్తున్నారన్నారు. జగన్ పార్టీ మునిగిపోతున్న నావ... అని గతంలో చెప్పాను అదేమాటకు కట్టిబడి ఉన్నాను జగన్ సినిమా ఫ్లర్ ఫ్లాప్ అని తెలిపారు. నారా లోకేష్ బాబు శంఖారావం విశాఖ చేరుకుంటుంది విశాఖ లోకేష్ బాబు శంఖారావం విశాఖ చేరుకుంటుంది అని తెలిపారు. విశాఖ నార్త్‌లో 18న జరగాల్సిన సభను 19కి మార్చడం జరిగిందన్నారు. దీనికి కారణం 18న సీఎం జగన్మోహన్‌రెడ్డి విశాఖ శారదా పీఠంకి వెళ్తారట అందుకు లోకేష్ టూర్‌కి అనుమతులు ఇవ్వలేదు అని అన్నారు. వ్యవస్థకు మేం వ్యతిరేకం కాదు... మేం పథకాలు తీసేస్తామని ఎక్కడ చెప్పలేదు అని ఇంకా మెరుగుపరుస్తాం అన్నాము అని కౌంటర్ ఇచ్చారు. చంద్రబాబుకి సంపద సృష్టించడం తెలుసు జగన్ లాగా అప్పుచేసి పాలించము కార్మిక రైతు మహిళ ఉద్యోగ ఉపాధ్యాయ పింఛన్ దారులు విద్యార్థులు యువత అంతా అసంతృప్తితో ఉన్నారు అని అన్నారు. అలాగే నారా లోకేష్ శంఖారావం సభ విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసామని 19వ తేదీన విశాఖ ఉత్తర నియోజకవర్గం బిర్లా జంక్షన్ వద్ద గల హ్యుందాయ్ మోటర్ షోరూం ప్రక్కన గల ర్పైవేటు స్థలంలో శంఖారావం సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈసభకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కేడర్ ,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు విశాఖ ఉత్తర నియోజకవర్గం జనసేన ఇన్చార్జి పసుపులేటి ఉషాకిరణ్ జనసేన డాక్టర్ సెల్ ప్రెసిడెంట్ బొడ్డేపల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం అభివృద్ధి ప్రజా సంక్షేమమే నా లక్ష్యం

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో 2కోట్ల 34లక్షల 3వేలు రూపాయలు వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని ముందుగా కొబ్బరి కాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అంబేద్కర్ కోలనీలో 39లోలు రూపాయలు వ్యయంతో నిర్మించిన కళావేదిక ప్రారంభోత్సవం నిర్వహించారు. విద్యానగర్లో 19లక్షలు 95వేలు రూపాయలు వ్యయంతో నిరి ్మంచిన బీటి రోడ్డు ప్రారంభించారు. రాజీవ్ నగర్లో 18లక్షలు రూపాయలు వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్లు ప్రారంభించారు. గాంధీనగర్, ఈస్ట పార్కు ప్రాంతంలో 39లక్షలు 74వేలు రూపాయలు వ్యయంతో నిర్మించిన బిటి రోడ్డుల ప్రారంబోత్సవం జరిగింది. కళింగనగర్లో 19లక్షలు 20వేలు రూపాయలు వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు సీసీ కాలువలు ప్రారంభోత్సవం అనంతరం వుడాకోలనీ ప్రాంతంలో 98లక్షలు 41వేలు రూపాయలు వ్యయంతో నిర్మించిన బిటీ రోడ్లు ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లు శంకరరావు, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, రాష్ట్ర మహిళ విభాగం వైస్ ప్రెసిడెంట్ పేడాడ రమణికుమారి, డిఈ భరణి, ఏఈ రత్నాకర్, అంబటి శైలేష్ క్రిష్ణారావు, మాస్టర్ పైడి శ్రీను, దొడ్డి రమేష్ విశ్వ నాద రాజు రాజాంరాజు అమర్ రెడ్డి తిరుమలరావు వై వరలక్ష్మి, దమయంతి శ్యామ్ రత్నం, పప్పుల లక్ష్మణ్, రామ్మోహన్, పొన్నాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ వంశీపై ఎంపీ ఎంవివి పోలీసులకు ఫిర్యాదు

7వ పేజీ తరువాయి..

ఎంపీ ఎంవివి భారీ ఎత్తున విశాఖలో భూకబ్జాలకు పాల్పడ్డారని ఆయన ఆర్థిక నేరస్తుడని అందుకు తగ్గ ఆధారాలు కూడా తమ వద్ద ఉన్నాయని వంశీకృష్ణ, వెలగపూడి ప్రకటించారు. గత ఎన్నికల్లో తాను ఓడిపోవడానికి కారణం ఎంపీయేనని గతంలో తనకు సీగు రాకపోవడానికి తనను అన్ని విధాలా అడ్డుకున్నది కూడా ఎంపీ ఎంవివియేనని వంశీ ఆరోపించారు. ఈనేపథ్యంలో ఎంపీ ఎంవివి సత్యనారాయణ శుక్రవారం ఎంవీపీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై సీఐ సంజీవరావు, వద్ద ప్రస్తావించగా ఫిర్యాదు వాస్తవమేనని అయితే కోర్టు దృష్టికి తీసుకువెళ్ళాల్సి ఉంటుందని లీగల్ మేటర్ అంటూ వివరణ ఇచ్చారు.

## ఆడారి ఆనంద్‌కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపిన కాపు సంఘం నాయకులు

విశాఖపట్నం ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పరిధి 92వ వార్డు పద్మనాభ నగర్ ఎస్సీ బీసీ కాలనీలో రెండుకోట్ల రూపాయలతో నిర్మిస్తున్న కాపు కళ్యాణ మండపానికి ఎంతగానో కృషి చేసిన వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌కి కాపు సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సంఘ నాయకులు వైసీపీ నాయకులు కాపు సంఘ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్‌టీఎస్ రోడ్డులో పరిశుభ్రతా పనులు చేపట్టండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

నగరంలోని బిఆర్‌టీఎస్‌రోడ్లు పరిశుభ్రత పనులు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్‌వర్మ అధికారులను ఆదేశించారు. ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 8వ జోన్ 94, 97 వార్డులలో బిఆర్‌టిఎస్ రోడ్డు కృష్ణా నగర్ చినముసిడివాడ, శారదపీఠం రోడ్ల తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్‌టిఎస్ రోడ్డు పరిశుభ్రతకు ప్రాధాన్యతన ఇస్తూ నడిచేందుకు ఇబ్బందులు లేకుండా ర్యాంప్‌తో పాటు చిన్న చిన్న మరమత్తులు, చేపట్టాలని జోనల్ కమిషనర్ హేమావతి ని ఆదేశించారు. అలాగే బిఆర్‌టిఎస్ శారదాపీఠం రోడ్డులోని సెంటర్ మీడియన్ లలో మొక్కలు ఆకర్షణీయంగా గుబురుగా ఉండే విధంగా తక్షణమే నాటాలని వాటి సంరక్షణ కోసం టెండర్ పిలవాలని సహాయక ఇంజనీర్ సురేష్ ను ఆదేశించారు. ఫుట్ పాత్ పక్కన ఖాళీ ప్రదేశాలలో వ్యర్థాలనుభవన నిర్మాణా వ్యర్థాలు లేకుండా చూడాలని సెంటర్ మీడియన్‌లలో మొక్కలను అందంగా తీర్చిదిద్దాలని పెద్ద చెట్లు కు అవసరం లేని చోట్ల టీ గార్డులను తొలగించాలని ప్రకటనకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈపర్యటనలో కార్యనిర్వహక ఇంజనీర్ జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో ఇల్లుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : ఆడారి

విశాఖపట్నం , ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని పద్మనాభ నగర్ ములగడ, అచ్చం నాయుడు లోవలో గల టిడ్కో ఇల్లులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టిడ్కొ విద్యుత్ శాఖ, జీవీఎంసీ అధికారులను వైసీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆయన క్యాంపు కార్యాలయంలో అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రస్తుత టిడ్కో ఇల్లుల నిర్మాణ పనుల ఎంతవరకు వచ్చాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలి ఉన్నపనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొద్ది రోజుల్లోనే లబ్ధిదారులకు ఇల్లును అందజేయాల్సి ఉందని వారికి సూచించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ,విద్యుత్, టిడ్కొ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకులు చొక్కాలు మడతపెడితే....రాష్ట్ర ప్రజలు కుర్చీలు మడతపెడతారు

విశాఖసిటీ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



మద్యం ధరలు పెంచడంతో పాటు నాశిరకం బ్రాండ్లతో పేదల ఆరోగ్యాన్ని ఆటలాడుతున్నారని , సంపూర్ణ మద్యపాన నిషేదం చేసిన తర్వాతనే ఓట్లు అడుగుతామని ఇప్పుడేం చేస్తూన్నారని అధికారులకు టార్గెట్లు పెట్టి మరీ జె-బ్రాండ్లు అమ్మిస్తున్నారని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం ఆయన నెల్లిమర్ల శంఖారావం సభలో పాల్గొన్నారు. ఈసభకు నెల్లిమర్ల ఇన్‌ఛార్జ్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. నెల్లిమర్ల సభ అనంతరం మధ్యాహ్నం విజయనగరం , సాయంత్రం గజపతినగరం శంఖారావం సభలో పాల్గొన్నారు. రాత్రికి శృంగవరపుకోటలో బస చేస్తారు. నెల్లిమర్ల నియోజకవర్గం రామతీర్థం శంఖారావం సభలో విజయనగరం పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా ఒక సైకో పాలన చేస్తూన్నారని అధికారంలోకి వచ్చిన తరువాత జలగమాదిరిగా పట్టిపీడిస్తున్నారని ఆయన ఎద్దేవాచేశారు. నెల్లిమర్ల నియోజవర్గం రామతీర్థం శంఖారావం సభలో టీడీపీ ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ రాక్షసపాలనను అంతమొందించడానికి యువనేత నారాలోకేష్ మన ప్రాంతం నుంచి శంఖారావం పూరించారు అని చెప్పారు. మండల ఎన్నికల సమయంలో అర్ధంతరంగా కౌంటింగ్ ఆపేశారని తర్వాత పోరాడి గెలిచామని తెలిపారు.



జనసేన నాయకులు లోకం మాధవి మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని ప్రజలంతా తరిమితరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. అనతరం నెల్లిమర్ల నియోజకవర్గం రామతీర్థం శంఖారావం సభకు హాజరయ్యే ముందు రామతీర్థంలోని వైసీపీ బాధితులు యువనేత నారాలోకేష్‌ను కలిశారు. అనంతరం నారాలోకేష్‌మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అమ్మలాంటిదని అమ్మప్రేమకు కండిషన్స్ ఉండవని ఉత్తరాంధ్రప్రజలు ప్రేమకు కూడా కండిషన్స్ ఉండవని తెలిపారు. విజయనగరం జిల్లా పేరులోనే విజయం ఉందని ఇక్కడ నుంచి ఏ కార్యక్రమం చేసినా విజయం సాధిస్తామని తెలిపారు. ఉత్తరాంధ్రకు వచ్చి జగన్ ఏదో చెబుతున్నారని వైకాపా నాయుకులు చొక్కా చేతులు మడతపెట్టుకుని పోరాటానికి సిద్ధంగా ఉండాలంటున్నారని తెలిపారు.

## నర్సీపట్నంలో వైఎస్సార్ భవన్ ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యే

నర్సీపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



శుక్రవారం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో రూ.8.85 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల భవనం (వైఎస్సార్ భవన్)ను అనకాపల్లి ఎంపి భీశెట్టి వెంకట సత్యవతి, ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి సత్యవతి మాట్లాడుతూ ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఎటువంటి అవినీతికి తావు లేకుండా వైద్య వ్యవస్థను రూపొందిస్తుందన్నారు. ఇచ్చిన మాట మేరకు 17 కొత్త మెడికల్ కళాశాలలు ప్రారంభోత్సవం చేసి 2023లో ఐదు మెడికల్ కళాశాలలు పూర్తి చేసి తరగతు లను ప్రారంభించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో నియోజకవర్గంలో ఎన్నో అభి వృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి సంబంధించి రూ.8.85కోట్లతో వైఎస్సార్ భవన్ ను ప్రారంభించామన్నారు. 6వ వార్డు, బలిఘట్టంలో రూ.2.18కోట్లతో రెండు అర్బన్ పీహెచ్ సీ భవనాలు ప్రారంభించామన్నారు. నాతవరం మండలంలో గునుపూడి 20లక్షలతో పిహెచ్‌సీ భవనం, నాతవరం మండల కేంద్రంలో రూ.1.60 కోట్లతో పిహెచ్‌సీ భవనం ప్రారంభించామన్నారు. అలాగే గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలో రూ.1.35కోట్లతో పీహెచ్‌సి భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చీడిగుమ్మలలో రూ.1.25లక్షలతో పిహెచ్సిని ప్రారంభించామన్నారు. గొలుగొండలో 39లక్షలతో పిహెచ్‌సీ భవనం నిర్మాణం చేశామన్నారు. నర్సీపట్నం మండలం వేములపూడిలో సుమారు 33లక్షలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మాకవరపాలెం మండలంలో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, మున్సిపాలిటీ జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, ఎంపిపి సుర్ల రాజేశ్వరి, సీనియర్ నాయకులు బోళెం నర్సింహమూర్తి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలవేణి, డా.రాజశేఖర్, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## కేన్సర్ వ్యాధిగ్రస్తుడికి 10వేల ఆర్థిక సాయం

నర్సీపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం 17వ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన ముత్యాల అప్పారావు(బుజ్జి) నోటి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడబండ నాగేశ్వరరావు (జిఎస్ఆర్) తన సొంత నిధులు 10వేలను శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు.

## 108 సామూహిక సూర్య నమస్కారాలు

చోడవరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



రథసప్తమిని పురస్కరించుకొని ఆరోగ్యకరమైన వాతావరణంలో యోగా గురువులు అర్రేపు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో 108 సామూహిక సూర్య నమస్కారాలు చోడవరం లక్ష్మీపురం రోడ్డులో గల వాకర్స్ క్లబ్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షులు రాంబాబు, ఎమ్మెల్యే సోదరుడు రమణ మూర్తి మాస్టర్, బత్తుల శ్రీనివాస్, నార్ల లక్ష్మణ్, నాగేశ్వరి, నాగలక్ష్మి, రాధ, అనురాధ, ఉమా, రత్న, సుజాత, వాకర్స్ క్లబ్ సభ్యులు, ప్రతిరోజు యోగా చేసే యోగా మిత్రులు, వాసవి యూత్ క్లబ్ సభ్యులు ఇంకా పెద్దలు, పిన్నలు, మహిళలు, యువతీ యువకులు చాలా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు యోగ గురువులు శ్రీనివాసరావుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో శీర్షాసనం వేసి ఎమ్మెల్యే రమణమూర్తి మాస్టర్ అందరినీ ఆశ్చర్య పరచి, అందరి అభినందనలు పొందారు. యోగా గురువులు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

## విశాఖ జిల్లా వైస్సార్సీపి ఐటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా పిళ్ళా సూరిబాబు

పీఎం పాలెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి ఐటి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా జీవీఎంసీ ఆరో వార్డ్‌కు రేవళ్ళపాలెంకు చెందిన నన్ను (పిళ్ళా సూరిబాబు) నియమించినందుకు గాను వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికి, వైఎస్ఆర్సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయి రెడ్డికి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావుకి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, వైఎస్ఆర్సిపి ఐటి వింగ్ రాష్ట్ర అధ్యక్షులు పోసంరెడ్డి సునీల్ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షులు బొండా ఉమా మహేష్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై నమ్మకం ఉంచి నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి 2024 ఎన్నికలలో వైఎస్ఆర్సిపి మరల అధికారం చేపట్టే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.

## నేడు మండల సర్వసభ్య సమావేశం..

యలమంచిలి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

యలమంచిలి మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోధపు గోవిందు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అధికారి కే.అప్పలనాయుడు తెలిపారు. సమావేశానికి సర్పంచులు విధిగా హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

## టౌన్ ప్లానింగ్ అధికారుల ఇష్ట రాజ్యం.. పట్టించుకోని అధికార యంత్రాంగం..

యలమంచిలి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో టౌన్ ప్లానింగ్ అధికారులు తమకు వచ్చిన నచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా పట్టణంలో నూతనంగా గృహ నిర్మాణం చేపట్టేవారు అందరి పట్ల ఒకలా వ్యవహరించకుండా నాయకులు అండదండలు ఉన్నవారికి, స్థితి మంతులు పట్ల ఒక విధంగా వ్యవహరిస్తున్న పట్టణంలోని చర్చనీయంగా మారింది. పట్టణంలోని నూతనంగా నిర్మించే గృహాలు నిర్మాణం ప్రారంభించే ముందు మున్సిపల్ అధికారులను సంప్రదించి మున్సిపాలిటీలో స్థలానికి తగ్గట్టుగా ప్లాన్ అప్రూవల్ ను పొందుతున్నారు. కానీ నిర్మాణం చేసేటప్పుడు ప్లాన్‌లో ఉన్న విధంగా కాకుండా తమకు నచ్చిన విధంగా నిర్మాణాలను చేపడుతున్నారు. దీనిని టౌన్ ప్లానింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించవలసింది పోయి నిర్మాణాలన్నీ పూర్తయ్యాక అప్పుడు తీరిక గృహ యజమానులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు అయితే కనీసం వారి పక్కన చూడడానికి కూడా వీరికి ఇబ్బందికరంగా మారింది కనీసం వారిని ప్రశ్నించడానికి కూడా మీరు భయపడుతున్నారు. వీరికి నోటీసులు ఇవ్వడానికి కూడా అటుగా చూడటం లేదు తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అదే సాధారణ వారైతే తక్షణం వారి మీద జులుం ప్రదర్శించి నిర్మాణాలు ఆపివేస్తున్నారు. వీరికి గాని నచ్చకపోతే నిర్మించిన నిర్మాణాలను కూడా ప్లాన్ ప్రకారం లేవంటూ కూల్చివేస్తున్నారు. ఇది అందరికీ ఒకే విధంగా వ్యవహరించాలి కానీ కొందరికి ఒకలా కొందరు పట్ల వీరు వ్యవహార శైలిని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నత అధికారులు ఎలమంచిలి టౌన్ ప్లానింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి టౌన్ ప్లానింగ్ అధికారుల పట్ల చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. నిర్మాణ దశలోనే టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ నిర్మాణాన్ని ప్లాన్ ప్రకారం నిర్మిస్తున్నారా లేదా అని చూస్తే సరిపోతుందని నిర్మాణం పూర్తయ్యేక హడావుడి ఎక్కువగా చేస్తున్నారంటూ పలువురు ఆక్షేపిస్తున్నారు.

## ఘనంగా అడవి రాజులు బాబు పండుగ



గొలుగొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మండలంలో భారీ స్థాయిలో నాలుగు పంచాయతీల్లో ఒకేరోజు నిర్వహించే అడవి రాజుల బాబు పండగ ఘనంగా జరిగింది. ఛీడిగుమ్మల, ఎర్రవరం, కంతవరం పంచాయతీల నుండి భారీగా ప్రజల తరలివచ్చి ఆరిలోవ అడవిలో ఉన్న అడవి రాజులు బాబును దర్శించుకున్నారు. ఏళ్ల తరబడి ఎంతో ప్రాముఖ్యతగా జరుపుకునే అడవి బాబు పండగ ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇదే రోజు పాకలపాడు, గుండు పాల పంచాయతీలు కూడా ఆయా గ్రామాల్లో ఉన్న అడవి రాజులు బాబు గుడ్లు వద్ద నిర్వహిస్తారు. రెండు రోజులు పాటు సాగే ఈ ఉత్సవాల్లో భారీ విద్యుత్తు అలంకరణలో, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే శుక్రవారం ఉదయం నుండి రాజులు బాబు గుడి వద్దకు చేరుకొని భక్తులంతా కుటుంబ సమేతంగా తరలివచ్చి మొక్కులను సమర్పిస్తారు. ఈ పండగకు అన్ని గ్రామాలకు బంధువులతో పాటు, ఇతర ప్రాంతాల్లో పలు వృత్తులపై ఉన్న గ్రామస్తులు కూడా చేరుకొని పండగను కోలాహలంగా నిర్వహించుకుంటారు. చీడి గుమ్మల లో శుక్రవారం పలు సాంస్కృతి కార్యక్రమాలతో పాటు స్టేజ్ ప్రోగ్రాములు కూడా నిర్వహించుతున్నారు. గొలుగొండ ఎస్సై కృష్ణారావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛనీయ ప్రతికూల సంఘటనలో జరగకుండా ఏర్పాటు చేశారు. అడవి రాజులు బాబును దర్శించుకునేందుకు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి నర్సీపట్నం కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, గొలుగొండ జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు తోపాటు పలువురు ప్రముఖులు, ముఖ్య నాయకులు ఆయా గ్రామాల పెద్దలు రాజులు బాబును దర్శించుకున్నారు.

# అత్యంత వైభవంగా రథసప్తమి వేడుకలు

## వేంకటేశ్వరమెట్ట శ్రీ అలమేలు మంగమ్మ దేవాలయ ప్రాంగణంలో శ్రీసూర్యనారాయణస్వామి వారికి రథసప్తమి ఉత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



శ్రీ వెంకటేశ్వరమెట్ట శ్రీ అలమేలు మంగయ్య దేవాలయం ప్రాంగణంలో గల ఉపాలయంలోని వేంచేసి ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామివారికి అత్యంత వైభవంగా రథసప్తమి ఉత్సవాన్ని నిర్వహించారు. శ్రీ సూర్యనారాయణ స్వామివారి జయంతి రథసప్తమి సందర్భంగా ఆలయ అర్చకులు కేశవాచార్యులు, రంగ నాథాచార్యులు మంగళధ్వని వేద మంత్రములతో ఉషాఛాయ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని సర్వాంగ సుందరంగా పూలమాలలతో అలంకరించి శ్రీ వైఖానస ఆగమ సాంప్రదాయంలో ప్రత్యేక పూజలు అమ్మవార్లకు కుంకుమార్చనలు ధూపదీప క్షీరనైవేద్యము మంత్రపుష్పములు సమర్పించారు. ఆలయ ధర్మకర్త ఎల్లపు పరిక్షిత్త ఎల్లపు హేమంత్ నేతృత్వంలో రథసప్తమి వేడుకను నిర్వహించారు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ స్థానికులు పరిసర ప్రాంత వాసులు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.అనంతరం శ్రీ సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములను స్వీకరించారు.

# చిత్రకళ నైపుణ్యం అదృష్టం

## రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి నటరాజన్ గుల్జార్ యువచిత్రకారుడు ఆర్త సంఘవిని అభినందిస్తున్న గుల్జార్



విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

చిత్రకళ నైపుణ్యం అదృష్టంగా రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి నటరాజన్ గుల్జార్ అభివర్ణించారు. పెన్సిల్, సృజనాత్మక చిత్రకళలో రాష్ట్ర జాతీయ గుర్తింపు పొందిన అనకాపల్లికి చెందిన ఆర్త్ సంఘవిని సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ నటరాజన్ గుల్జార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ యువత ప్రతిభ అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జిస్తున్నందన్నారు. కేవలం పెన్సిల్ కలపై ఆసక్తితో ఏ గురువు లేకుండానే సృజనాత్మక చిత్రాలను రూపొందిస్తు అర్కిటెక్చర్ చదవుతున్న ఆర్త్ సంఘవిని మరిన్ని ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలని పేర్కొన్నారు. బుల్లయ్య కళాశాల సమీపంలో రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్థిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అయోధ్య రాములవారి పాదుకుల రథయాత్ర

## షిర్డి సాయిబాబా భజన మండల్, సేవ సమితి

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



షిర్డి సాయిబాబా భజన మండల్, సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సీతమ్మపేట దరి అయోధ్య రాములవారి పాదుకుల రథయాత్ర శనివారం సాయంత్రం ప్రారంభం కానున్నదని సాయిబాబా భజన మండలి సేవా సమితి రాజు సాయిరాం తెలిపారు.ఈ కార్యక్రమానికి రథ యాత్రకు సహకరించిన 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ సహకారంతో నిర్వ హించనున్నామన్నారు.వేరువేరు ప్రాంతంలో సాయిబాబా భక్తులు భజనలు చేయగా వచ్చిన నగదును శ్రీ రాముల వారికి వెండి పాదుకులు తయారు చేయించి భద్రచలం నుంచి బయలుదేరి41రోజులు 41నిమిసాలు ప్రతిరోజు రామభక్తుల ఇండ్లలలో భజనలు చేసి జనవరి 22న ఆయోధ్యలో బాల రాముని ప్రతిష్టాపన రోజు భక్తితో సేవ సభ్యులందరు కలసి రాములవారి కళ్యాణం, పట్టభిషేకం అంగరంగ వైభవంగా జరిపించారు. అదే విధంగా ఫిబ్రవరి 17న శనివారం సాయంత్రం 4గంటల నుంచి సీతమ్మపేట లో ఉన్న సాయిబాబా పీఠం నుంచి బయలుదేరి దుర్గాగణపతి ఆలయం వరకు శ్రీ ఆయోధ్యరాముని పాదుకుల రథయాత్ర ఘనంగా జరుగునని తెలిపారు.

# గీతంలో అంతర్జాతీయ విద్యార్థుల యువజనోత్సవం



విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అభ్యసిస్తున్న వివిధ దేశాలకు చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ విద్యార్థుల యువజనోత్సవం సంయుక్త 24 వివిధ విద్యాసంస్థల నుంచి హాజరైన విదేశీ విద్యార్థుల సమక్షంలో సందడిగా ప్రారంభమైంది. కాగా ఈనెల 16వ తేదీ వరకు జరిగే ఈ యువజోనోత్సవంలో క్రీడా పోటీలతో పాటు సంగీత నృత్య కార్యక్రమాలతో పాటు వివిధ దేశాల వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ సహితం ఏర్పాటు చేసినట్లు గీతం అంతర్జాతీయ విద్యార్థు అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరెక్టర్ డాక్టర కె పి కిషన్ తెలిపారు.సంయుక్త యువ జనోత్సవం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించే అవకాశం లభిస్తుందని,రాష్ట్రంలోని వివిధ విద్యా సంస్థల నుంచి 150మంది విదేశీ విద్యార్థులు ఈ ఉత్సవాలకు పేర్లు నమోదు చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు.కాగా యువజనోత్సవంలో భాగంగా విద్యార్థులు గీతంభారీ ర్యాలీని నిర్వహించారు.తమ తమ దేశాల జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# మితిమీరిన సాంకేతిక వినియోగంతో మానసిక సమస్యలు

## కృత్రిమ మేధ నుంచి స్మార్ట్‌ఫోన్ వినియోగం వరకు ఎన్ఏపీ సదస్సులో చర్చలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మితిమీరిన సాంకేతిక పరిజ్ఞానానిన వినియోగించడం ముఖ్యంగా సామాజిక మాధ్య మాలు కృత్రిమ మేధ, స్మార్ట్ ఫోన్‌ల వినియోగం చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు పలు రకాల మానసిక సమస్యలు సృష్టించడంతో పాటు నైపుణ్యాలను సహితం హరిస్తున్నాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న నేషనల్ అకాడమి ఆఫ్ సైకాలజీ (ఎన్ ఎ పి) 33వ వార్షిక సమావేశంలో పలువురు పరిశోధకుల పలు ఆసక్తి గల అంశాలను వెల్లడించారు రాజస్థాన్ లోని జోద్‌పూర్‌లో గల సర్దార్ పటేల్ యూనివర్సిటీ ఆఫ్ పోలీస్ పరిశోధకుడు డాక్టర్ అభిషేక్‌శర్మ మాట్లాడుతూ ప్రతి చిన్న అంశానికి కృత్రిమ మేధపై ఆధారపడటం వల్ల యువతలో సహజ నైపుణ్యాలు క్రమేపి కనుమరుగు అవుతున్నాయిని తమ అధ్యాయనం ద్వారా గుర్తించినట్లు తెలిపారు. భోపాల్ లోని జాగరణ్ లేక్‌సిటీ యూనివర్సిటీ పరిశోధకుడు వి భరమ్‌భట్ మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్ వినియోగం అధికంగా ఉన్న వారిలో వ్యక్తి గత సంబంధాలు భార్యాభర్తల మధ్య అనురాగం దెబ్బతింటోందని గుర్తించినట్లు తెలిపారు. కాగా సామాజిక మాధ్యమాల ప్రభావం వల్ల సమాజంలో ఘర్షణలు, మత కలహాలకు దారితీస్తోందని రాజస్తాన్ కు చెందిన పరిశోధకులు డాక్టర ప్రసేన్ జీత్, జ్యోతి శర్మ పేర్కొన్నారు. రాజస్థాన్ పోలీస్ శాఖతో కలిసి వివిధ సందర్భాలలో తాము జరిపిన అధ్యాయనాలను వారు ఉదహరించారు. కాగా ఈ సదస్సులో దేశంలోని యువజనాభాలో వస్తున్న మానసిక మార్పులపై సహితం పలు అధ్యాయనాలను పరిశోధకులు వెల్లడించారు ఉన్నత చదువు, ఉద్యోగాల నిమిత్తం పట్టణాలకు వచ్చే యువతలో ఒంటరితనం మానసిక సమస్యలకు కారణం అవుతోందని చివిరికి అది దర్వ్యసనాలకు ఆత్మహత్యలకు ప్రేరేపింస్తోంది ఇండోర్ లోని ఐఐఎ ఎమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రైనా ఛాజర్ పేర్కొన్నారు. కోవిడ్ 19 సమయంలో తరువాత పిల్లల మానిసిక పరిస్థితులలో వచ్చిన మార్పులపై అధ్యాయనం జరిపిన అలహాబాద్ విశ్వవిద్యాలయం ,బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం పరిశోధకులు తాము గుర్తించిన అంశాలను తెలియజేశారు. కౌమార్య దశలో ఉన్న ప్లిలలో నిద్ర లేని ఎకాగ్రత లోపించడం, తలనొపిప, కడుపునొప్పి వంటివి వారి మానసిక అంశాలు సహితం ప్రభావితం చేస్తున్నట్లు తెలిపారు. కోవిడ్ 19 సమయంలో ఉద్యోగాలు కోల్పోయిన మహిళలలో 40శాతం మంది మానసికంగా క్రుంగి పోయి పలు సమస్యలను ఎదుర్కొన్నారని వెల్లడించారు. సదస్సులో రెండవ రోజు జరిగిన చర్చలలో మనిషి మెదడుకు నిద్రలో వచ్చేకలలకు మధ్య సంబంధానిన రోజువారం జీవితంలో వాటి ప్రభావాన్ని పశ్చిమ బెంగాల్ విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగం పరిశోధకుడు డాక్టర్ అలోక నందసిన్హా ఆసక్తి కరంగా వివరించగా భగవద్గీత పఠించడం ద్వారా కలిగే ప్రయోజనాలను హార్యాన కేంద్రీయ విశ్వవిద్యాలయం పరిశోధకులు తాన్యా శర్మ, రవిపాండే వెల్లడించారు. అప్లైడ్ సైకాలజీ విభాగం అసిస్టెంట ప్రొఫెసర్ , సమావేశాల కన్వీనర్ డాక్టర్ డి రవిశంకర్ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీతో సమావేశాలు ముగుస్తాయని తెలిపారు.

# ఆధిత్యునికి అఖండ అభివాద నీరాజనం:యోగి ప్రభాకర్

విశాఖసిటీ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



మాఘశుద్ధ సప్తమి సూర్య జయంతి నీ పురస్కరించుకుని సాగరతీర నగరంలోని సౌర పీఠం లో వైభవంగా వేడుకలు నిర్వహించారు. పీఠాధిపతి యోగి ప్రభాకర్ మార్గ దర్శకం లో శుక్రవారం జరిగిన రథసప్తమి వేడుకల్లో బ్రహ్మా ముహుర్తంలో ఐదు గంటల నుండి సూర్య సుప్రభాతంతో ప్రారంభించి సూర్య అష్టకం స్తోత్రాలను ఆదిత్యహృదయం మొదలగు మంత్రాలను పఠించారు. పెద్ద సంఖ్యలో శిష్యులు, భక్తులచే సూర్యోదయ సమయంలో సూర్యబింబ ధ్యానం ,సూర్యనమస్కారాలు సూర్యునికి అభిమకంగా చేయించారు. ప్రత్యక్ష భగవానునికి షోడచోపచార పూజలు జరిపించి సూర్యునికి ఎందురుగా క్షీరాణమును వండి తీర్ధప్రసాదము భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాష్ట్ర జేఏసీ నేత ఆడారి కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

# విశాఖ నార్త్ నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జిగా అవకాశమివ్వాలని వినతి



జగదాంబ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

విశాఖ నార్త్ నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జిగా అవకాశం కల్పిచాల్సిందిగా రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాతమాజీ మంత్రి వర్యులు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావులకు వినతిపత్రంను అందచేసారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సీపీ ఐటీ విభాగం ఉపాధ్యక్షులుగా కొట్యాడ సూర్యనారాయణ

విశాఖసిటీ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



వైఎస్ఆర్‌సీపీ విశాఖజిల్లా ఐటి విభాగం ఉపాధ్యక్షులుగా కొట్యాడ సూర్యనారాయణ ను నియమిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణం తరువాత ఆయన ఆశయాల కోసం జగనన్న చేస్తున్న పోరాటంలో సూర్యనారాయణ జగన్ అన్న వెంట నడవడం మొదలుపెట్టారు.పార్టీ కి చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు 2016లో విశాఖ ఉత్తర నియోజకవర్గం సోషల్‌మీడియా అధ్యక్షులుగా పార్టీ నియమించింది. తరువాత ఆయన సేవలు ఇంకాఉపయోగించుకోవాలని ఉద్దేశ్యంతో విశాఖ జిల్లా ఐటీ విభాగం ఉపాధ్యక్షులుగా నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకంతో విశాఖజిల్లా ఐటీ విభాగం అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ,పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, తోపాటు పార్టీ ముఖ్యనాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రమాదరహిత జిల్లాగా విశాఖ రూపుదిద్దుకోవాలి

## ఆకాంక్షించిన జిల్లాకలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, డా.ఎ.రవిశంకర్

## 32 ట్రాఫిక్ మోటార్ సైకిల్లు, క్రేన్ వాహానం ప్రారంభం

జగదాంబ, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త



రాష్ట్రంలోనే విశాఖపట్నం ప్రమాదరహిత జిల్లాగారూ పుదిద్దుకోవాలని జిఆల్లకలెక్టర్ డా.ఎ.మల్లిఆర్జున, పోలస కమిషనర్ డా.ఎ. రవిశంకర్ ఆకాంక్షించారు. ఆర్‌కె బీచ్‌దగ్గర గల కాళీమాత టెంపుల్‌వద్ద ఆర్సలర్ మిట్ల్ నిప్పాన్‌స్టీల్ ఇండియా సిఎస్ఆర్ నిధులు రూ.57 లక్షలతో కొనుగోలుచేసిన 32 మోటార్ సైకిల్స్, ఒక క్రేన్ వాహనం ప్రారంభోత్సవ కార్యక్రమం విశాఖ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా హాజరై పోలీసకమిషనర్‌తోకలిసి 33 (32ప్లస్1) వాహానాలకు పచ్చజెండా ఊపిలాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లలో రూ30 కోట్లు వెచ్చించి రహదారి ప్రమాదాలు, ట్రాఫిక్‌నివారణ కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పోలీస్,జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలతో 2022సంవత్సరం రహదారి ప్రమాదాల నివారణలో రాష్ట్రస్థాయిలో జిల్లప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.ని ందుకు ట్రాఫిక్‌పోలీసుల పాత్రకీలకమని తెలిపారు. సివిల్,ట్రాఫిక్, జివిఎంసి, ఆర్ అండ్‌బి, ఎన్‌హెచ్, విఎంఆరాఢ్ఎ అధికారులు చేపట్టిన జాయింట్ తనిఖీల్లో గుర్తించిన మస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్టుచెప్పారు.రూ.150కోట్లతో 27కి.మీ మేర మారికవలస తిమ్మాపురం,ఎండాడ, బోయపాలెం తదితర రహదారి విస్తరన పనులు జరుగుతున్నాయన్నారు. వీటిలోప్రధానంగా ట్రాఫిక్ పోలీస్‌సిబ్బంది ప్రముఖపాత్రవహిస్తున్న ట్టుతెలిపారు. ఇప్పటికే ఆర్సలర్ మిట్టల్ నిప్పాన్‌స్టీల్ ఇండియా సిఎస్ఆర్ నిధులు రూ100లక్షలతో కెజిహెచ్,విక్టోరియా ఆసుపత్రుల్లో సోలార్ ప్యానల్స్ ఏర్పాటుచేశామన్నారు. చిన్నపిల్లల వసతిగేహాలుకోసం మరో రూ.60 లక్షలు వచ్చిస్తున్న సంగతిని కూడా కలెక్టర్ గుర్తుచేసారు. వీటితోపాటు సిఎస్ఆర్ కింద రూ.57లక్షలతో 33 వాహానాలను పోలీస్‌శాఖకు అప్పగించడం శుభదాయకమని, ఇందుకు సహకరించిన పోలీస్ శాఖకు అప్పగించడం శుభదాయకమని, ఇందుకు సహకరించిన ఎఎంఎన్ఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్రనాద్‌ను అభినందిస్తున్నామన్నారు. జిల్లాలో వచ్చిన సిఎస్ఆర్ నిధుల్లోఎక్కువభాగం ట్రాఫిక్, విద, పిల్లలకోసం ఖర్చు చేస్తున్నామని, త్వరలో ప్రమాదాలు లేని విశాఖకావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.పోలీస్‌కమిషనర్ డా.ఎ.రవిశంకర్ మాట్లాడుతూ జిల్లాలో ట్రాఫిక్‌క సమస్యల, ప్రమాదలనివారణకోసం ఇకపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. జాయింట్‌పోలీస్‌కమిషనర్ ఫక్కీరప్ప మాట్లాడుతూ రోజరోజుకు పెరుగుతున్న వాహన ప్రమాదాల సంఖ్య పెరుగుతుందని, దీని నిఆరణకు అనేక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.వాటిలో భాగంగా జలసేవకోసం రూ.576లక్షలతో 33 వదాహనాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎస్పీ టిఎస్సార్‌ప్రసాద్, హెచ్ఎంఎంఆర్ డిఎస్‌వర్మ, డిసిపి, ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# 18న వివేకానంద సంస్థలో శంకర్‌ఫౌండేషన్ ఉచిత కంటి వైద్యశిబిరం



జగదాంబ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద సంస్థ ఆవరణలో ఈనెల 18వ తేదీన ఉచిత వైద్యశిబిరంను శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో 18వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నాం 2గంటల వరకు నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా కంటివైద్య శిబిరం కరపత్రాలను సంఘసేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్, రౌండ్‌టేబుల్ సంస్థ ప్రతినిధి మక్సూద్ అహ్మద్ శుక్రవారం విడుదల చేసారు. కంటి చూపు సరిగా లేనివారు ద్వారం చూపు దగ్గర చూపు కళ్ళు అలికినీటి కనబడుట ఎటువంటి కంటి సమస్యలతో భాధపడుతున్న వారికి ఉచితంగా మందులు ఇస్తారన్నారు. అవసరమైన వారికి అదేరోజు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్ళి ఉచితంగా ఆపరేషన్ చేస్తారని తెలియచేసారు. ఈకార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మధుసూధన్‌రావు, శంకర్‌ఫౌండేషన్ ప్రతినిధి వై.పైడిరాజు , సంస్థ అధ్యక్షులు వి.దానయ్య, పి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీవేణుగోపాలస్వామి విగ్రహా ప్రతిష్ట



జగదాంబ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

అనంతకోటి భక్తులకోలాహలం నడుమ పెందుర్తి దరినున్న పురుషోత్తపురం ప్రధానరహదారి పక్కన నూతనంగా నిర్మించిన శ్రీసంపత్‌వినాయక, మహాలక్ష్మి సమేత శ్రీవేణు గోపాలస్వామి ఆలయంలో విగ్రహారప్రతిష్టాపన మహోత్సవం అంగరంగా వైభ వంగా జరిగింది. వేకువజాము నుండి మూలమంత్ర హోమాలు, పీఠపూజ, గర్తన్యాసం, యంత్రపూర్వక విగ్రహ కలశప్రతిష్ట, కుంభాభిషేకం వేదమూర్తులైన అందుకూరి వెంకట సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో నేత్రపర్వంగా సాగింది. అనంతరం క్రతువు పూర్తయిన తర్వాత మహాపూర్ణాహుతి ,దశదా నాలు,బలిహరణసర్వదర్శనం,చతుర్వేద స్వస్తి, మంగళహారతితో కార్యక్రమం పరిసమాప్తమయ్యింది.ఆలయకమిటి నిర్వహించిన నారాయ ణసేవలోఅసంఖ్యాకంగా భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించి స్వామివార్లఅనుగ్రహం పొందారు. ఈకా ర్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్యే అదీప్‌రాజ్, 95వ వార్డుకార్పొరేటర్ ముమ్మనదేవుడు హాజరయ్యారు. ఆలయకమిటి అధ్యక్షుడు చందుయాదవ్ సారథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# గీతంలో ఘనంగా ముగిసిన నేషనల్ అకాడమి ఆఫ్ సైకాలజీ 33వ వార్షిక సమావేశాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న నేషనల్ అకాడమి ఆఫ్ సైకాలజీ (ఎన్‌ఎపి) 33వ వార్షిక సమావేశాలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మానసిక శాస్త్రవేత్తలు, పరిశోధకులు పలూసక్తిగల అంశాలను వెల్లడించారు. మితిమీరిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ముఖ్యంగా సామాజిక మాద్యమాలు,కృత్రిమ మేధ, స్మార్ట్‌ఫోన్‌ల వినియోగం చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు పలు రకాల మానసిక సమస్యలు సృష్టించడంతోపాటు నైపుణ్యాలను సహితం హరిస్తున్నాయని సమావేశాలలో పలువురు పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేసారు.రాజస్థాన్‌లోని జోద్‌పూర్‌లో గల సర్దార్ పటేల్ యూనివర్శిటీ ఆఫ్ పోలీస్ పరిశోధకుడు డాక్టర్ అభిషేక్ శర్మ మాట్లాడుతూ ప్రతి చిన్న అంశానికి కృత్రిమ మేధపై ఆధారపడడం వల్ల యువతలో సహజ నైపుణ్యాలు క్రమేపి కనుమరుగు అవుతున్నాయని తమ అధ్యాయనం ద్వారా గుర్తించినట్టు తెలిపారు. భోపాల లోని జాగరణ్ లేక్‌సిటి యూనివర్శిఈ పరిశోధకులు వి.భరమ్‌భట్ మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్ వినియోగం అధికంగా ఉన్నవారిలో వ్యక్తిగత సంబంధాలు, భార్యాభర్తల మధ్య అనురాగం దెబ్బతింటోందని గుర్తించినట్టు తెలిపారు. కాగా సామాజిక మాద్యమాల ప్రభావంవల్ల సమాజంలో ఘర్షణలు, మతకలహాలకు దారితీస్తుందని రాజస్థాన్‌కు చెందిన పరిశోధకులు డాక్టర్ ప్రసేన్‌జీత్,జ్యోతిశర్మ పేర్కొన్నారు.రాజస్థాన్ పోలీస్ శాఖతోకలిసి వివిధ సందార్భలలో తాము జరిపిన అధ్యయనాలను వారు ఉదహరించారు. ఈ సదస్సులో దేశంలోనియువజనాభాలో వస్తున్న మానసిక మార్పులపై సహిత పలు అధ్యయనాలను పరిశోధకులు వెల్లడించారు. గీతం స్కూల్‌ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్‌సైన్సెస్‌డీన్ ప్రొఫెసర్ కామయ్యబండి, నేషనల్‌అకాడమి ఆఫ్ సైకాలజీ నూతన అధ్యక్షుడు ఎన్.త్రిపాఠి తదితరులు ప్రసంగించారు. అప్లయిడ్ సైకాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ సమావేశాల కన్వీనర్ డాక్టర్ డి.రవి శంకర్,కో కన్వీనర్ డాక్టర్ నిధిమిశ్రా,ప్రొఫెసర్ నళిని పాల్గొన్నారు. సమావేశాలలో భాగంగా ఉత్తమ పరిశోధకులకు అవార్డులను,సర్టిఫికేట్‌లను అందచేసారు. దేశంలోని ఐఐటిలు,ఐఐఎంలు, కంద్రపరిశోధన సంస్థలలు మాజీ వైస్‌చాన్సలర్‌లు,మానసిక శాస్త్రవేత్తలు 200మందికి పైగా ఈ సమావేశాలకు హాజరయ్యారు.

# యోగా విశిష్టత



విశాఖసిటీ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

యోగాతో మానసిక ఉల్లాసంతోపాటు ఆరోగ్యంపాడవకుండా ఉంటుందని యొగా మాస్టర్ జిల్లా యోగా అసోసియేషన్స్ సెక్రెటరీ ,ఓం ఉచిత యోగా సంస్థల వ్యవస్థాపకుడు చిలక వెంకట రమేష్ అన్నారు. శుక్రవారం రథసప్తమి సందర్భంగా లాస్సమ్ ఆక్సిజన్ టవర్స్ సీతమ్మధారలో 108 సార్లు సూర్య నమస్కారాలు యోగా కార్యక్రమం నిర్వహించారు. యోగా సాధకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో యోగా గురువు యోగా రాజుఓం యోగా సెంటర్ ప్రెసిడెంట్ అయిన శాంతారామ్ ఆంధ్రాయూనివర్సిటీ యోగా డైరెక్టర్ భాను కుమార్, సురేష్ బాబు, బీజేపీ స్టేట్ జనరల్ సెక్రటరీ ,సెయిల్ డైరెక్టర్ కాశీవిశ్వనాధ్, బీజేపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఎక్స్‌వైస్ ఛాన్సలర్ రామకృష్ణ యోగా విశిష్టతను తెలుపుతూ దీనీని ఉచితంగా నేర్పిస్తున్న చిలక రమేష్ ను ప్రశించించారు.

# దివాకరుని పూజకు పోటెత్తిన భక్తజనం

జగదాంబ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



గణేష్‌నగర్ ప్రాంతంలో వేంచేసియున్న శ్రీసూర్యనారాయణ మూర్తి దేవా లయంలో శుక్రవారం రథసప్తమి పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు .శ్రీయాజ్ఞ వల్క్య పరిషత్ నేతృత్వంలోని శ్రీసూర్య యాజ్ఞవల్క పీఠం సారథ్యంలో ఆదిత్యునికి ఆలయ అర్చకులు సంప్రదాయబద్దంగా విశేష పూజలు, సూర్యారాధనను నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి పోటెత్తిన భక్తజనం వేకువజాము నుంచే ఆలయం చుట్టూ ప్రదక్షిణలు గావించి భాస్కరుని స్మరణతోఆధ్యాత్మిక వాతావరణం ఇనుమడింపచేసారు.టిడిపి నేత,మాజీ మంత్రి బందారుసత్యనారాయణ,మాజీ ఎమ్మెల్యే పీలాగోవిందసత్యనారాయణ,జనసేననేత,మాజీ ఎమ్మల్యే పంచకం రమష్‌బాబు, వైసిపి నేత ద్రోణంరాజుశ్రీవత్సవ,జివిఎంసి కారొర్పరేటర్లు రాపర్తికన్నా,మ్మున దేవుడు,సేనాపతిశంకర్రావు,పీలా శ్రీనివాసరావు తదితర ప్రముఖులు హాజరై దివాకరుని అర్చించి ప్రజలుక్షంగా కోరారు.సూర్యునికి అత్యంత ప్రీతికరమైన ప్రసాదం పరమాన్నాన్ని,పులిహోరాను భక్తులకుగా వించారు.

# హైదరాబాద్‌లో స్టార్ స్టడెడ్ ప్రివ్యూలో సరికొత్త ఫ్యాషన్ ప్రదర్శన

విశాఖపట్నం ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్‌వేర్ ఫాషన్ నెక్స్ట్ ప్రత్యేక ప్రివ్యూలో ఫిబ్రవరి 10, 2024నగరంలో అత్యంత ఆకర్షణీయమైన ఫ్యాషన్ ప్రదర్శనను చూసింది ఇది డిఐనర్ జె జె వాలయా బ్రిడ్జ్ టు లగ్జరీ లైన్ జె జె వి కపుర్తలా ,ప్రముఖ నటులు మృనాళ్ ఠాకూర్ జిమ్ సర్భ్‌తో ఫ్యాషన్ సరికొత్త రూపం సంగ్రహావలోకనం అందించారు.ఫ్యాషన్ లో అగ్రస్థానంలో ఉన్న మూడు ప్రత్యేకమైన థీమ్‌ల చుట్టూ క్యూరేట్ చేయబడింది. వాండర్ లూక్స హాలిడే వేర్‌లో లగ్జరీ ఫ్యాషన్ ప్రభావాన్ని సూచిస్తుంది. గ్లాస్ గ్లామ్ అధిక ఫ్యాషన్ ప్రభావాన్ని సూచిస్తుంది. స్పాట్ లైట్ అనే వినూత్న సెగ్మెంట్ ప్రత్యేక ప్రివ్యూను కూడా ఆవిష్కరించింది. పండుగలు ప్రేక్షకులు తమను స్టైల్‌లో లీనమయ్యేలా ఆకాంక్షించే జీవనశైలి బ్రాండ్‌ల ద్వారా స్టైల్ 360ఫ్యాషన్ పాప్ ఆప్‌లను రిట్విజ్ కయాన్ వంటి ప్రఖ్యాతి కళాకారులచే సంగీత ప్రదర్శనలను ప్రదర్శిస్తాయి. పెర్నోడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెంటింగ్ ఆఫీసర్ కార్తీక్ మొహింద్రా మాట్లాడుతూ బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్‌వేర్ ఫ్యాషన్ నెక్స్ట్ ప్రారంభం అనేది స్టైల్ ప్రపంచంలోకి లీనమయ్యే గేట్‌వేగా మారడానికి మా దృష్టిలో ఒక దశను సూచిస్తుంది. ఈప్లాట్ ఫ్లారమ్ ప్రారంభానికి వేదికను నిర్దేశిస్తుంది. ఫ్యాషన్ నెక్స్ట్ ఫెస్టివల్స్ ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్తాయి. ఫ్యాషన్ నెక్స్ట్ 2024గురించి మరిన్ని వివరాల కోసం బ్లాడర్స్‌ప్రైడ్‌ఫ్యాషన్ టూర్.కమ్‌ని సందర్శించండి.


**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**

Gr.& 1st Floor, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam - 530020.

**O.A. No.1086 OF 2023**

**Between:**

**Indian Bank,** Rep.by its Chief Manager, Visakhapatnam Branch, Visakhapatnam ... **Applicant**

**And :**

**Mr. Sri Pentakota Vedha,** Door No.53-23-26, Chaitanya Nagar, Near RTC Depot, Maddilapalem, Visakhapatnam and another ... **Defendants**

**1. Mr. Sri Pentakota Vedha,** Door No.53-23-26, Chaitanya Nagar, Near RTC Depot, Maddilapalem, Visakhapatnam.

**2. Mr. Muppalla Amalendu,** S/o. J. Ramesh, Door No.55-43-78, Doctor's Colony, Seethammadhara, Visakhapatnam - 530001 **(Guarantor)**

**PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED**

WHEREAS, **O.A. 1086 of 2023** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **18.03.2024.**

WHEREAS this Hon'bleTribunal is pleased to issue summons / notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for the recovery of debts of **Rs.61,37,522/-** (Application along with copies of documents etc., Annexed)

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without prior approval of the Tribunal;

(v) You shall not be liable to account for the sale proceeds realized by sale of secured assets or other properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appeal before Presiding Officer/Registrar on **18/03/2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 13th February, 2024**

**Sd/- Signature of the Officer**
**Authorised to issue summons**

## నిరుద్యోగులకు న్యాయం- తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

### డీఎస్సీ పేరిట వైకాపా విడుదల చేసిన 6100 పోస్టులతో గిరిజనులకు ఒరిగిందేమీ లేదు -జీవో నెం.3 అమలు చేయకపోవడంతోనే గిరిజనులు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు : ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాలలో చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో గిరిజనులు నిరుద్యోగులుగా మిగిలిపో తున్నారని ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు అన్నారు. శుక్రవారం జీకేవీధి మండలంలో సంకాడ దామనాపల్లి పంచాయితీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ పేరిట వైకాపా ప్రభుత్వం విడుదల చేసిన 6100 ఉపాధ్యాయ పోస్టులతో గిరిజనులకు ఒరిగిందేమీ లేదని ఆయా ప్రయాసాలతో ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు వైకాపా ప్రభుత్వం కనీస బాధ్యత లేకుండా నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో నిర్లక్ష్యం వహించడం తగదని ఆయన ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జీవో నెం.3 వంటి అంశాలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతోనే గిరిజన నిరుద్యోగులకు ఈ దుస్థితి నెలకొందని రెండు మూడు పోస్టులు గిరిజనుల కోసం కేటాయిస్తే వేల మంది నిరుద్యోగుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. అధికార మదంతో గిరిజన నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారని తగిన శాస్తి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గిరిజన నిరుద్యోగులకు న్యాయం తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని నిరుద్యోగులు గిరిజనులు ముక్తకంఠంతో ముందుకు కదిలి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయుటకు కదం తొక్కాలని హత్యలకు, మానభంగాలకు, అరాచకాలకు ప్రాధాన్యత ఇచ్చే వైకాపా ప్రభుత్వాన్ని తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. గిరిజన ప్రాంత నిరుద్యోగులకు భవిష్యత్తు కావాలంటే బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ నారా లోకేష్ చేపట్టిన సంకారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ బలోపేతానికి వాడ వాడలో తెలుగుతనం ఉట్టిపడేలా భారీ మెజారిటీతో గెలుపు దిశగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రజలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎం.లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి ఎం.నాగేంద్ర, తెలుగు మహిళా సభ్యులు నూకరత్నం, మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్, బాలయ్య, సంకాడ గ్రామ పెద్ద పార్వతమ్మ, నూకరాజు, సాగిన రంగారావు, అధిక సంఖ్యలో మహిళలు యువతీ యువకులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్‌కు ఈ కేవైసీ తప్పనిసరి - నిర్ధేశిత సమయంలోగా అందరూ చేయించుకోవాలి

### మండల వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మండలంలో రైతులందరూ నిర్దేశిత సమయం లోగా ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన పలు గ్రామాలలో పర్యటించారు. రైతులతో మాట్లాడుతూ ఈనెల 21తో ఈ కేవైసీ నమోదు ప్రక్రియ గడువు ముగుస్తుండడంతో రైతులందరూ అప్రమత అవ్వాలని ఆయన సూచించారు. ఈకేవైసీ నమోదు చేయకపోతే పీఎం కిసాన్ పథకానికి అర్హత పొందలేరని పెండింగ్‌లో ఉన్న ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులందరూ సంబంధిత ఆర్.బి.కె ఇన్‌చార్జ్‌లను సంప్రదించి నమోదు ప్రక్రియ వేగవంతంగా చేసుకోవాలని సూచించారు.

## అరకులో దేశవ్యాప్త పారిశ్రామిక గ్రామీణ బంద్.. నిరసన ర్యాలీ

అరకులోయ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



అరకులోయలో శుక్రవారం దేశవ్యాప్త పారిశ్రామిక గ్రామీణ బంద్ జరిగింది. దీనిలో భాగంగా నిరసన, ర్యాలీ కార్యక్రమాలు జరిగాయి. దేశ వ్యాప్తంగా కార్మిక, కర్షక, ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా అరకులోయలో కార్మికులు భారీ ర్యాలీ, మానవహారం కార్యక్రమాలు చేపట్టి తమ నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్రలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పాలనలో కార్మికులు కర్ష కులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కష్టజీవులకి వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉంటూ కోట్ల రూపాయలు వారికి రాయితీలు ఇస్తున్నారన్నారు. మోటర్ డ్రైవ ర్లకు, ఓనర్లకు ఉరి తాడు వంటి 106(1) సెక్షన్లు మార్పులు చేసి ప్రమాదం జరిగితే డ్రైవర్‌కు 10 లక్షలు జరినామా 10సం.లు జైలుశిక్ష వంటి విధంగా చట్టం తీసుకొస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా మోటార్ కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, స్కీం వర్కర్లుకు కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో కార్మికులకు, రైతులకు వ్యతిరేకంగా ఉండే బిజెపికి మద్దతి స్తున్న వైసిపి టిడిపి ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మద్దతు తెలియజేస్తూ గిరిజన ప్రాంతంలో ఆదివాసీలు పండిస్తున్న పంట లకు గిట్టుబాటు ధర ఇవ్వాలని అన్నారు. గిరిజన డిఎస్సిని తక్షణమే ప్రకటించాలని, జీవో నెం.3ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.నాగమ్మ, వెంకటలక్ష్మి, గణేష్ వాయుపుత్ర మోటర్ యూనియన్ అధ్యక్షులు రాజయ్య, సహదేవ్, బలోరా లోడింగ్ ఆటో యూనియన్ కార్యదర్శి అర్జున్, చంద్రావు, ఐటిడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజు, జిసిసివర్కర్స్ సబ్బులు యూనియన్ నాయకులు సింహాద్రి, ఐకెపి యూనియన్ నాయకులు రాజ్ కుమార్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జే.భగత్‌రాం, పాల్గొన్నారు.

## వైవి సుబ్బారెడ్డికి శుభాభినందనలు తెలిపిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త

త్వరలో రాజ్యసభ సభ్యులుగా ఎన్నిక కాబోతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త, పెద్దలు వైవి సుబ్బారెడ్డికి పాడేరు శాసనసభ్యులు, ఆ పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి శుభాభినందనలు తెలిపారు. వైవి సుబ్బారెడ్డిని విశాఖపట్నంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సమస్యల పరిష్కారంలో రాజ్యసభలో తన పోరాటం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేసినట్లుగా భాగ్యలక్ష్మి తెలిపారు.

## వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శిగా కూడా సురేష్ కుమార్ నియామకం

పాడేరు,ఫిబ్రవరి16, ప్రభాతవార్త



వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించిన అనుబంధ విభాగాల రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యవర్గంలో మాజీ అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా సురేష్ కుమార్ స్థానం దక్కించుకున్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి మరణానంతరం జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడిన రాష్ట్రంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభం కాక మునుపు నుండి పనిచేస్తున్న కూడా సురేష్ కుమార్‌ని పార్టీ గుర్తించి రాష్ట్ర కమిటీలో చోటు కల్పించడం పట్ల పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. గతంలో పార్టీ క్రియాశీలక నాయకునిగా, మండల ఉపాధ్యక్షునిగా, డివిజనల్ నాయకునిగా, అరకు పార్లమెంట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఈ నియామకం పట్ల విలేకరులు ఆయనను వివరణ కోరగా సురేష్ కుమార్ స్పందిస్తూ పార్టీని గతంలో 2014, 2019 సంవత్సరాలలో పార్టీ గెలుపు కొరకు తన శక్తికి మించి పనిచేశానని అదేవిధంగా రాబోవు 2024వ సంవత్సరం సార్వత్రిక ఎన్నికలలో కూడా పార్టీ అభ్యర్థుల విజయం కోసం కంకణ బద్ధుడిగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనను గుర్తించి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డికి, జిల్లా మంత్రి, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్‌కి, పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరాజుకి అల్లూరి జిల్లా పార్టీ అధ్యక్షులు ఫాల్గుణకి అరకు ఎం.పీ మాధవికి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి హృదయపూర్వక కృతజ్ఞతలు సురేష్ తెలిపారు.

## మోటార్ వాహనాలపై నూతన విధానాలు తక్షణమే రద్దు చేయాలి

పాడేరు/పెదబయలు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



నడి రోడ్డుపై బైఠాయించిన మోటార్ యూనియన్, కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాలపై నూతనంగా ప్రవేశపెట్టిన విధానాలు తక్షణమే రద్దు చేయాలని శుక్రవారం స్థానిక మోటార్ యూనియన్ నాయకుడు సమరెడ్డి పూర్ణయ్య ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుపై నిరసన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. మెయిన్ రోడ్డుపై నిరసన చేయడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి వాహనాలు స్తంభించి పోయాయి పోలీసులు కలుగ జేసుకోవడంతో నిరసన సద్దు మణిగింది. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు గిరిజన సంఘం, అల్లూరి జిల్లా అధ్యక్షులు ధర్మన్న పడల్ కె.శరబన్నలు పాల్గొని మద్దతు ప్రకటించారు.

## 28 అంగన్వాడి పోస్టులకు మౌఖిక పరీక్ష



పాడేరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త

జిల్లాలో ఖాళీగా ఉన్న 32 అంగన్వాడి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించగా 28 దరఖాస్తులు మాత్రమే అందాయని వారికి శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కమిటీ సమావేశమై మౌఖిక పరీక్ష నిర్వహించడం జరిగిందని పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి తెలిపారు. బుధవారం సబ్ కలెక్టర్ తన చాంబర్‌లో 28 అంగన్వాడి పోస్టులకు మౌఖిక పరీక్ష నిర్వహించగా కలెక్టర్ ఆమోదం కోసం పంపినట్లు వెల్లడించారు. ఆమె మాట్లాడుతూ ఆరు అంగన్వాడి వర్కర్స్ కోసం నోటిఫికేషన్ జారీ చేయగా ఐదుగురు మాత్రమే దరఖాస్తు చేసారని, 18 అంగన్వాడి హెల్పర్స్ ఖాళీలకు గాను 15 మంది, 8 మినీ అంగన్వాడి వర్కర్స్‌కు గాను ఎనిమిది మంది దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. వారందరికీ మౌఖిక పరీక్ష నిర్వహించామన్నారు. కాగా ఒక అంగన్వాడి వర్కర్, మూడు హెల్పర్ల పోస్టులకు దరఖాస్తులు రాలేదని, వాటే భర్తీకి తిరిగి నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తరుపున ద.మోహన్ సాయిరెడ్డి, ఆయా ప్రాజెక్టుల సిడిపిఓలు పాల్గొన్నారు.

## సిహెచ్‌డబ్ల్యూల మూడు రోజుల సామూహిక నిరాహార దీక్షలు ముగింపు

పాడేరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త



పాడేరు ఐటిడి ఎదురుగా సిహెచ్‌డబ్ల్యూల మూడు రోజుల సామూహిక నిరాహార దీక్షలు ముగించగా, ఈ నెల 29న 19న ఛలో ఐటీడీఏకు పిలుపు ఇచ్చినట్లు సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. గురువారం పాడేరు ఐటిడి ఎదురుగా 14,15,16 తేదీల్లో మూడు రోజులపాటు సామూహిక రిలే నిరాహార దీక్షలు సిహెచ్డబ్ల్యులు నిర్వహించారు. 16న దీక్షలో కూర్చున్న వారిని చిన్నయపడాల్ మంగమ్మ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. అనంతరం చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ఐటిడిఏ సేవలు చేయించుకోవడం తప్ప పని చేస్తున్నా సిహెచ్‌డబ్ల్యులను వారి సమస్యలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ఐటిడిఏ అధికారులు పీవో సిహెచ్డబ్ల్యుల సమస్యలు జీతభత్యాలు ఆశ వర్కర్లుగా మార్పు చేయటం వంటివి కనీసం పట్టించుకోలేదని మండిపడ్డారు. మూడు రోజులు నిరాహార దీక్షలు చేస్తున్న కనీసం ఐటిడి అధికారులు వైద్య అధికారులు టెంట్ కిందకు వచ్చి మాట్లాడలేదని విమర్శించారు. సిహెచ్డబ్ల్యుల సత్తా ఏమిటో ఈనెల 19వ తారీఖున చలో ఐటిడీఏకు వచ్చి చూపిస్తారని చిన్నయ్య పడాల్ హెచ్చరించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందర్రావు, ఆశ సిహెచ్ డబ్ల్యూల నాయకులు మంగమ్మ పార్వతి పాల్గొన్నారు.

## సీతం గర్ల్స్ హాస్టల్‌లో రథసప్తమి వేడుకలు



మాధవధార, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో రథసప్తమిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కళాశాల కరస్పాండెంట్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు డా.బొత్స ఝాన్సీలక్ష్మి, కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొత్స ఝాన్సి లక్ష్మి విద్యార్థులకు రథ సప్తమి విశిష్ఠతను వివరిస్తూ భూమిపై జీవరాశులు సుభిక్షంగా మనగలుగుతున్నారంటే అందుకు కారణం సూర్యుడే. ఈ కారణంగానే సూర్యుడిని కనిపించే దేవుడు అని అంటారు. హిందూ సంప్రదాయం ప్రకారం మాఘ మాస శుక్ల పక్షం సప్తమి తిథి నాడు సూర్యుడు ఏడు గుర్రాల రథంపై దక్షిణాయనం ముగించి పూర్వోత్తర దిశగా ప్రయాణం చేస్తాడని ఆరోజున రథ సప్తమి జరుపుకుంటామని, సూర్యుడు ఏడు గుర్రాలు ఏడు వారాలకు సంకేతాలు. ఈ ఏడు గుర్రాలను వేదఛందస్సులు అని అంటారు. గాయత్రి, త్రిష్టుప్, జగతి అనుష్టుప్, పంక్తి, బృహతి, ఉష్ణిక్ అనే ఏడు గుర్రాల రథంపై భానుడు స్వారీ చేస్తాడు. మేషం నుంచి మీనం వరకు ఉన్న పన్నెండు రాశుల్లో ప్రయాణిస్తారు. ఈ 12 రాశులను పూర్తి చేయడానికి సూర్యరథానికి ఏడాది సమయం పడుతుంది. సూర్యజయంతి అంటే సూర్యుడి పుట్టినరోజు కాదు.. రథాన్నెక్కి సూర్యుడు సాగించే ప్రయాణం ఈ రోజు నుంచి మొదలవుతుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ సూర్యకాంతిలోని కిరణాల ప్రభావం వల్లే శరీరానికి సహజసిద్ధంగా విటమిన్ 'డి' లభిస్తుంది. సూర్యకిరణాలు శరీరంపై తప్పక ప్రసరించాలి. అందుకే వైదిక వాఙ్మయం.. సంధ్యావందనం, సూర్యనమస్కారాలు మొదలైన ప్రక్రియల్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రామమూర్తి, చీఫ్ వార్డెన్ కెప్టెన్ సత్యవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైన్స్ ప్రాజెక్టులో రాష్ట్ర స్థాయికి ఎంపికైన కె.జి.బి.వి.పాఠశాల



నక్కపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ ప్రాజెక్టులలో నక్కపల్లి కె.జి.బి.వి.పాఠశాల విద్యార్థులు భవ్యశ్రీ, రేణుక, భాను, గాయత్రిలు రూపకల్పన చేసిన సైన్స్ ప్రాజెక్టును రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారని స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ తెలిపారు. సైన్స్ ఉపాధ్యాయులు స్వర్ణలత, విజయలు చిన్నారులకు సూచనలందించి ఈ ప్రోజెక్టులను చేయించారు. మానవవనరులు లేకుండా పెట్రోల్ బంక్ నడపడంలి అనే అంశంపై ఈ ప్రాజెక్టు ఎంపిక అయిందని అన్నారు. విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకను బయటకు వెలికితీసి శాస్త్రీయ దృక్పథాన్ని అలవరిచిన పాఠశాల ఉపాధ్యాయులను గ్రామపెద్దలు, తల్లిదండ్రులు అభినందించారు. గురువారం సాయంత్రం ఈ చిన్నారులను జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ, ఉపవిద్యాశాఖాధికారి పి.అప్పారావు తదితరులు అభినందిస్తూ జ్ఞాపికలను, పరశంసాపత్రములను అందించారు. త్వరలో రాష్ట్రస్థాయిలో జరిగే సైన్స్ ప్రోజెక్టు పోటీలకు వీరు హాజరుకానున్నారని ప్రిన్సిపాల్ సలీమ్, వైస్ ప్రిన్సిపాల్ వి.నాగలక్ష్మిలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తిన కార్మిక సంఘాలు

నక్కపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మె, గ్రామీన ప్రాంత బంద్‌లో భాగంగా శుక్రవారం నక్కపల్లి మండల కేంద్రంలో నూకాలమ్మ గుడి దగ్గర నుండి అద్దాల వీధి మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా ఉపమాక రోడ్ ఆర్చి వరకు ప్రదర్శన చేపట్టారు. ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచకుండా కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదని వారు కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఒకవైపున పెట్రోల్ డీజిల్, గ్యాస్, ధరలను విపరీతంగా పెంచేసి, ప్రజల నెత్తిన భారాలు వేయడమే కాక, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. అందులో భాగంగానే దేశ సంపదను అంబానీ, అదాని వంటి కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా దోచిపెడుతుందని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ పరిపాలనలో కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు కల్పించిన నరేంద్ర మోడీ రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికుల హక్కులను కాల రాశారని ఆయన మండిపడ్డారు. అదానీ అంబానీలను కుబేరులను చేసి, రైతులను వ్యవసాయ కార్మికులను అప్పులు పాలు చేశారని ఆయన విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చారన్నారు. అంతేకాకుండా భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు సీటు 50 శాతం ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలని, కేరళ రాష్ట్ర విధానాన్ని అమలు చేయాలని అన్నారు. రైతుల రుణాలు మాఫీ చేసేందుకు రుణ ఉపశమన చట్టాన్ని చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించాలన్నారు. ఉపాధి కూలీలకు 200 పని దినాలు పెంచి, వేతనం 600 రూపాయలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఆన్లైన్ మస్టర్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు ఎం.దుర్గారాణి, ఐకెపి రంగం సత్యనారాయణ, ఆటో యూనియన్ నాయకులు స్వామి, నాగేశ్వరరావు, ఆశ యూనియన్ నాయకులు కె.లక్ష్మి, శిరీష, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎం.రాజేష్. రైతులు, మహేష్, అప్పలరాజు, స్వామి, పీక్కి రమణ, బోలోక వెంకన్న, సత్యనారాయణ బంగార్రాజు, పాల్గొన్నారు.

## నిర్వాసితులకు న్యాయం చేయండి...

### పనులు చేపట్టండి..సమావేశంలో గ్రామస్తులు వినతి

నక్కపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మా నిర్వాశితులందరకు పూర్తిస్థాయిలో ప్యాకేజీ పునరావాసం కల్పించే వరకు మా భూములలో ఎటువంటి పనులు చేపట్టవద్దని మా భూములు స్వాధీన పర్చుకోవద్దని మండలంలోని రాజయ్యపేటకు చెందిన మత్స్యకారులు రైతులు ముక్తకంఠంతో చెప్పారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ఏపీఐఐసీ గ్రామసభలో రెవెన్యూ అధికారులు రాజు కిరణ్ కుమార్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశానికి జడ్పీటీసీ గోసల కాసులమ్మ. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, గ్రామ పుజరిలు పీక్కి దేవుడు, పీక్కి తాతిలు, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, రాజయ్యపేట టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, జాతీయ మత్స్యకార సంఘం పాయకరావుపేట నియోజవర్గం అధ్యక్షులు పిక్కి కోదండరావు నక్కపల్లి మండల అధ్యక్షులు వాసుపల్లి శివ, గ్రామ శాఖ అధ్యక్షులు మైలపల్లి ప్రసాద్ ఎం.రాజేష్, పీక్కి రమణ, మైలపల్లి మహేష్, మడత రాంబాబు, మఠం సూర్యనారాయణ, కారె తాతాజీ, డి.సూరిబాబు, బొందలపు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు ప్రారంభించిన కాసులమ్మ



నక్కపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన మండలంలోని రాజయ్యపేటలో నూకతాత జాతర మహోత్సవాలు సందర్భంగా 2010 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. అప్పటి మిత్రులైన కీర్తిశేషులు రంగాల జగదీష్, ఎరిపల్లి నూకరాజు (బడ్డియ్య)ల జ్ఞాపకార్థంగా ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను జడ్పిటిసి గోసల కాసులమ్మ బ్యాటింగ్ చేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా శుక్రవారం ప్రారంభించారు. స్నేహితుల కోసం ఇటువంటి గొప్ప కార్యక్రమం చేయడం మరి కొంతమందికి స్ఫూర్తిగా మిగులు తుందని కాసులమ్మ అన్నారు. రాజయ్యపేట ఎంపిటిసి పిక్కిసత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు మడదా రాంబాబు పిక్కి తాతీలు కారే తాతాజీ గ్రామ పూజారులు తాతీలు, దేవుడు, నాగరాజు, జనసేన పార్టీ అధ్యక్షులు పీక్కి కోదండరావు, పీక్కి చిన్నారి, మద్దు నూకరాజు, మైలిపిల్లి మహేష్ బాబు, మైలపల్లి బైయ్యన్న, వైస్ ప్రెసిడెంట్ పిక్కి కొండలరావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ సిరిపిల్ల అప్పలరాజు, వాసపల్లి శివాజీ పీక్కి స్వామి, పీక్కి కోటి, యజ్జల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైకాపా బీసీ కమిటీలో కమిటీలు పేటకు పెద్దపీట..

### జిల్లా ఉపాధ్యక్షులుగా గొర్ల గోవిందు



నక్కపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి బీసీ సంఘం కమిటీలో పాయకరావుపేట నియోజకవర్గానికి పెద్ద పీట వేశారు. జిల్లా అధ్యక్షుడిగా కోటఊరట్ల మండలానికి చెందిన పైల రమేష్ కమిటీలో జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని సీతంపాలెంకు చెందిన గొర్ల గోవిందులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ నాయకత్వంలో నియమించినందుకు జిల్లా బీసీ సంఘంలో ప్రాధాన్యత కల్పించేందుకు కృషిచేసి ప్రోత్సహించిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ లకు కృతజ్ఞతలు తెలుపుతూ 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని గోవిందు తెలిపారు. వీరితోపాటు వైబోయిన సత్యనారాయణ, కే.గంగరాజు, కోసెట్టి లోవరాజులను కార్యదర్శులుగా సహాయ కార్యదర్శిగా పి.నానాజీ, పిక్కి నూకరాజు, ఎం.వరహాలబాబులను నియమించారు. వారి నియామకానికి కృషిచేసిన పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు ప్రస్తుత సమన్వయకర్త కంబాల జోగులు, రాష్ట్ర మంత్రులు గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు, డివి సూర్యనారాయణ రాజు, దత్తుడు బాబురాజులతోపాటు వీసం రామకృష్ణ, చిక్కాల రామారావు, సీరం నరసింహ మూర్తి, బొలిశెట్టి గోవిందు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేటలో గొల్ల బాబురావుకు ఘన స్వాగతం....





నక్కపల్లి /పాయకరావుపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావును ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యసభకి ఎంపిక చేసిన సందర్భంగా నామినేషన్ వేసి నియోజకవర్గానికి రావడంతో కాకినాడ జిల్లా తుని రైల్వే స్టేషన్ వద్ద కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. జగన్మోహన్ రెడ్డి బాబురావు నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం కల్పించడం ఇది ఒక గొప్ప చరిత్ర అంటూ జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. ఆయనతో పాటు స్వాగతం పలికిన వారిలో జిల్లా, మండల, పార్టీ నాయకులు లంకా సూరిబాబు, ఇస్సారపు పార్వతి, తాతారావు, శ్రీపతి రాజు, దగ్గుపల్లి సాయి, దేవరపు రాజేష్ ఖన్నా, జగత భవాని, శ్రీనివాస్, జనపరెడ్డి శేషారత్నం సూరకాసులు గోవిందు, గొర్ల బాబురావు, మాతా గురునాథరావు, నీలాద్రి, పోలిశెట్టి పెద్ద ఈశ్వరరావు, లోడగల చంద్రావు, సోషల్ మీడియా పాయకరావుపేట నియోజకవర్గపు ఇంచార్జ్ కుంకుపూడి రామకృష్ణ, గొర్ల నాగప్పల రాజు, అల్లు రమణ, పార్వతి, గొర్ల నరసింహామూర్తి, మెరుగు కొర్లయ్య, దేవరపు సత్తిబాబు, ఎరుపల్లి నగేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా బాల వినాయకుని ఆలయ వార్షికోత్సవం

### తరలివచ్చిన భక్తులు ..భారీ అన్న సమారాధన

నక్కపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణంలో గల గాంధీ నగర్ వద్ద ఉన్న బాల వినాయక స్వామి ఆలయ 13వ వార్షికోత్సవం శుక్రవారం వేలాది మంది భక్తుల నడుమ ఘనంగా జరిగింది. ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు హెూమం, పురోహితులు భక్తుల సమక్షంలో వేద మంత్రాలు నడుమ నిర్వహించారు. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు సోమవారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ వార్షికోత్సవ సహకరించిన దాతలను అభినందించారు.

## సి.బి.సి.ఐ ఓఆర్.టి.ఐ ఫోరమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సేనాపతి లోవరాజు



నక్కపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన సేనాపతి లోవరాజును కంట్రోల్ బోర్డ్ ఆఫ్ కరప్షన్ ఇన్ ఆక్టోపస్ ఆర్.టి.ఐ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించబడ్డారు. రాష్ట్ర అధ్యక్షుడు కుప్పిలి శివ ప్రసాద్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వి.వి. సత్యనారాయణ చేతుల మీదగా అనకాపల్లి జిల్లా, ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డులో సేనాపతి లోవరాజుకి పదవి బాధ్యత నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలపై పోరాటం చేస్తానని సేనాపతి లోవరాజు స్పష్టం చేశారు. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలోనూ స.హా చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆ దిశగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీబీసీఐఓ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## శంఖారావం సభను జయప్రదం చేయండి: పార్టీ శ్రేణులకు అనిత పిలుపు...

నక్కపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్ల కేంద్రంగా ఈనెల 20వ సాయంత్రం మూడు గంటలకు జరిగే లోకేష్ బాబు శంఖారావం సభ విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అధ్యక్షతన క్రిష్ లేఔట్ వద్ద జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కోరారు. ఈ సభ విజయవంతంపై టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, శ్రేణులతో సమావేశం చర్చించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ టిడిపి క్లస్టర్ ఇంఛార్జిలు, బూత్ ఇంఛార్జిలు, కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు. శంఖారావం సభ విజయవంతం కోసం శాయశక్తులా ప్రయత్నం చేయాలని, టిడిపి శ్రేణులు అన్నిటినీ కలుపుకుపోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికలలోపు నియోజకవర్గస్థాయిలో జరగబోయే అన్ని మీటింగ్‌లు విజయవంతం చేయడానికి కావలసిన భవిష్యత్ ప్రణాళికల గురించి శ్రేణులకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది. ఈ మీటింగ్‌లో నాయకులు ముఖ్య నేతలు కార్యకర్తలు క్లస్టర్ ఇంఛార్జిలు, బూత్ ఇంఛార్జిలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ నాయకులు వినోద్ రాజు, గొర్ల రాజబాబు, కురందాసు నూకరాజు, మద్దూరి నారాయణరావు, అయినంపూడి అప్పలరాజు ఉన్నారు.



పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, రాజ్యసభ సభ్యులుగా నామినేషన్ వేసి తిరిగి వచ్చిన సందర్భంగా నక్కపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన దృశ్యం...
(నక్కపల్లి, ప్రభాతవార్త)

## సూకూరుపుట్టు గ్రామంలో ఘనంగా రథసప్తమి మహోత్సవాలు

పాడేరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త



శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి మహోత్సవాలు పాడేరు మండలం సూకూరుపుట్టు గ్రామం(సూర్యనగరం)లో విశ్వహిందూపరిషత్ కార్యదర్శి కూడా రామకృష్ణ పరమహంస ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా జరిగాయి.రథసప్తమి పండుగ సందర్భంగా సూకూరుపుట్టు గ్రామంలో ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామి దేవా లయంలో ప్రత్యేక పూజలు హోమాలు,యజ్ఞం నిర్వ హించారు.రథసప్తమి కావడంతో సూర్యనారాయణ దేవాలయాన్ని వేలాది మంది భక్తులు స్వామి వారి దర్శనానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆల యం ప్రాంగణంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే సూర్యనారయణ స్వామి వారి మాలధారన చేసిన స్వాములు ఇరు ముడులతో ఊరేగింపుగా వచ్చి ఆలయం వద్ద ఇరుముడులను విడిచారు.అనంతరం రథసప్తమి సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన వేలాది మంది భక్తులకు నిర్వాహకులు అన్నసమరాధన కార్యక్రమం ఏర్పాటు చేసారు.



### 18న ఆంధ్రా వనవాసీ కళ్యాణఆశ్రం ఆధ్వర్యంలో

## పాడేరు ఎబివిపి హైస్కూల్ వద్ద మెగా వైద్యశిబిరం

పాడేరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త

ఈనెల 18వ తేదీనఆంధ్రా వనవాసీ కళ్యాణ ఆశ్రం పాడేరు శాఖా ఆధ్వర్యంలో మెగావైద్య శిబిరం పాడేరు విజ్ఞాన భారతి(బివికె) హైస్కూల్ వద్ద ఉదయం 10 గంటల నుంచి నిర్వహిం చనున్నామని నిర్వాహకులు నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరానికి విశాఖపట్నం,చోడవరం వివిద కార్పోరేట్ ఆస్పత్రులకు చెందిన అన్ని రకాల వైద్యనిపుణులు హాజరుకానున్నారన్నారు.వైద్య శిబిరానికి వచ్చే గిరిజనులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేస్తారన్నారు.అంతే కాకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,కేన్సర్,స్త్రీ సం బందించిన వ్యాధులను పరీక్షించి అవసరమైన వైద్యపరీక్షల కోసం విశాఖపట్నం తీసుకువెళ్లి ఉచితంగా వైద్యపరీక్షలు అందజేయనున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ మెగా వైద్య శిబిరాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేసారు.మరిన్న వివరాలు కోసం నిర్వాహకులు కోరారు.

## గిరిజన విద్యార్ధి సంఘం అధ్యక్షులు, ఆదివాసీజెఏసి నాయకులు బూడి దేసుమన్ హఠాత్ మరణం

### గిరిజన ఉద్యమాలను సుమన్ మరణంతో తీరనిలోటు .. పాడేరులో అంతిమ యాత్ర

పాడేరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:



గిరిజన విద్యార్ధి సంఘం జిల్లా అధ్యక్షులు,ఆదివాసీ జెఏసి నాయకులు బూడిదే సుమన్ కిడ్ని సమస్యతో విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు.గిరిజన యువకుడు డిగ్రీ చదువుతూ గిరిజన హక్కులు,చట్టాలు అమలుపై అలాగే విద్యార్ధుల సమస్యలపై ఉద్యమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళుతున్న తరుణంలో గిరిజన యువకుడు హఠాత్తుగామరణించారనే వార్త గిరిజనుల్లో తీవ్ర విషాదం నెలకొంది.విద్యాభ్యాసం చేస్తూ గిరిజను హక్కులు,చట్టాలు అమలుపై ఉద్యమాలు చేస్తూ జివిఎస్‌యునాయకులుడుగా అలాగే జెఏసి నాయకుడుగా తనదైన శైలీలో ఉద్యమాలను ముందుకు తీసుకువెళుతూ సుమన్ ఎంతో శ్రమించాడు.జిఒ నెంబర్-3 రద్దు,1/70 చట్టం అమలుకై మన్యంలో చేపట్టిన ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ గిరిజన యువతకు ఆదర్శంగా నిలిచిన బూడిదే సుమన్ మరణం గిరిజన విద్యార్ధి సం ఘానికి,జెఏసికి తీరని లోటు.గిరిజన సమస్యలుపై ఏ సంఘం ఉద్యమానికి పిలుపునిచ్చినా తాను ముందుండి నడిపించడానికి ఎంతో ఉత్సహంగా ఉండే సుమన్ హఠాత్తుగా రెండు కిడ్నీలు ఫెయిల్ కావడంతో అత్యవసర చికిత్సలు నిమిత్తం విశాఖ కెజిహెచ్‌కు వెళ్లగా కిడ్నీలు మార్పుకు ఏడు లక్షల వర కూ ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో కిడ్నీల దాతల కోసం ప్రయత్నించారు.అంతే కాకుండా వందేమాతరం శ్రీనన్న అనే యువకుడు ముందుకు వచ్చి పలువురు వద్ద సుమన్ ఆరోగ్య పరిస్థితులపై వివరించి కొంత మేరకు నిధులు కూడా సమీకరించారు.అయితే సకాలంలో కిడ్నీలు మార్పు జరగకపోవడం వలనే ఉద్యమ యువ నాయకులు బూడిదే సుమన్ పరిస్థితి విషమించడంతో శుక్రవారం కెజిహెచ్‌లో మృతి చెందారు.అయితే సుమన్ మృతి చెందటంతో గిరిజన యు వకులు,ఉపాధ్యాయ,ఉద్యోగ,విద్యార్ధి సంఘాలు,వివిద సంఘాలు,జెఏసి నాయకులు,విద్యార్ధులు తీవ్ర ధిగ్భ్రాంతికి గురయ్యారు.సుమన్ మృతి పై పలువురు సుమన్ కుటుంబానికి సంతాప సానుభూతి వ్యక్తం చేసారు.కెజిహెచ్‌లో మృతిచెందిన సుమన్ పార్ధివాదేహాన్ని శుక్రవారం సాయంత్రం పాడేరు గిరిజన విద్యార్ధి సంఘం భవనం వద్దకు పలువురు సందర్శనార్ధం తీసుకువచ్చారు.సుమన్ పార్ధివాదేహం వద్ద జెఏసి జిల్లా కన్వీనర్ రామారావుదొర,ఉపాధ్యాయులు,విద్యార్ధి సంఘాలనాయకులు,ఉద్యో గ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,వివిద ప్రజా సంఘాలు,వామపక్షాల అనుబంధ సంఘాలు విద్యార్ధులు సుమన్ పార్ధివాదేహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జివిఎస్‌యు భవనం నుంచి తలారిసింగి వరకూ సుమన్ పార్ధివాదేహాన్ని అంతిమయాత్ర నిర్వహిస్తూ సుమన్ స్వగ్రామమైన పెదబయిలు మండలం బొంగరం పంచాయితీ వంచుర్బ గ్రామానికి తరలించా రు.ఈనెల 17వ తేదీ శనివారం స్వగ్రామంలో అంత్యక్రియలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.



## తంటికొండ ఫ్యామిలీ డాక్టరులో 40 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం తంటికొండ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో 40 మందికి వైద్యపరీక్షలుచేసి మందులను ఇవ్వడం జరిగిందని రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.నాగార్జున తెలిపారు.17 తేదీన రాజవొమ్మంగి పంచాయతీ సూరంపాలెం గ్రామంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని డా.నాగార్జున అన్నారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, యం.యల్.హెచ్.పి లక్ష్మణ్,ఎఎన్ఎమ్ సన్యాసమ్మ, 104 డిఇఒ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు కోనా అమ్మిరాజు, ఎస్.దుర్గ పాల్గొన్నారు.

## చలో విజయవాడకు అనుమతులు లేవంటూ నోటీసులు జారీ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త





ఈనెల 18 తేదీన విజయవాడ ధర్నా చౌక్ వద్ద సిపియస్ రద్దు కోరుతూ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త కార్యక్రమానికి ప్రభుత్వ అనుమతులు లేవంటూ ముందస్తుగా పోలీసులు నోటీసులు జారీ చేసినట్లు మండల యుటిఎఫ్ అద్యక్షులు దాసరి పైడిమల్లి తెలిపారు. మండలంలో 30 మందికి నోటీసులను జారీ చేసారని పైడిమల్లి అన్నారు.

## నియోజకవర్గంలో 1630 జన్‌మన్ పథకంలో ఇళ్లు మంజూరు

### గృహ నిర్మాణశాఖ ఇఇ రవికుమార్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో జన్‌మన్ పథకంలో 2023 ..24సం.లో భాగంగా 1630 యిళ్ళు మంజూరయ్యాయని రంపచోడవరం గృహ నిర్మాణ శాఖ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్ రవికుమార్ తెలిపారు. మండలాలు వారీగా వివరాలు ఇలా ఉన్నాయి .దేవీపట్నం..132 యిళ్ళు, మారేడుమిల్లి ..135 యిళ్ళు,రంపచోడవరం..121 యిళ్ళు, వై.రామవరం 41 యిళ్ళు,అడ్డతీగల..247యిళ్ళు,గంగవరం..77 యిళ్ళు, రాజవొమ్మంగి.. 524యిళ్ళు, చింతూరు..131 యిళ్ళు, కూనవరం 152 యిళ్ళు, వి.ఆర్.పురం.. 70 యి ళ్ళు కలిపి 1,630 యిళ్ళ మంజూరు అయ్యారన్నారు. 270 మంది లబ్దిదారులకు ఒకొక్కరికి రూ.70 వేలు వంతున నగదు జమ అవ్వడం జరిగిందన్నారు. 1263 యిళ్ళుఇంకా మొదలు కాలేదన్నారు. 119 గృహ నిర్మాణ పనులు వివిధదశల్లో ఉన్నాయని ఇఇ వెల్లడించారు.ఈకార్యక్రమంలో అడ్డతీగల డిఇ యం.వి.నరసింహారావు, వెంకటరాజు, వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముసిడిపాలెంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన పరదేశమ్మవారి జాతర

మాకవరపాలెం, ఫిబ్రవరి16, ప్రభాతవార్త



ముసిడిపాలెం శ్రీశ్రీశ్రీ పరదేశమ్మపండుగ మహోత్సవం కార్యక్రమం అంగరం వైభవేపేతంగా ప్రారంమయ్యింది. ఈమేరకు గురువారం రాత్రి అమ్మవారి జాతరలో భాగంగా గరగలను ఊరేటింపు కార్యక్రమంలోఅత్యంత సోబాయమానంగా సాగింగింది.ప్రతీఏటా మఘమాసం ఫౌర్ణమి రోజున జరిగే అమ్మవారి పండుగలకు 9రోజులు మందుగా అమ్మవారి ప్రతీగా భావించే గరగులతో నవరా త్రులు ఉత్సవాలు నిర్వహించడం అనవాయితీ మారింది. దీనిలో భాగంగా గురువారం రాత్రి అమ్మవారి జాతర గ్రామ పెద్దలు లగుడు శ్రీనివాసరావు లడుగు సత్తిబాబు అధ్వర్యంలో ప్రారంభమయిన అమ్మవారి ఉత్సవాలు నవరాత్రులు జరుగుతాయన్నారు. మాఘఫౌర్ణమి ఫిబ్రవరి 23తేది శుకవారం అమ్మవారి పండుగ కడు రమ్మంగా నిర్వహించేందుకు నిర వ్యాహుకులు ఏర్పాట్లు చేసా రు. అదే రోజు అమ్మవారి జాతరలో పలు సాంస్రృతి కార్యక్రమాలతో పాటు మిలు మిట్లు కురిపించే విధ్యుత్ దిపాలంకణ ప్రత్యేక అకర్షణగా నిలుస్తునందని .అమ్మవారి అలయ ప్రాంగణంలో భారీ మందుగుండు సామగ్రి ఏర్పాటు చేసినట్లు నిర్వహుకులు శ్రీనివాసరావు సత్తిబాబు తెలిపారు.

## జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా కన్నూరినాయుడు

మాకవరపాలెంఫిబ్రవరి16 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సిపి యువజన విభాగం ఉపాధ్యాక్షులుగా కన్నూరి నాయుడు (బంకునాయుడు) ను నియమిస్తూ పార్టీ కార్యాయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈమేరకు శుక్రవారంపార్టీ కార్యాలయం నుంచి నేరుగా యువనాయకులు బందు నాయుడుకు ఉత్తర్వులు అందినట్లు తెలిపారు. మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెం గ్రామానికి చెందిన కన్నూరినాయుడు వైఎస్సార్‌పార్టీ అవిర్భావం నుంచి పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ నలుగురిలో మంచి గుర్తింపు పంపాదించారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను అత్యంత సన్నిహితుడుగా మెరుగుతూ నియోజవర్గ నాయకులతో సంత్ సంబందాలు కలిగిన బంకునాయుడు పార్టీలో మంచి గుర్తింపు సంపాధించాడు.ఎమ్మెలే య్ గణేష్ ముఖ్యఅనుచరుల్లో ఒక్కరైన నాయుడు గత సార్వత్రిక ఎన్నికల్లో తనదైన భూమి ఫోషించి, పెట్ల ఉమాశంకర్ గణేష్ విజయానికి తనవంతుగా కృషిచేసారు. దీనిలో భాగంగా పార్టీలో నాయుడు పనిచేస్తున్న తీరును గమనించిన పార్టీ అధినాయకత్వం దృష్టిలో గుర్తింపు సాధించారు. ఈసందర్భంగా కన్నూరినాయుడు(బంకునాయుడు) స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తనకు జిల్లాస్థాయిలో యువజన విభాగం నుంచి గుర్తింపు ఇచ్చిన నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్‌కు జిల్లా,రాష్ట్రస్థాయి పార్టీనాయకులను అభినందనలు తెలిపారు. వైసిపి అనకాపల్లి జిల్లా యువజన విభాగంగా ఉపాధ్యక్షులుగా తనకు అప్పగించిన గురుతన భాధ్యతను పార్టీ వచ్చే ఎన్నికల్లో తనవంతు కృషి నిర్విరామంగా చేస్తానన్నారు.ఇటువంటి భాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే గణేష్‌కు తాను హృదయపూర్వకంగా అభినందనలు చేస్తున్నట్లు తెలిపారు.బంకునాయుడు జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమించడం పట్ల మండల ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మండలపార్టీ అద్యక్షులు రుత్తల శ్రీనివాసు వైసిపి నాయకులు చిటికిల వెంకటరమణ బొడ్డేటి వెంకటరమణ పెట్ల బద్రాచలం మూకలబాలకృష్ణ పోతలవెంకునాయుడు బొడ్డుగోవిందరావు మండలంలోని పలువురు ఎంపిటిసి సభ్యులు సర్పంచ్‌లు అభినందనలు తెలియజేసారు.

## లేదు 'కక్ష'..అంతకుమించి లేనేలేదు జాతి'వివక్ష'..!

### వైరాన్ని మరిచి వానర, శునకాల పరాచకాలు

కొయ్యూరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త



ఒకేజాతిగా ఉన్న మానవులు స్వార్ధప్రయోజనాలతో ఒకరిపైఒకరు కక్షలు ,కార్పణ్యాలు పెంచుకుని నిత్యం తగవులాడుకుంటున్న వేళ,వేర్వేరుజాతుల్లో పుట్టినప్పటికీ శున కాలు ,వానరులు ఎటువంటి జాతివైరంచవివక్ష,కక్ష లేకుండా ఆనందంగా కలిసి ఆడుకుంటున్న అరుదైన దృశ్యం చూపరులకు కనువిప్పుగా క(అ)నిపించింది. మండలకేంద్రంలో గతకొన్ని సంవత్సరాలుగా కోతులబెడద ఎక్కువైన సంగతి విధితమే. ఒక దశలో ఈ కోతులను వేటాడటానికి కుక్కలను కూడా స్థానికపెద్దలు రప్పించిన సంధర్భాలున్నాయి. తొలుత కుక్కలను చూడగానే కోతులు పరారయ్యేవి. అయితే రానురాను కుక్కలకు కూడా కోతులు భయపడటం మానేసాయి. దీనితో చేసేదిలేక స్థానికులు చేతులెత్తేసారు.అయితే బద్ధ శత్రువులుగా ఉండాల్సిన కోతులు,కుక్కలు ఇప్పుడు ఏకంగా కలిసి,మెలసి ఉండటం ,పరా చకాలాడుకోవడం చూపరులను ఒకింత విస్మయానికి గురిచేస్తున్నప్పటికీ, అవి ఎటువంటి జాతి వైర ంలేక కలిసిమెలసి ఉండటం, నిత్యం కీచులాడుకునే మానవజాతికి మరొకింత కనువిప్పు కలిగిస్తోంది.

## తాగునీటి ఎద్దడి నివారణకే ప్రాధాన్యత..!

### రూ.23లక్షలతో వాటర్ ట్యాంకుకై శంఖుస్థాపనచేసిన ఎంపిపి రమేష్

కొయ్యూరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త



గ్రామాల్లో తాగునీటి ఎద్దడినివారణకే అధికప్రాధాన్యతనిస్తున్నట్టు ఎంపిపి బడుగురమేష్ అన్నారు.శుక్రవారం మండలంలోని చీడిపాలెం పంచాయితీ, శింగవరంలో రూ.23 లక్షల నిధులతో నిర్మించనున్న జల్‌జీవన్‌మిషన్ వాటర్‌ట్యాంకు నిర్మాణానికిగాను ఆయన స్థానిక సర్పంచ్ నత్తూరుసోమన్నదొర,ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతోకలిసి శంఖుస్థాపన చేసారు.ఈ సంధర్భంగా ఎంపిపి బడుగురమేష్ మాట్లాడుతూ-ఇప్పటికే మండలంలోని పలుపంచాయితీల్లో జల్‌జీవన్‌మిషన్ ద్వారా తాగునీటిని అందిస్తున్నట్టు వేసవిదృష్ట్యా గ్రామాల్లో తాగునీటి కొరద ఏర్పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్‌జెఇ విశ్వతేజ,పలువురు వార్డుమెంబర్లు,గ్రామపెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

## 19న వాలంటీర్లకు వందనం.. దక్కనున్న గౌరవం!

### సేవావజ్ర, సేవారత్నలకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిచే సన్మానం

కొయ్యూరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త



ఈనెల19న మధ్యాహ్నం 3గంటలకు మండలపరిషత్ కార్యాలయంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ లాలంసీతయ్య శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి విచ్చేసి, సేవావజ్ర,సేవారత్నలుగా ఎంపికైన వాలంటీర్లను సన్మానించనున్నట్టు వివరించారు. కాగా మండలంలోని 312మంది వాలంటీర్లలో ఇద్దరు సేవావజ్ర, ఐదుగురు వాలంటీర్లు సేవారత్నలుగా ఎంపికవగా, మిగిలిన 305మందిని సేవామిత్రలుగా గౌరవించనున్నట్టు వివరించారు. కాగా సేవావజ్రలకు రూ.45వేలు చొప్పున, సేవారత్నలకు రూ.30వేలు చొప్పున, సేవామిత్రలకు రూ.15వేలు చొప్పున నగదుపురస్కారం అందించనున్నట్టు ఎంపిడిఒ లాలంసీతయ్య వివరించారు. ఈ వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి మండలంలోని అందరు ప్రజాప్రతినిధులు,అధికారులు విధిగా హాజరుకావాలని ఎంపిడిఒ కోరారు.

## రేపు 'మంప'లో ధ్యానశక్తిక్షేత్రం ప్రారంభం

కొయ్యూరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త

ఈనెల18 ఆదివారం మండలంలోని మంపలో ధ్యానశక్తిక్షేత్రాన్ని (పిరమిడ్)ను సీనియర్ పిరమిడ్ మాస్టర్ సిహెచ్ మాధవి చేప్రారంభించనున్నారు.ఆరోజు ఉదయం 10గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు నిర్వహించనున్న ఈ క్షేత్రంలో ధ్యానము,ఆత్మజ్ఞానముపై బోధన చేయనున్నారు. అ లాగే మధ్యాహ్నం భోజనసదుపాయం కూడా కల్పించనున్నారు.ఈ కార్యక్రమానికి అందరూలేనంటూ ఇప్పటికే కరపత్రాల ద్వారా మండలంలోనేకాక చుట్టుప్రక్కల మండలాల్లోముమ్మరప్రచారం నిర్వహిస్తున్నారు.

## దేశ వ్యాప్తంగా 200 ప్లస్ సేల్స్ టచ్పాయింట్లు

ఆరిలోవ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

రెండేళ్లలో లక్ష విక్రయాలను అధిగమించిన అనంతరం స్కోడా ఆటో ఇండియా అత్యధికంగా విక్రయమైన తన ఫైవ్-స్టార్ సేఫ్, క్రాష్-టెస్టెడ్ సెడాన్ స్లావియా స్టైల్ ఎడిషన్ ను పరిచయం చేస్తోంది. ఈ సందర్భంగా ఉత్పత్తి గురించి స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా మాట్లాడుతూ స్లావియా స్టైల్ ఎడిషన్‌ను వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తయారు చేశామని తెలిపారు. టాప్-ఆఫ్-ది-లైన్ స్టైల్ వేరియంట్ ఆధారంగా తయారు చేశామని, కేవలం 500 యూనిట్లలో చాలా పరిమిత సంఖ్యలో అందుబాటులో ఉంటుందన్నారు. మొత్తం 500 7-స్పీడ్ డీఎస్జీ ఆటోమే టిక్ గేర్బాక్స్ జతచేయబడిన 1.5 టీఎస్ఐ ఇంజిన్ ప్రత్యేకంగా వస్తాయి, ఈ 500 కార్లలో ప్రతి ఒక్కటి కూడా క్యాండీ వైట్ లేదా బ్రిలియంట్ సిల్వర్ లేదా టోర్నాడో రెడ్ పెయింట్ ఆప్షన్లతో మాత్రమే ఉంటుందన్నారు. వినియోగదారులనికి తక్కువ నిర్వహణ ఖర్చులను మెరుగు పరిచేందుకు అనేక నిర్వహణ, సేవా ప్యాకేజీలతో వస్తుందన్నారు. భారత దేశం వ్యాప్తంగా 200 ప్లస్ సేల్స్ టచ్పాయింట్లలో అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా గదర్-2

ఆరిలోవ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఎమోషనల్ ఎంటర్టైనర్ గదర్ 2, ఫిబ్రవరి 18 ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్నదని మీడియా ప్రతినిధి తెలపారు. అనిల్ శర్మ దర్శకత్వంలో 2001లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'గదర్ ఎక్ ప్రేమ్ కథ' కు సీక్వెల్గా ఈ సినిమా తెరకెక్కిందని బాలీవుడ్ యాక్టర్స్ సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష శర్మ నటించిన ఈ చిత్రం 1971 ఇండో - పాకిస్థాన్ యుద్ధంలో తారా సింగ్ (సన్నీ డియోల్) ప్రయాణమే ప్రధాన ఇతివృత్తంగా తెరకెక్కిందని, జైలులో ఉన్న తన కుమారుడు చరణ్జీత్సింగ్ (ఉత్కర్ష్ శర్మ) ను రక్షించడానికి పాకిస్థాన్ నుంచి తిరిగి వచ్చిన తారా సింగ్ ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడు అనేది ఈ సినిమా కథని థియేట్రికల్ రిలీజ్సక్సెస్ తర్వాత ఫిబ్రవరి 18న సాయంత్రం 5.30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్న గదర్ 2 ప్రేక్షకులకు అదిరిపోయే వినోదాన్ని పంచడానికి సిద్ధమైందన్నారు.

## వైవిధ్యమైన అనుభవాలతో సెవెన్‌అప్ నూతన ప్రచారం విడుదల

జగదాంబ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

క్లియర్ రిఫ్రెషింగ్ డ్రింక్, సెవెన్‌అప్ ఆహ్లాదకరమైన మలుపుతో వినియోగదారులకు వైవిధ్యమైన అనుభవాలను మళ్లీ పునరావిష్కరించడానికి సిద్ధపడింది. ఈ పానీయాల బ్రాండ్, తమ బ్రాండ్ అంబాసిడర్‌లు, రష్మిక మందన్న అనిరుథ్ రవిచందర్‌లతో కలిసి ఒక సరికొత్త ప్రచారాన్ని తీర్చిదిద్దింది. ఇది దక్షిణ భారతదేశంలోని స్పైసిఫుడ్ ప్రేమికులకోసం సెవెన్‌అప్‌ని అత్యుత్తమ సహచరుడిగా నిలుపుతుంది. సాహసోపేతమైన, అభిరుచిగల రుచులకోసం వినియోగదారులలో శావ్వతమైన కోరికలను పెంచడం, మండేఎండలలో సరైన పానీయాల ఎంపికగా సెవెన్ అప్ పట్ల ప్రేమను పెంచుకోవడానికి, మసాలను సంఎం చేసే సంపూర్ణంగా సమతుల్యం చేసే రిఫ్రెష్ రుచిని అందిస్తుంది. 'కార సారమా ఈట్, సెవెన్‌అప్ రిపీట్' అనే పేరుతో ఉన్న ప్రచారంను పాప్-సాంస్కృతిక సందర్భంగా ద్వారా చూస్తే 'ఈట్ స్పైసీఫుడ్-డ్రింక్ సెవెన్ అప్‌రిపీట్' అని అనువదిస్తుంది. ఈ ప్రచారానికి సెవెన్ అప్‌బ్రాండ్ అంబాసిడర్‌లు రష్మికఅనిరుధ్‌లు మొదటిసారిగా స్క్రీన్ షేర్ చేసుకున్నారు.

## రూ.28.87కోట్ల రీసెర్చ్ గ్రాంట్‌లను పొందిన గీతం

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

నాక్ ఏ డబల్ ప్లస్ గుర్తింపు పొందిన సంస్థ గీతం డీమ్డ్ టు బి యూనివర్సిటీ ప్రభుత్వ సంస్థల నుంచి 28.87కోట్లను పొందడం ద్వారా తమ పరిశోధన ప్రయత్నాలలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. వివిధ గ్రాంట్‌లను 4కేటగిరీల కింద గిరిజన సాధికారత అనుభావిక పరిశోధన శాస్త్రీయ పురోగతి ఇంజనీరింగ్‌లో పురోగతులు సాంకేతికత బదిలీ నుంచి సమగ్ర సమ్మిళిత గిరిజన లింగ అధ్యయనాలు వరకు వివిధ ప్రాజెక్టులకు ఈ గ్రాంట్లు అందించబడతాయి పరిశోధన ఆవిష్కరణల పట్ల విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను తిరిగి అంచనా వేయడంలో ఇవ కీలకమైనవి విశ్వవిద్యాలయంలో పరిశోధన ఆవిష్కరనలకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని గురించి గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం మాట్లాడుతూ పరవోధన నైపుణ్యం యొక్క గీతం అచంచలమైన నిబద్ధతను కలిగి ఉందని అన్నారు.

## అమేజాన్ పే సౌకర్యవంతమైన డిజిటల్ వాలెట్

ఆరిలోవ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

అమేజాన్ పే బ్యాలెన్స్‌లో ప్రతి రోజు చెల్లింపుల కోసం ఇబ్బందిరహితమైన సర్వత్రా నిలిచిన పరిష్కారాన్ని పొందవచ్చుని, మీడియా ప్రతినిధి తెలిపారు. ఎమెంట్ యాప్స్ మధ్య మారడం, వివిధ చెల్లింపు పద్ధతులను వినియోగించడం,చెల్లింపు వివరాలు నమోదు చేయడం, ప్రతి లావాదేవీ కోసం ఓటీపీలు,చెక్ అవుట్ గేట్ వేస్ సమయం ముడియడానికి ముందు లావాదేవీలు పూర్తి చేయాడానికి హడావిడిపడటం వంటి ఆందోళనలకు వీడ్కోలు చెప్పొచ్చని,అన్ని చెల్లింపుల అవసరాలకు అంటే మీరు ఆహారం కోసం ఆర్డర్ చేస్తున్నా ఆన్‌లైన్ చేస్తున్నా, క్యాబ్స్ బుక్ చేస్తున్నా లేదా యుటిలిటి బిల్స్ చెల్లిస్తున్నా అమేజాన్ పే బ్యాలెన్స్ ఏకైక పరిష్కారంగా నిలుస్తుందన్నారు.అకౌంట్ స్టేట్మెంట్‌లో ఎంట్రీస్ ఉండవని వేగవంతంగా,1 -క్లిక్ చెల్లింపులు వేగవంతమైన,సురక్షితమైన నమ్మకమైన బహుమానపూర్వకమైన చెల్లింపు నిరంతరంగా ఆనందించపచ్చాన్నారు. అంతేకాదు- అమేజాన్ పే వాలెట్ వాడడం వలన వేగవంతమైన చెల్లింపుల సౌకర్యంతో ఉత్తేజభరితమైన బహుమానాలు పొందవచ్చన్నారు.

## అందుబాటులో వివాహ్ సేకరణ 'బంధన్'

ఆరిలోవ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కీర్తలాల్స్ బంధన్ పేరుతో సరికొత్త డిజైన్ వెడ్డింగ్ కలెక్షన్ ప్రారంభించింది. ప్రేమ అనే పవిత్ర బంధాన్ని జరుపుకోవడానికి ఈఆనందకరమైన సందర్భంలో అంతర్భాగమైన వారందిరినీ ఏకం చేయడానికి అనువుగా వజ్రాభరణాల కలెక్షన్ సూక్ష్మంగా రూపొందించబడిందని సంస్థ బ్రిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ పేర్కొన్నారు.బంధన్ సేకరణ మాత్రమే కాదని, ఇది రెండు ఆత్మల కలయికలో కలిసిపోయే విభిన్నసంబంధాల వేడుకని సంస్థ క్రియేటివ్ డైరెక్టర్ సీమా మోహోతా పేర్కొన్నారు. ప్రతిఒక్క డిజైన్ ఒక ప్రత్యేకమైన కథను చెబుతుందని, హస్తకళ, అభిరుచిని ప్రతి పీసులో చూపించామన్నరు.బంధన్ సేకరణ వీక్షించడానికి, కొనుగోలు చేయడానికి అన్ని స్టోర్లలో అందుబాటులో వున్నాయని తెలిపారు.

## బిజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులుగా దుర్వాసుల శర్వాణి

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంట్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రవీంరద మేడపాటి మాజీ అధ్యక్షులు రాష్ట్ర కోశాధికారి ఎం నాగేంద్ర చేతుల మీదుగా విశాఖ పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియామక పత్రం అందుకున్న మాజీ మేయర్ డివి సుబ్బారావు కోడలు జస్టిస్ డివిఎస్ ఎస్ సోమయాజులు భార్య దుర్వాసుల శర్వాణి ఈకార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జి కేశవకాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగం దానేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాంకీ జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంట్ విజేతగా పరవాడ క్రికెట్ జట్టు

### రన్నర్‌గా విశాఖ వెబ్ టైగర్స్, మూడో స్థానంలో విశాఖ వెబ్ వారియర్స్ విజేతలకు బహుమతులు

### అందజేసిన ఫార్మసిటీ ఎండి డా.పిపి లాల్, డీస్పీ సత్యనారాయణ

అనకాపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



పరవాడ జర్నలిస్టు స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాంకీ ఫౌండేషన్ సౌజన్యంతో విశాఖ ఫార్మా సిటీ క్రీడా మైదా నంలో గత రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న రాంకీ జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంట్ విజేతగా పరవాడ జట్టు నిలిచింది. ద్వితీయ స్థానాన్ని విశాఖ వెబ్ టైగర్స్ దకి ౹ంచుకోగా తృతీయ స్థానాన్ని విశాఖ వెబ్ వారియర్‌స దక్కించుకుంది ఈ టోర్నమెట్లో మొత్తం ఏడు క్రికెట్ టీంలు పాల్గొనగా పరవాడ ,విశాఖ వెబ్ టైగర్స్ జట్లు ఫైనల్స్ కి చేరుకున్నాయి. రెండో రాజు జరిగిన ఫైనల్ లో పరవాడ క్రికెట్ జట్టు పది ఓవర్లో 115పరుగులు సాధించింది. 116పరుగుల విజయలక్ష్మీతో బరిలోకి దిగిన వెబ్ టైగర్స్ జట్టు 65పగురులకు ఆల్ అవుట్ కావడంతో పరవాడ క్రికెట్ జట్టు విజయం సాధించింది. 57వ్యక్తిగత పరుగులు సాధించిన పరవాడ క్రికెట్ జట్టు కెప్టెన్ శ్రీను మ్యాన్ ఆఫ్ ది సీరిస్ ను వెబ్ టైగర్‌స జట్టు కు చెందిన ప్రసాదు దకి ౹ంచుకున్నారు. విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి పి లాల్‌కృష్ణ పరవాడ డిఎస్‌పి కె వి సత్యనారాయణ పరవాడ సీఐ బాల సూర్యారావు, విశాఖ పార్మసిటీ డీజీఎం గిరిధర్ బక్షి లైజనింగ్ ఏజీఎం రాఘవరెడ్డి, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ శ్రీకాంత్ బహుమతులు అందజేశారు. అనంతరం విశాఖ ఫార్మఇటీ ఎండి డాక ్టర్ లాల్ కృష్ణడిఎస్పీ కె వి సత్యనారాయణ, క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.రాంకీసంస్థ జర్నలిస్టులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం శుభపరిణామని అభినందించారు. అనంతరం ప్రతి క్రీడాకారుడుకి వ్యక్తిగత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గెలపొందిన క్రికెట్ టీమ్ల కెప్టెన్లు వైప్ కెప్టెన్ శ్రీను, సునీల్ రామకృష్ణ అనిల్, ఉదయ్, ఈశ్వర్, పరవాడ జర్నలిస్ట్ ఫోర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాజు లోకేష్ పాల్గొన్నారు.

## బీజేపీ మద్దతు పార్టీలను ఓడించండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ మద్దతు ఇస్తున్న పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని అఖిల పక్ష ప్రజా కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేర విధానాలకు నిరసనగా చేపట్టిన దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ సందర్భంగా సభకు ముందుగా అఖిలపక్ష ప్రజా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సరస్వతీ పార్క్ జంక్షన్ నుంచి డాబాగార్డెన్స్ ద్వారకానగర్ ఆర్టీసీ కాంప్లెక్స్ ఆశీల మెట్ట జంక్షన్ వరకు ర్యాలీ చేపట్టి అనంతరం సభ నిర్వహించారు సభలో నాయకులు మాట్లాడుతూ కేం ద్ర బీజేపీ ప్రభుత్వం రైతులకు కార్మికులకు నష్టదాయకమైన చట్టాలను చేసిందని వ్యవసాయరంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటర్ సంస్థ పరం చేయడానిక పూనుకుందిని తెలిపారు. 2024ఎన్నికలల్లో తిరిగి మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే దేశానికి చాలా ప్రమాదమని హెచ్చరించారు. ఇప్పటికే దేశంలో ని వ్యవసాయ పారిశ్రామిక రంగాలను బిజెపీ ప్రభుత్వం తీవ్రంగా నష్టం చేసిందని కారి ్మకు చట్టాలను 4లేబర్ కోడ్ ్సగా తెచ్చి కారి ్మకులను బానిసలుగా మారుస్తుందని మండిపడ్డారు. మరోవైపు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై ఉద్యమం గత మూడేళ్ల నుంచిరాష్ట్ర ప్రజలు చేపడుతుంటే నరేంద్రమోడీ ప్రభుత్వం దున్నపోతుమీద వర్షం కురిసిన చందంగా వ్యవహరిస్తూ ప్లాంట్ అమ్మి తీరుతామని బరితెగించి చెబుతుందని తెలిపారు. సిఐటియు కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ మూర్తి నగర ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్, ఉపాధ్యక్షుడు పి వెంకటరెడ్డి, మద్దిలపాలెం జోన్ కార్యదర్శి ఎం కృష్ణారావు, మహిళా కార్యదర్శి పి మణి, సీపీఐ రాష్ట్ర సహాయక కార్యదర్శి జె వి సత్యనారాయణ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

17-2pg6exHMNWJQE.qxd:17-2pg6exHMNWJQE.qxd 1/1/02 7:09 AM Page 1



# రాజధాని ఫైల్స్ సినిమాను అడ్డుకోవడం జగన్ పిరికి పంద చర్య



**- పరదాల చాటున తిరిగే ముఖ్యమంత్రికి రైతు ఆవేదన కనిపించదు**
**- టిడిపి నేత గోరంట్ల**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు పడుతున్న ఆవేదనను, ఇబ్బందులను సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే ఆ సినిమాను చూసి జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుట్టిందని టీడీపీ పోలీట్ బ్యూరో సభ్యులు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత జగన్ రెడ్డిదేనని రాష్ట్ర రాజధాని కోసం 34వేల మంది రైతులు నిస్వార్థంగా అన్ని వర్గాల వారు, కులాల వారు భూములు ఇచ్చారని నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధాని ఏర్పాటును స్వాగతిస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడాడని గోరంట్ల మండిపడ్డారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి వస్తే అక్కడ ఉన్న పేదవారికి, పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకంతోనే నాడు చంద్రబాబు నాయుడు అమరావతిని రాజధానిగా చేయాలని దానికి అక్కడున్న రైతులు సహకరించాలని ఆయన కోరడంతో 34వేల మంది స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని నేడు వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక 276 మంది రైతులను పొట్టన పెట్టుకుని వేల మంది రైతు కుటుంబాలను రోడ్డున పడేసింది నిజం కాదా అని గోరంట్ల ప్రశ్నించారు. సామాజిక బాధ్యతతో వాస్తవాలను సినిమాగా తీస్తే తప్పెలా అవుతుంది అని మీరు చేసిందే కదా వాళ్లు చూపించింది . మరి ఉలుకెందుకు అని మొన్నటి వరకూ మూడు రాజధానులు అన్నారు. ఇప్పుడు ఉమ్మడి రాజధాని అంటున్నారు అని గోరంట్ల మండిపడ్డారు. జగన్ రెడ్డి గొప్ప నాయకుడని, గొప్ప మేధావని తనకి తాను డప్పు కొట్టుకుంటూ తీయించుకున్న చిత్రాలకు జనాలు రావడం లేదని చిత్రానికి ప్రేక్షకులను తీసుకొచ్చే బాధ్యతను వాలంటీర్లకు, ప్రభుత్వ ఉద్యోగులకు జగన్ బాధ్యత అప్పచెప్పారని వారి చిత్రాలకు రెవెన్యూ అధికారులు కలెక్టర్లు దగ్గర ఉండి కలెక్షన్స్ చూడాలని ఈ ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటు అని గోరంట్ల అన్నారు. ఇక రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హయాంలో కట్టిన టిడ్కో ఇళ్లను నాలుగు సంవత్సరాల పది మాసాలు ఇవ్వకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓట్లు కోసం ప్రజలను మోసగిస్తున్నారని, ఎందుకు పనికిరాని పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని, ఒక రాజమండ్రి అభివృద్ధి అంతా తానే చేశారని ఎంపీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, సుందరీకరణ పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని పాడు చేస్తున్నారని నగరంలో చాలా చోట్ల రోడ్లు, డ్రైనేజీలు బాలేదని అవి వారికి కనిపించడం లేదని గోరంట్ల అన్నారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్, పిన్నింటి ఏకబాబు, పిన్నింటి రవిశంకర్, షేక్ ఖాసీం, సయ్యద్ ఉమర్, అనసూరి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# అరసవిల్లి శ్రీసూర్యనారాయణస్వామి సన్నిధిలో రథసప్తమి

**- అర్ధరాత్రి క్షీరాభిషేకంతో ప్రత్యేకపూజలు**
**- ఇతర రాష్ట్రాల నుంచి తరలి వచ్చిన భక్తులు**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ సూర్యనారాయణస్వామి వారి రథసప్తమి వేడుకలు అర్ధరాత్రి 12.30 గంటల నుంచి స్వామి వారికి అభిషేకాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారి నిజరూప దర్శనానికి జిల్లా నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. ముందుగా విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి ప్రారంభించి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పాలకమండలి సభ్యుల పట్టువస్త్రాలు అర్పించారు. స్వామి వారి నిజరూప దర్శనాన్ని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు, రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, బెల్లాన చంద్రశేఖర్, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు గొర్లె కిరణ్‌కుమార్, విశ్వాసరాయి కళావతి, కంబాల జోగులు, తెలంగాణ రాష్ట్రం ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక స్వామివారిని దర్శించుకున్నారు. రథసప్తమి ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్ పట్టువస్త్రాలు సమర్పించారు. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి కుటుంబ సభ్యులు, బాలల హక్కుల కమిషన్ మెంబర్ గొండు సీతారాం, ఆహార సలహా మండలి సభ్యులు కాంతారావు, చోడవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ స్వామిని దర్శించుకున్నారు.



# తిరుపతిలో అధికార పార్టీ నేతల భూకబ్జా, అక్రమ నిర్మాణాలు

**- పట్టించుకోని టిటిడి పాలకవర్గం**
**టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్**

**అమరావతి,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జగన్ పాలనలోప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప పుణ్యక్షేత్రం తిరుమలలో భూకబ్జాలు, ఆక్రమణలు పెచ్చుమీరాయని, వైకాపానేతలు తిరుమల తిరుపతిలో ఎక్కడా సెంటు భూమి వదలకుండా కబ్జా చేస్తున్నారని, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా టిటిడి ఈఓకు ఏమాత్రం పట్టటం లేదని టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. విశాఖ శారదీపీటంకు ఇటీవల టిటిడి 5వేల చదరపు అడుగుల భూమిని వసతిగదుల నిర్మాణం నిమిత్తం కేటాయించారన్నారు. టిటిడి కేటాయించిన భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకముందే విశాఖ శారదాపీఠం ఎలాంటి అనుమతిలేకుండా 4,817 చదరపు అడుగుల భూమిని ఆక్రమించిందన్నారు.. ఇచ్చిన భూమిలో ఎలాంటి నిర్మాణం పనులు ప్రారంభించకుండా, మరలా భూమి ఎలా ఆక్రమిస్తారని ప్రశ్నించాల్సిన టిటిడి విభాగం, అక్రమించిన 4,817 చదరపుఅడుగులు భూమిని రెగ్యులరైజ్ చేసిందన్నారు.. ఇదేమీ విధానం అంటూ, ఇందుకు టిటిడి ఈవో, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, దేవాదాయ శాఖ విజిలెన్స్ అధికారులు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. శారదాపీఠం అక్రమించిన భూమిని ప్రత్యేక జీవో ఇచ్చి మరీ రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం టిటిడికి ఎందుకొచ్చిందన్నారు. దీనికి హిందువులకు సమాధానం చెప్పాలన్నారు. ఇదే పనిని ఎవరైనా అడుగు జాగాలేని పేదవాడు చేస్తే ఊరుకుంటారా? అని నిలదీశారు. శారదా పీఠం భూఆక్రమణపై ఒక సామాన్య భక్తుడు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (రిట్ పిటిషన్) వేస్తే, తిరుమలలోని గోగర్భం వద్ద నిర్మిస్తున్న భవనాల పనుల్ని తక్షణమే ఆపేయాలని, సెట్ బ్యాక్స్ వదలకుండా ఇష్టానుసారం నిర్మాణం చేపట్టం సరైన పద్ధతి కాదని చెబుతూ, న్యాయస్థానం స్పష్టమైన తీర్పు ఇచ్చిందన్నారు. హైకోర్టు తీర్పు వచ్చాక కూడా టిటిడి అధికారులు స్పందించకుండా తేలుకుట్టిన దొంగల్లా మిన్నకుండిపోయారన్నారు.

# కోళ్లు పట్టుకునేందుకు పశు సంవర్ధక శాఖ వేట ప్రారంభం

**కోవూరు, (నెల్లూరు) ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో బర్డ్ ఫ్లూ వ్యాధి కోళ్లకు సోకిన విషయం నిర్ధారణ కావడంతో ఎట్టకేలకు శుక్రవారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు అప్రమత్తం అయ్యారు. జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, పశు సంవర్ధక శాఖ వైద్యులు, పశు సహాయకులు ప్రత్యేకమైన మాస్కులు ధరించి ప్రతి ఇంటికి వెళ్లి ఈ వ్యాధి సోకిన కోళ్లను పట్టుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. చనిపోయిన ఈ కోళ్లను ఒక ప్రత్యేక గొయ్యి తీసి అందులో పాతిపెట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం కోళ్లు మృతిచెందిన ప్రాంతానికి 10 కిలోమీటర్ల పరిధిలో 3 రోజులపాటు చికెన్ షాపులను మూసి వేయాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా గుమ్మలదిబ్బ ప్రాంతం పరిధిలో మూడు నెలల వరకు చికెన్ సాపులను తెరవకుండా సంబంధిత అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. అన్ని ప్రధాన శాఖలు సమన్వయం చేసుకుని ప్రజల్లో కోళ్ల పెంపకం దారుల్లో చికెన్ షాపు యాజమాన్యంలో అవగాహన తీసుకుని రావాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికే కోవూరు సర్పంచ్ విజయ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌లు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ గ్రామంలో ఉండి గ్రామంలో ఎక్కడా కూడా చెత్తాచెదారాలు లేకుండా శానిటైజేషన్ ప్రక్రియను యుద్ధప్రాతి పదిన చేపట్టారు. మొత్తం మీద రాష్ట్ర వ్యాప్తంగా కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామం ఒక్క సారిగా వెలుగులోకి రావడంతో ప్రజల్లో ఆందోళన బయలుదేరింది. రెవెన్యూ, పోలీస్, పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు అధికార సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఈ బర్డ్ ఫ్లూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నారు.



చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన నేతలు

# చంద్రబాబు సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రి ఎన్నికలు సమీపిస్తున్న వేళ్ల వైకాపాకు తట్టిషాక్ తగులుతోంది.. వివిధ నియోజకవర్గాల్లోనేతలు ఆపార్టీని వీడి టిడిపిలో చేరుతున్నారు. తాజాగా కర్నూలు, కదిరి, రాయదుర్గం, కోవూరు, అద్దంకి నియోజక వర్గాలకు చెందిన నేతలు ఉండవల్లిలోని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునివాసంలో ఆయన సమక్షంలో పార్టీలోచేరారు.. కోవూరు నియోజకవర్గానికి చెందిన నెల్లూరు జిల్లావైకపా రైతు విభాగం అధ్యక్షుడు సూరా శ్రీనివాసులురెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం జడ్పీటిసి సూరా దీప, కౌన్సిలర్ అందె ప్రత్యూష, అద్దంకి నియోజకవర్గంకు చెందిన వైకపా రాష్ట్ర కార్యదర్శి అట్లా చిన్నవెంకటరెడ్డి, సంతమాగులూరు, ఎంపిపి ఏనుబర్ల యలమంద, కర్నూలు నియోజకవర్గానికి చందిన మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాసీ, వాసవీ పైపుల కంపెనీ అధినేత సత్రశాల జగన్నాధన, లక్ష్మీనారాయణరెడ్డి, ఆళ్లగడ్డ నియోజకవర్గానికి చెందిన కాటన్‌బోర్డు మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి,

రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ నీలకంఠారెడ్డి, సహా అయా నియోజకవర్గాల మాజీ జడ్పీటీసలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు ,

సీనియర్ నాయకులు టిడిపిలో చేరారు. వీరికి చంద్రబాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 'రాజధాని ఫైల్స్' సందేశాత్మకంగా ఉంది: అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జరుగుతున్న యదార్థ సంఘటనలు, అమరావతి కోసం 1500 రోజులకు పైగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఉద్యమ నేపథ్యాన్ని కేవలం 150 నిముషాల వ్యవధిలో సహజసిద్ధంగా చిత్రీకరించటం నిజంగా అభినందనీయమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం 'రాజధాని ఫైల్స్' సినిమాను వీక్షించిన అనంతరం ఆయన మాట్లాడారు.. ఎక్కడా అన్పించకుండా, ఆ పాత్రల్లో ఏదో ఒక పాత్రను మనకు అన్వయించుకునేలా చేయ గలగటం,

అలాగే సందేశాత్మకంగా ఉండే ఒక అర్థవంతమైన ముగింపు ఈచిత్రానికి హైలెట్ అన్నారు అమరావతి ఉద్యమానికి, ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్‌కు మనం నిజంగా ఏదైనాచేయాలి అని అనుకుంటే పదిమందిని ప్రోత్సహించటం కనీసంకొంత మందికైనా కనువిప్పు కల్గించిన వారమవుతామని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

# జిల్లాలోని అన్ని స్థానాల్లో టిడిపి జెండా ఎగురుతుంది

**- అన్ని నియోజకవర్గాల్లో సమన్వయ కమిటీ సమావేశాలు**
**- 22న జిల్లాస్థాయిలో భారీ బహిరంగ సభ**
**- సత్యసాయి జిల్లా టిడిపి నేతల తీర్మానం**

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో** వచ్చే ఎన్నికల్లో శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపి జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. రామగిరి మండలం, వెంకటాపురం గ్రామంలో జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. జిల్లా తెదేపా అధ్యక్షులు బికె.పార్థసారధి, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె ర ఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ధర్మవరం తెదేపా ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గాల్లో చేపట్టబోయే అంశాల గురించి చర్చించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, అలాగే వైసీపీ నుంచి పార్టీలోకి వచ్చే వారికి సముచిత స్థానం కల్పించడం, వారికి ధైర్యం ఇవ్వడం వంటి అంశాల గురించి చర్చించారు. పార్టీ కోసం గత ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ కేసులు భరిస్తూ, ఆర్థికంగా దెబ్బతిన్న నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈనెల 19న నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించారు. అలాగే ఈ నెల 22న జిల్లా స్థాయి బహిరంగ సభను నిర్వహించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో శ్రీ సత్యసాయి జిల్లాలో వైసీపీ కనుమరుగవుతుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో కనీసం డిపాజిట్లు కూడా వచ్చే అవకాశం లేదన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వంపై అన్ని వర్గాల వారు ఆగ్రహంగా ఉన్నారన్నారు.

# నేను ఖూనీలు చేసినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటూ


**- రఘువీరారెడ్డి పొలిటికల్ బ్రోకర్ - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కీలక మంత్రిగా పని చేసి ప్రస్తుతం సిడబ్ల్యూసి సభ్యునిగా ఉన్న మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి పై వైసిపి నేత, రాష్ట్ర మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపణ చేశారు. రఘువీరారెడ్డి పొలిటికల్ బ్రోకర్ అని, పుట్టపర్తి సత్యసాయిబాబా చనిపోయినప్పుడు ఆయన పార్థీవ దేహం తరలించక ముందే అప్పుడు మంత్రిగా ఉన్న రఘువీరారెడ్డి డబ్బు సంచులను తరలించారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చచ్చిపోయిందని ఇటీవల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం ఉదయం అనంతపురంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. మంత్రి పెద్దిరెడ్డి రఆమచంద్రారెడ్డి ఫైర్ అయ్యారు. కూనీలు చేసేవారు కూడా కాంగ్రెస్ గురించి మాట్లాడతారా అంటూ కౌంటర్ ఇచ్చారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి వ్యాఖ్యలపై మంత్రి మళ్లీ పై విధంగా విరుచుకుపడడం విశేషం. ఈ నెల 18తేదిన రాప్తాడులో సిద్ధం సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఏర్పాట్లను శుక్రవారం మధ్యాహ్నం పలువురు ఎమ్మెల్యేలు వైసీపీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేక రులతో మాట్లా డుతూ.. అనంత పురం జిల్లా రాప్తాడులో ఈనెల 18న జరిగే సిద్ధం సభ ద్వారా సీఎం వైఎస్.జగన్ రాష్ట్ర ప్రజలకు సందేశాన్ని ఇస్తారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా ఇక్కడ సభ నిర్వహిస్తామన్నారు. ఇతర పార్టీలు కూడా సీఎం వైఎస్‌జగన్ సభపై దృష్టి పెట్టారు. ముందు జరిగిన రెండు సిద్ధం సభలకంటే ఇంకా గొప్పగా ఉంటుందని ఎన్నికల పోరాటానికి సంసిద్ధం అనేందుకే సిద్ధం సభ అని ఆయన వ్యాఖ్యానించారు. శాసనసభలు అందరూ పెద్ద ఎత్తున పార్టీ క్యాడర్‌ను సభకు తీసుకురావాలని కోరారు. ఆ రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు అందరూ సభా ప్రాంగణానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

# వలంటీర్లే వైఎస్సార్సీ భావి లీడర్లా?



**జగన్ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ స్పందించాలి**
**- ఐదేళ్లుగా రూ.9,633 కోట్ల ప్రజలసొమ్ము వారికెలా ఎలా దోచిపెట్టారు**
**- తన కోసం, తనపార్టీ కోసం పనిచేయాలని జగన్ చెప్పటమేంటి?**
**- ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నాం - టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమా**

అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి: వలంటీర్లే వైకాపా భావి నాయకులు.అన్న జగన్‌రెడ్డిపై, 5 ఏళ్లుగా వారి సేవలు పొందిన వైకాపాపై ఎన్నికల కమిషన్ కఠినచర్యలు తీసుకోవాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండాఉమామహేశ్వరరావు అన్నారు.. 5 ఏళ్లుగా ప్రజాసేవకులుగా ఉంటారని చెప్పిన వలంటీర్లు ఎన్నికలకు రెండు నెలలముందు వైకాపా నాయకులు ఎలా అయ్యారో, జగన్‌రెడ్డి 5 ఏళ్లలో వారికి రూ.9,663 కోట్ల ప్రజలసొమ్ము ఎలా దోచిపెట్టారో ఎన్నికల సంఘం ప్రశ్నించాలన్నారు.. జగన్‌రెడ్డి తనపార్టీ భావినాయకులకు దోచిపెట్టిన సొమ్మును పైసలతోసహా అతని నుంచే రాబట్టాలన్నారు.. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో బొండా ఉమా మీడియాతో మాట్లాడారు.. 5ఏళ్లుగా వలంటీర్ల సేవలు పొందిన వైకాపా గుర్తింపు రద్దుచేసి, ఎన్నికల్లో పోటీచేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వలంటీర్లు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి జగన్‌రెడ్డిపై, వైకాపా నాయకులపై తిరగబడాలన్నారు..వలంటీర్ల సభలో జగన్‌రెడ్డి తన నిజస్వరూపం బయటపెట్టుకున్నారన్నారు.. ఇప్పటి వరకు వలంటీర్లను.. ప్రజలకు సేవచేయటానికి నియమించామని చెప్పిన సిఎం, వైకాపా నేతలు, ఇపుడు 50 రోజుల్లో ఎన్నికలు వస్తున్నందున నా వలంటీర్ల సైన్యం తన కోసం వైకాపా కోసం పనిచేయాలని చెప్పటమేంటని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి మాటలు నమ్మి వలంటీర్లు నిజంగా ఆయన చెప్పినట్టు చేస్తే, భవిష్యత్‌లో వచ్చేప్రభుత్వం ఆ వ్యవస్థను ఎందుకు కొనసాగి స్తుందని అన్నారు. వలంటీర్లను బలిచేయటానికి జగన్‌సిద్ధమయ్యారని అన్నారు. ఈ వాస్తవాన్ని వారంతా గ్రహించాలన్నారు. వైకాపా భావి నాయకులని చెప్పిన జగన్ వలంటీర్లకు 5ఏళ్లుగా రూ,9,663 కోట్ల ప్రజల సొమ్మును జగన్‌రెడ్డి ఏ చట్టం ప్రకారం దోచి పెట్టారని నిలదీ ారు.. వలంటీర్లు ప్రజాసేవకుల నిన్నటివరకు చెప్పి, వారంతా తమ పార్టీన వారే అంటున్నారు.

# కొండెపి నియోజకవర్గంలో అధికారుల మార్పిడి తీరుపై ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేస్తాం

**టిడిపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి**

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార దుర్వినియోగం, దొంగ ఓట్లతో కొండెపిలో గెలవాలనుకుంటున్న మంత్రి సురేష్ కలలు కల్లలుగానే మిగులుతాయని తెదేపా ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు.. అధికార దుర్వినియోగాలకు పాల్పడి, దొంగ ఓట్లతో కొండెపి నియోజకవర్గంలో గెలవటానికి మంత్రి సురేష్ ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి పదవిని ఉపయోగించి, ఇష్టానుసారం పక్క జిల్లాల నుంచి తహశీల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లు, ఎమ్డీఓలను కొండెపిలో నియమించారన్నారు.. అధికారుల బదిలీలపై కలెక్టర్‌ని ప్రశ్నిస్తే ఆయన నుంచి సమాధానం లేదన్నారు. శుక్రవారం

టిడిపి జాతీయ కార్యాలయంలో ఎమ్మెల్యే బోలా బాల వీరాంజనేయస్వామి మీడియాతో మాట్లాడారు. కొండెపి నియోజకవర్గంలో జరుగుతున్న అధికారుల మార్పుపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేశామన్నారు. ఇదే విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లి మంత్రిసురేష్ ప్రయత్నాలకు అడ్డుకట్ట వేస్తామనారు.

# వైఎస్సార్సీ నేతలు చొక్కాలు మడతపెడితే, మేం కుర్చీలు మడతపెట్టి తిరగేస్తాం

**- మీడియాతో మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్**



**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో గతంలో ఏ పార్టీ ప్రభుత్వం ప్రకటించని విధంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు 'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ' పేరుతోరాష్ట్ర ప్రజలకు గొప్ప భరోసా కల్పించారని , దానిలో భాగంగా త్వరలో ఏర్పడబోయే టిడిపి-జనసేన ప్రభుత్వం అందించే పథకాలు పొందటానికి రిజిస్ట్రేషన్ పొందిన 956లక్షల కుటుంబాలకు అభినందనలు తెలియజేస్తున్నామని టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. దేశంలో ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ చంద్రబాబులా ప్రజల సంక్షేమం గురించి ఆలోచించలేదన్నారు. గతంలో ఆయన పేదలకు అమలుచేసిన సంక్షేమ పథకాలు, భవిష్యత్‌లో అందిస్తానని చెబుతున్న సంక్షేమ పథకాలే అందుకు నిదర్శనమన్నారు.. జగన్‌రెడ్డి పాదయానరతలో 627 హామీలిచ్చి అధికారంలోకి రాగానే కేవలం 15శాతం మాత్రమే అమలు చేసి ప్రజల్ని వంచించారన్నారు. జగన్‌రెడ్డిని నమ్మి మోసపోయిన ప్రజలకు న్యాయంచేయటానికి చంద్రబాబు కొత్త పథకాలను ప్రకటించారని తెలిపారు. 95 లక్షల కుటుంబాలు ఎన్నికల్లో టిడిపి ఓటేసి, జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో ఆదాయం తగ్గి ఖర్చులు పెరిగాయన్నారు.. పెరిగిన ధరలు, వివిధ చార్జీలు, పన్నుల పెంపుతో జగన్‌రెడ్డి ప్రజల్ని దారుణంగా దోచేశారన్నారు. ప్రజల సొమ్ముతోపాటు,అప్పుల సొమ్మని కూడా జగన్‌రెడినడ హారతి కర్పూరలగా ఖర్చుచేస్తూ రాజభోగాలు అనుభవిస్తున్నారన్నారు. ప్రజలు మరలా నిజమైన సుఖసంతోషాలు పొందాలంటే చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6తోనే సాధ్యమన్నారు. జగన్‌రెడ్డి వలంటీర్ల సభలో టిడిపికి ఇచ్చింది వార్నింగ్ అయితే, మేం ఇచ్చేదఇ కూడా వార్నింగే అన్నారు. చేతులు మడతపెట్టాలని వ్యాఖ్యలు ద్వారా భయపెట్టేలా మాట్లాడిన జగన్ మాటలు భవిష్యత్‌లో ఎన్నికలు హింసాత్మకంగా మారబోతున్నాయని అనటానికి నిదర్శనమన్నారు. లోకేష్ శంఖారావం సభలు జగన్‌గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయని అన్నారు.

# వేదోక్తంగా శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దేవాలయ పునప్రతిష్ఠ ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 16, ప్రభాత'వార్త' :** బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో వేంచేసియున్న దేవదేవుడు శ్రీ మల్లికార్జున స్వామి వార్ల దేవాలయ పునప్రతిష్ట ఉత్సవాలు మూడోరోజు వేదమంత్రాల నడుమ అగ్ని హోమాలు నిర్వహిస్తూ అర్చకస్వాములు శుక్రవారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు శాంతిపాఠము, గణపతిపూజ, కర్మణ పుణ్యాహవచనము, మండపపూజలు, మంటపదేవతా హోమాలు, మూలమంత్ర హోమములను వేదోక్తంగా నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు శివప్రసాద్ శర్మ, ఉప ప్రధానార్చకులు కోట ప్రసాద్, శంకరశాండిల్య, ప్రధానార్చకులు దుర్గాప్రసాద్, వేదపండితులు, అర్చకస్వాములు పాల్గొని పూజాది క్రతువులు నిర్వహించారు. ప్రతిష్టించబోయే మూర్తులకు అంగాధిహోమములు, జలాధివాసం నిర్వహించారు. - దుర్గమ్మ సేవలో కేంద్ర రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు డా జి సతీష్‌రెడ్డి: మాజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్‌అండ్‌డి కార్యదర్శి, చైర్మన్ డిఆర్‌డిఓ మరియు కేంద్ర రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు డా జి సతీష్‌రెడ్డి శుక్రవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఇఓ కెఎస్ రామారావు అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. - సూర్యభగవానునికి రథసప్తమి పూజలు: రథ సప్తమి పర్వదినాన సర్వలోకాలరేడు సూర్యభగవానునికి అర్చకులు వేదమంత్రాలతో అర్చనలు నిర్వహించారు. సూర్యనమస్కారాలు చేస్తూ ఆదిత్య హృదయం, అరుణపారాయణలు పటిస్తూ దినకరునికి పూజలు నిర్వహించారు.

# బిజెపి మతతత్వ విధానాలను ప్రతిఘటించండి

వీరఘట్టం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



కేంద్రంలో ఉన్న కేంద్ర బిజెపి కార్పోరేట్ మతతత్వ విధానాలను ఐక్య పోరాటాల ద్వారా ప్రతిఘటించాలని సిఐటియు వీరఘట్టం మండల కార్యదర్శి ఎన్.ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం ఎదుట తమ నిరసనను వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్‌బంద్‌లో భాగంగా రైతు, వ్యవసాయ, కార్మికసంఘాల పిలుపు మేరకు వీరఘట్టం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పడాల ప్రసాద్, వి.కాంచన, జయమ్మ, కళ్యాణి, సుశీల, బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రదర్... స్పీడ్ పెంచండి... వచ్చేది మన ప్రభుత్వమే!

వీరఘట్టం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



బ్రదర్... స్పీడ్ పెంచండి... వచ్చేది మన ప్రభుత్వమే! అంటూ పిలుపునిచ్చారు తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.పార్వతీపురం మన్యం జిల్లాలో శంఖారావం కార్యక్రమం పూర్తయ్యే వరకు లోకేష్ వెంటే ఉంటూ తనను కలసిన అభిమానులు, కార్యకర్తలతో ఆయన ఈ విధంగా సంభోది ంచరు. పాలకొండలో జరిగిన శంఖారావం కార్యక్రమం అనంతరం లోకేష్‌బాబుతో వీరఘట్టం మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు వారి బృందమంతా కురుపాం,పార్వతీపురం,సాలూ రు నియోజకవర్గాల్లో జరిగిన శంఖారావం కార్యక్రమానికి లోకేష్‌బాబుతో వీరంతా ఫాలో అవుతూ ఆయనకు అండగా నిలిచారు.తామంతా అహర్నిశలు కష్టపడి పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తా ,తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడే వరకు నిరంతరం పోరాటం చేస్తామని వారంతా లోకేషకు విన్నవించారు.

# అమ్మా... ఉపాధి పనులు గిట్టుబాటు అవుతున్నాయా?

వీరఘట్టం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



అమ్మా... ఇప్పుడు మీరు చేస్తున్న ఉపాధిహామీ పనులు మీకు గిట్టుబాటు అవుతున్నాయా... మీకు సరిపడినన్ని పనిదినాలు అందుతున్నాయా.. అంటూ ఉత్తరాంధ్ర జనసేన పార్టీ నాయకులు బీపీ నాయుడు వేతనదారులను అప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకున్నారు. శుక్రవారం మండలంలోని నడుకూరు గ్రామం పెద్దబట్టి వద్ద ఉపాధిహామీ పథకం కార్మికులను ఆయన స్వయంగా వెళ్లి కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధిహామీ పథకం కేంద్ర ప్రభుత్వందేనని, ఈ పథకాన్ని చక్కగా ఉపయోగించుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆయన అన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి (జనసేన, తెలుగుదేశం, బిజెపి)లను గెలిపించాలని కోరారు. ఉపాధిహామీ కార్మికులు మాట్లాడుతూ మేము గతంలో చంద్రబాబుని, ఇప్పుడు జగన్‌ని చూశాము కాని ఈసారి పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ఉందని వారంతా అన్నారు. జగన్ ప్రజలకు పథకాలు పేరు పెట్టి ప్రజల సొమ్మును తినేతిమింగళం లాంటి వాడని ఖచ్చితంగా ఈసారి తామంతా ఉమ్మడి అభ్యర్థికే ఓటు వేస్తామని స్థానిక మహిళలు చెప్పడంతో ప్రజల్లో జగన్‌రెడ్డిపైన వ్యతిరేకత, పవన్‌కళ్యాణ్‌పైన నమ్మకం ఏ స్థాయికి వెళ్లిందో అనడానికి ఇదొక్కటే నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్‌లు మత్స పుండరీకం, జనసేనజాని, నందివాడ పండు, ఉదయాన చరణ్, సురేష్, గణేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.50లక్షలు ఉచిత ప్రమాదబీమా అందించిన ఎస్.బి.ఐ

నరసన్నపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా నరసన్నపేట బ్రాంచ్‌లో శాలరీ అకౌంట్ కలిగిన సారవకోట మండలం అంగూరు గ్రామానికి చెందిన సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ లింగుబేరి రవి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించినందువల్లఆ అకౌంట్‌లో నామినీగా ఉన్న తన భార్య లింగుబేరి రోహిణికు 50లక్షల ఉచిత ప్రమాద బీమా నగదును ఎస్‌బిఐ ప్రాంతీయ మేనేజర్ టి. ఆర్ఎం.రాజు,నరసన్నపేట చీఫ్ మేనేజర్ రు ప్పా సురేష్ అందజేశారు.ఇండియాలో శాలరీ ప్యాకేజీ అకౌంట్ కలిగిన ఉద్యోగస్తులకు 50లక్షల య ాక్సిడెంట్ ఇన్సు రెన్స్ కవరేజ్ ఉంటుందని ఎస్‌బిఐ శ్రీకాకుళం ప్రాంతీయ మేనేజర్‌టిఆర్ఎం రాజు తెలిపారు.

# రానున్నది టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వమే

## మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి

నరసన్నపేట/పోలాకి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు కొణిదల పవన్‌కళ్యాణ్ ప్రవేశ ఎట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా రాజుపురం, గుల్లవానిపేట గ్రామం విచ్చేసిన మాజీ శాసనసభ్యులు రమణమూర్తికి జనసేన సమన్వయకర్త బలగ ప్రవీణ్‌కి గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదికలో పాల్గొని రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను మరియు గ్రామంలో అభివృద్ధి పేరిట చేస్తున్న దోపిడీలను ప్రజలకు వివరించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ బైరి భాస్కరరావు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన, దాసరి తవిటయ్య, మల్లేష్, జనసేన నాయకులు రోణంకి ఉమామహేశ్వరరావు, లావేటి బుజ్జమ్మ, రుక్క శ్రీరామ్మూర్తి, యోగ హరి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కేరళ స్కూల్‌లో ఘనంగా తల్లిదండ్రుల పాదపూజ

ఆముదాలవలస(సరుబుజ్జిలి), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



సరుబుజ్జిలి మండలం రొట్టవలస గ్రామంలో గల కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన తల్లిదండ్రుల పాదపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రథసప్త మిసందర్భంగా స్కూల్‌లో విద్యార్థుల చేత వారి తల్లిదండ్రులకు పాదపూజలు నిర్వహించి పూజా కార్యక్రమం విశిష్టతను వివరించారు. విద్యార్థులను అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు. తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓలు బాలరాజు, కె.శ్రీనివాసరావు, ఆశ రాంబాబు జి శిష్యులు హైదరాబాద్ నుంచి మరియు ఖరగ్‌పూర్ నుంచి హాజరయ్యారు. వారు విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థులలో నైతిక విలువలు మెరుగుపడతాయని తల్లిదండ్రులు చెప్పినట్లు నడుచుకుని, పెద్దలను గౌరవిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం స్కూల్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బెవర హరినారాయణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. పదో తరగతి విద్యార్థులు మంచిగా ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.విద్యార్థికి పదవ తరగతి తొలిమెట్టుగా భావించి మంచి ర్యాంకులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బెవర కృష్ణవేణి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మరువాడలో సూర్యనారాయణస్వామి జయంతి

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీలోని శ్రీరుక్మిణి సత్యభామ రాధా సమేత వేణుగోపాలస్వామి దేవాలయం సూర్యనారాయణ స్వామి జయంతి వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా విఘ్నేశ్వరపూజ,కలశపూజ, సూర్యభగవాన్‌పూజ ఆలయం పూజారి గణపతిస్వామి ఉమా దంపతులచే జరిగింది. ఈ సందర్భంగా గీత యజ్ఞం సత్సంగ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన విలక్షనందస్వామి, చొక్కర ఆనంద్, ఉత్తరాల త్రినాధ్ తదితరులు మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాలను వివరించారు.

# బాధితునికి 'మనబడి' సాయం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం వల్లేవలస గ్రామానికి చెందిన సాయిబాబా గుడి పూజారి అల్లంకోటి ఇటీవల అనారోగ్యంతో వైజాగ్‌లో ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన తన ఆర్థిక ఇబ్బందులపై వల్లేవలసకు చెందిన మనబడి వెల్ఫేర్ అసోసియేషన్‌ను ఆశ్రయించారు. దీనిపై అమెరికాలో ఉద్యోగం చేస్తున్న శిర్ల కిరణ్‌కుమార్ స్పందించి పది వేల రూపాయలు బాధితుని సర్జరీకి మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు రెడ్డి సూరిబాబు, గేదెల శివారెడ్డి, అప్పన్న, జగదీష్, కంటయ్య, గౌరి, వెంకట రమణలు పాల్గొన్నారు.

# రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి : ఏపీఎం

ఆముదాలవలస, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త




ఆమదాలవలస మండలంలో అన్ని గ్రామ సంఘాలు మరియు స్వయంశక్తి సంఘాల రికార్డుల నిర్వహణ సక్రమంగా పారదర్శకంగా ఉండాలని వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. శుక్రవారం మండల మహిళా సమాఖ్యలో అన్ని గ్రామ సంఘాల పుస్తకాలను రికార్డులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఇచ్చిన అప్పులన్నీ శతశాతం రికవరీ ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ కోఆర్డినేటర్ జానకిరామ్‌తో పాటు అకౌంటెంట్ కళ్యాణి, క్లస్టర్ కోఆర్డినేటర్లు, విఓఏలు పాల్గొన్నారు.

# చెట్లతాండ్ర ఉత్సవాలకు ఎంపీకి ఆహ్వానం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్ర గ్రామంలో ఈ నెల 20వ తేదీన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడుని సర్పంచ్ పంగ అసిరినాయుడు, గ్రామపెద్దలు శుక్రవారం ఆహ్వానించారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఎంపీని కోరారు. తప్పకుండా హాజరవుతానని ఎంపీ తెలిపారు.

# డీజీపురం హైస్కూల్‌లో యోగా కార్యక్రమం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం డిజిపురం జెడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం కోత చైతన్య ఆధ్వర్యంలో యోగ శిక్షకులు చాట్ల కృష్ణవేణి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.తిరుపతిరావులు శుక్రవారం యోగ కార్యక్రమం నిర్వహించారు. 6, 7, 8 తరగతుల విద్యార్థులతో మంత్రాలను పఠిస్తూ ప్రతి ఆసనము ప్రాధాన్యతను వివరిస్తూ 12 అవృతాలు సూర్యనమస్కారాలను చేయించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ యోగాలో సూర్య నమస్కారాలు చాలా ప్రాధాన్యత గల అంశమని, ఇది 12 ఆసనాల సమాహారమని, ఇవి నిత్యం చేయడం ద్వారా శరీరానికి మనసుకు వ్యాయామం చేకూరుస్తుందని, మానసిక ప్రశాంతత చేకూరుస్తుందని తెలిపారు. దీనిని ప్రతిరోజు చేయించి విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, కృష్ణవేణి, రోజా పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ

అరసవిల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



అరసవిల్లి శ్రీసూర్యనారాయణస్వామి రథసప్తమి పురస్కరించుకుని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదవితరణ చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులుడాక్టర్‌సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగిందన్నారు. సుమారు 2500 మంది భక్తులకు పులిహోర, మంచినీటి ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు వివరించారు. ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత అయిన అరసవిల్లి సూర్యనారాయణస్వామి ఆశీస్సులు జిల్లా ప్రజలకు ఉండి అందరికీ మంచి జరగాలని కోరుతూ జిల్లా ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ స్వాధీనం

గార, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఈఆర్ఎస్ఐ ఎలక్ట్రో ఓఆర్ఎస్ వినియోగాన్ని నిలిపివేయాలని కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించినందుకు విశాఖపట్నం, ఇతర సమీప ప్రాంతాల నుంచి సుమారు 50 లక్షల విలువైన ఈ ఉత్పత్తులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 7 డిసెంబర్ 2023న ఢిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ, శ్రీఇంటర్నేషనల్ మాన్యుఫ్యాక్చరింగ్ లిమిటెడ్ దేశంలోనే ప్రముఖ ఎలక్ట్రోలైట్ బ్రాండ్ తయారు చేయడం, మార్కెట్ చేయడం కొనసాగించింది. ట్రేడ్‌మార్క్ ఉల్లంఘనకు సంబంధించిన ప్రాథమిక కేసును పేర్కొంటూ కోర్టు కాపీ క్యాట్‌బ్రాండ్‌ను నిషేదించింది. వినియోగదారులను తప్పుదారి పట్టించే లక్ష్యంతో ఉద్దేశపూర్వకంగా మోసపూరితంగా ఒకే విధమైన ట్రేడ్‌మార్క్, ప్యాకేజింగ్‌ను స్వీకరించారని కోర్టు నిర్దారించింది. ఈ చర్య వినియోగదారుల ప్రయోజనాలను, భద్రతను నిర్ధారిస్తుంది.

# వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

సంతకవిటి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



మండలం మామిడిపల్లిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ తూర్పు కాపు కారో ్పరేషన్ చైర్మన్ కోళ్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో సంతకవిటి మండలం చిన్నయ్యపేట పంచాయతీ సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస చక్రవర్తి సమక్షంలో చిన్నయ్యపేట గ్రామానికి చెందిన రూపిటి చిన్నప్పలనాయుడతో పాటు 100 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కోళ్ల అప్పలనాయుడు పసుపు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు గట్టి భాను, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరు గణేష్, మండల టీడీపీ సీనియర్ నాయకులు గట్టి రఘుబాబు, మొయ్య నారాయణప్పడు, చెలికాని మహేష్‌బాబు, రావు రవీంద్ర, యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రకృతి ఉత్పత్తుల అమ్మకాలు

కొత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



కొత్తూరులో గల స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు జరిగాయి. ఈ మేరకు పలువురు అధికారులు స్టాల్స్ ను సందర్శించి ప్రకృతి ఉత్పత్తులు కొనుగోలు చేసినట్లు ఎం.టి.సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు తెలిపారు. ప్రధానంగా బొప్పాయి, కొర్రలు, కూరగాయలు, అరటిపళ్లు, కాయలు కందులు, పసుపు, వంగ టమాటా, రాగులు, జొన్నపిండి, చిక్కుడు బెల్లం తదితర ఆర్గానిక్ వస్తువులు అమ్మకాలు జరిగాయన్నారు. స్టాల్‌ను సందర్శించి కొనుగోలు జరిపిన వారిలో మండల పరిషత్ ఏఓ బసవ రాంబాబు, ఎంఈఓ శ్రీనివాసరావు ఉన్నారు. కార్యక్రమంలో కొత్తూరు యూనిట్ ఇన్‌చార్జ చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు ఎస్.వెంకటరావు, ముఖలింగం, ప్రకృతి వ్యవసాయ రైతులు ఉన్నారు.

# బంగారం చోరీ కేసులో ముద్దాయికి జరిమానా, జైలుశిక్ష

కొత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

2021 సంవత్సరంలో జి.సిగడాం మండలం పరిధిలో గల పెంట గ్రామంలో జరిగిన బంగారం చోరీ కేసులో అదే గ్రామానికి చెందిన మక్క యశోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముద్దాయి కాకర్ల కృష్ణపై స్థానిక ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన సంగతి తెల్సిందే. ఇదిలా ఉండగా చోరీ కేసులో ముద్దాయి కాకర్ల కృష్ణ కేసును పొందూరు జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ బి.జ్యోత్స్న కేసు విచారణలో ప్రాసిక్యూషన్ తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రొక్కం శాంతి సంతోషి వాదనలు వినిపించారు. వాదనలు అనంతరం శుక్రవారం ముద్దాయికి ఒక సంవత్సరం సాధారణ జైలుశిక్షతో పాటు 2వేల రూపాయలు జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చినట్లు కొత్తూరు ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ స్థానిక విలేకర్లకు తెలిపారు.

# శ్రీకాకుళం వార్త

25 Glorious years



# ఆదిత్యున్ని దర్శించుకున్న మంత్రులు ధర్మాన, సీదిరి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



అరసవిల్లి శ్రీసూర్యనారాయణస్వామి జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న రథసప్తమి రోజున కలియుగ ప్రత్యక్ష దైవాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి ధర్మాన ప్రసాదరావు, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రథసప్తమి వేడుకలు గురువారం అర్ధరాత్రి నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయన్నారు. నేడు సూర్యభగవానుడు భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారన్నారు. రథసప్తమి రోజు కలియుగ ప్రత్యక్ష దైవాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉం దని, అరసవిల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు కన్నులపండుగగా కొనసాగుతున్నాయని కొనియాడారు. స్వామి వారి నిజరూప దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో చేరుకుంటున్నారని, రథసప్తమి రోజున స్వామివారిని దర్శించుకుంటే సకల పాపాలు హరించి అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసమని వివరించారు. అన్ని శాఖలు సమన్వయంతో చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామి వారిని కోరుతున్నట్లు మంత్రులు తెలిపారు.

# ఘనంగా 'పేరాడ' జన్మదిన వేడుకలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కాళింగ కార్పోరేషన్‌చైర్మన్ పేరాడ తిలక్ జన్మదిన వేడుకలు శుక్రవారం నందిగాంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున చేరుకుని తన అభిమాన నాయకునికి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, మాజీ ఉపముఖ్యమంత్రి, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసు, ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, నర్తు రామారావు, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, నందిగాం ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తితో పాటు కోటబొమ్మాళి మండలం నుంచి భారీసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ద్విచక్ర వాహనాలపైన, కార్లుపైన ర్యాలీగా వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. వీరంతా 38 గ్రామ పంచాయతీల నుంచి ఉదయం 9 గంటలకు కోటబొమ్మాళి మండల పరిషత్ ఆవరణకు చేరుకుని అనంతరం వెళ్లారు. వీరిలో ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సీనియర్ నాయకులు అన్నెపురామారావు, పేరాడ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా రామకృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్, కోటబొమ్మాళి, హరిశ్చంద్రపురం సర్పంచ్‌లు కాళ్ల సంజీవరావు, గురువెల్లి కేశవరావు, కొత్తపల్లి ఎంపీటీసీ ప్రతినిధి పంకు రాము, తదితరులు శుభాకాంక్షలు చెప్పిన వారిలో ఉన్నారు.

# అన్న క్యాంటీన్‌కు 200 రోజులు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త




స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ శుక్రవారంతో 200 రోజులు పూర్తి చేసుకుంది. టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బలహీన వర్గాలకు కిలోబియ్యం 2 రూపాయలకు అందించి పేదవారి ఆకలి బాధలు తీర్చి అన ్న అనిపించుకునే ఎన్‌టిఆర్ స్ఫూర్తితో 5 రూపాయలకే పేదవారికి రుచికరమైన భోజనం అందివ్వాలన్న ధృడ సంకల్పంతో అన్న క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందని నిర్వాహకులు శ్రీనివాస్, ధర్మాన నాగరాజులు తెలిపారు. టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం ప్రోత్సాహంతో స్థానిక దాతల సహకారంతో 200 రోజులు పూర్తి చేసుకోవడం జరిగింది. భోజనాలకు వచ్చినవారికి మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, పాగోటి ముత్తురాజు, మంగి రమణ,అచ్చయ్యరెడ్డి,మెట్ట మోహన్, కొత్తపేట కింజరాపు యువసేన సభ్యులు భోజనాలు అందజేశారు.


# కుంటిభద్రలో బాల్యవివాహాల నిషేదిత పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

కొత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

కొత్తూరు మండలం కుంటిభద్ర సచివాలయంలో సర్పంచ్ ప్రతినిధి అగతముడి పావనీ రంజిత్‌కుమార్ అధ్యక్షతన పంచాయతీ పరిధిలో బ్రెడ్స్-కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బాల్యవివాహాల నిషేదిత మరియు పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేసినట్లు మండల కోఆర్డినేటర్ జి.జగన్నాధం తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ ఆర్.కె.భట్టు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను, నష్టాలను ఆయన వివరించారు. మండల కోఆర్డినేటర్ జి.జగన్నాధం మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన బాలిక యొక్క హక్కు కోల్పోవడం, ఉన్నత చదువులకు దూరమవ్వడం, చిన్న వయస్సులో గర్భం దాల్చడం వల్ల శరీరం సహకరించక తల్లి బిడ్డకు ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వివాహ సమయాల్లో అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండి తీరాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. పంచాయతీల వారీగా ఈ బాల్య వివాహాల నిషేదిత మరియు పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సర్పంచ్ చైర్మన్, మహిళా పోలీస్ కన్వీనర్, సెక్రటరీ, విఆర్ఓ, పాఠశాల హెచ్ఎం, మహిళా సంఘం సభ్యురాలు, మహిళా వార్డు మెంబర్, ఆరోగ్య కార్యకర్త, స్వచ్ఛంద సంస్థ సభ్యుడు యూత్ సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు కలిసి 11 మందితో ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ


కోటబొమ్మాళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాల్లోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలకు స్థానిక టీడీపీ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కొత్తపేట మాజీ సర్పంచ్ వైసీపీ నాయకులు ఆర్.ముకుందరెడ్డి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే రేగులపాడు పంచాయతీ పరిధిలోని పేటపాడు గ్రామంలో రోణంకి కాకినాయుడు ఇటీవల మృతి చెందిన కారణంగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే నర్సాపురం పంచాయతీ ఎర్నాగులపేట గ్రామంలో శవ్వాన ప్రసాదరావు మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ పరామర్శల్లో మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, ముఖ్య నాయకులు కర్రి అప్పారావు, గొండు లక్ష్మణరావు, పట్ట సింహాచలం, సిమ్మ నారాయణరావు, పైల తవిటయ్య, పల్లి రాంబాబు, తదితరులు ఉన్నారు.

# వలంటీర్లే కీలకం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను ప్రజలకు నేరుగా అందించడంలో వలంటీర్ల వ్యవస్థ కీలకంగా వ్యవహరిస్తుందని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో వాలంటీర్లుకు వందనం కార్యక్రమంలో భాగంగా కోటబొమ్మాళి 1, 2 సచివాలయాల పరిధిలోని వాలంటీర్లుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివన్నారు. సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర పురస్కారాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ పురస్కారాల ద్వారా వలంటీర్లకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోస్థానిక సర్పంచ్ కాళ్ల ధర్మారావు, వై.పద్మజ, ఈఓపిఆర్‌డి బి.రామారావు, ఎంఎల్‌ఓ తారక్, తదితరులు ఉన్నారు.

# నాగచైతన్యచే 'ఆరంభం' టీజర్ రిలీజ్

మోహన్ భరత్‌న, సుప్రిత సత్యనారాయణ్ , భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలకపాత్రల్లో నటిస్తున్న చిత్రం ఆరంభం.. ఈసినిమాను ఏవీటి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అభిషేక్ విటి నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్.వి దర్శకత్వం వహిస్తున్నారు. ఒక డిఫరెంట్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఆరంభం సినిమా టీజర్‌ను స్టార్ హీరో నాగచైతన్య రిలీజ్ చేశారు. టీజర్ ఇంట్రెస్టింగ్‌గా



ఉందన్న నాగచైతన్య మూవీ టీమ్‌కు ఆల్ ది బెస్ట్ విషెస్ తెలిపారు. అనంతరం నాగచైతన్య మాట్లాడారు.. థ్రిల్లర్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఆరంభం టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గాఅన్పించిందనానరు. కొన్నిక్యారెక్టర్స్ లో గ్రే షేడ్స్ ఉన్నాయన్నారు. త్వరలో ఈసినిమాను థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందు మూవీ టీం ప్లాన్ చేస్తున్నారు.

# 'ఇద్దరికీ కొత్తేగా' ప్రారంభం

కె. హేమచంద్రారెడ్డిని హీరోగా పరిచయం చేస్తూ కృష్ణ క్రియేషన్స్ పతాకంపై కుల్లపరెడ్డి సురేష్‌బాబు స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్నచిత్రం ఇద్రికీ కొత్తేగా.. వసంత పంచమి, ప్రేమికుల రోజును పురస్కరించుకుని తాజాగా ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలోఘనంగా ప్రారంభోత్సవం జరుపుకుంది. ప్రముఖ నిర్మాత శ్రీనివాసరావు క్లాప్ ఇచ్చారు. సి.కళ్యాణ్ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. కెఎల్ దామోదర ప్రసాద్ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు.. హైకోర్టు న్యాయమూర్తి శ్వేత,



ప్రసన్నకుమార్, తమ్మారెడ్డి భరద్వాజ , రిటైర్డ్ జడ్జి మాల్యాద్రి, మేక మేనక స్క్రిప్టును దర్శకుడు సురేష్‌బాబుకు అందించారు. ఈసందర్భంగా చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ, వకాలత్ సినిమాతో హీరోగా మారిన సురేష్‌బాబు ఇపుడు దర్శకత్వం వహిస్తున్న ఈసినిమాలో కె.హేమ చంద్రారెడ్డి హీరోగా లాంచ్ చేస్తున్నారన్నారు.. మా అందరి సపోర్‌న ఆయనకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో సి.కళ్యాణ్, కెఎల్ దామోదర ప్రసాద్, తమ్మారెడ్డి భరధ్వాజ, హైకోర్టు న్యాయవాది శేత్వారెడ్డి,కాజా సూర్యనారాయణ, దర్శక, నిర్మాత సురేష్‌బాబు తదితరులు మాట్లాడారు.

# పొట్టేల్... నుంచి పవర్‌ఫుల్ సాంగ్


గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమాల్లో ఫ్రెష్‌నెస్, హానెస్టీ ఉంటుంది.. పల్లెటూరి వాతావరణంలో జరిగేసినిమాల్లో ఎమోషన్స్ పండితే అద్భుతాలు సృష్టిస్తాయి.. సాహిత్, మెత్కూరి దర్శకత్వం వహించిన పొట్టేల్ గ్రామీణ నేపథనయంలో కొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న చిత్రం. ఈసినిమా ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది... మొదటి సింగిల్ నాగిరో



చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. ఈపాట సినిమాలోని రొమాంటిక్ లేయర్‌ను ఆవిష్కరించింది. మ్యూజికల్ జర్నీలో భాగంగా రెండో సింగిల్ నవ్వరేతో ముందు వచ్చారు మేకర్స్... శేఖర్ చంద్ర సంగీతం అందించారు.. నిషా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్‌రెడ్డి కుడితి , ప్రజ్ఞా సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్‌కుమార్ సడిగే నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో అనన్య నాగళ్ల హీరోయిన్‌గా నటించింది.. మోనిష్ మారుతీ రాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

# 'మైరా' లాంటి సినిమా అవసరం: జీయర్‌స్వామి

పద్మశ్రీ ఫీచర్స్ పతాకంపై కన్నడలో తనకంటూ ప్రత్యేక గుర్తింపుతెచ్చుకున్న స్టైల్ శ్రీను దర్శకత్వంలో తెలుగులో డైరెక్టుగా వస్తున్న పాన్ ఇండియా చిత్రం మైరా.. ఈచిత్ర దర్శకుడు స్టైల్‌ఎను పరమహంస పరివ్రాజకాచార్య, ఉభయ వేదాంత నరపవర్తకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి వేనాధరామానుజ జీయర్‌స్వామి వారిని కలిసి ఈచిత్రం స్క్రిప్టు పూజ చేయించి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా జీయర్‌స్వామి మాట్లాడారు.. మైరా లాంటి చిత్రాలు ఇప్పటి సమాజానికి చాలా అవసరం అని అన్నారు. ప్రకృతికి విరుద్ధంగా జీవిస్తూ, పర్యావరణాన్నిన నాశ నం చేస్తున్న ప్రస్తుత సమాజానికి ఈచిత్రం ఎంతగానో ఉపయోగ పడేసినిమా మైరా అవుతుందని అన్పిస్తోం దన్నారు. ఈచిత్రాన్ని తెలుగు, కన్నడ భాషల్లో మాత్రమేకాకుండా అన్ని భాషల్లో పాన్‌ఇండియా సినిమాగా తియ్యండని, ఇలాంటి మంచి చిత్రానికి నా ఆశీస్సులు, సపోర్ట్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు స్టైల్ శ్రీను మాట్లాడుతూ మేం చేస్తున్న ఈచిత్రానికి తెలుగులో ఒక స్టార్ హీరోయిన్‌తోచేయటానికి ప్లాన్ చేస్తున్నామన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియ జేస్తామన్నారు.





న్యూ ఫొటో లుక్: రకుల్ ప్రీత్‌సింగ్

# అల్లరి నరేష్ 'ఆ ఒక్కటీ అడక్కు' సంగతులు

అల్లరి ఈజ్ బ్యాక్.అల్లరి నరేష్ తన గత కొనినన సినిమాల్లో కొన్ని సీరియస్ సబ్జెక్టులను ప్రయత్నించి తన బిగ్గెస్ట్ పోర్ట్ కామెడీకి తిరిగి వచ్చారు.. తన 61వ సినిమా కోసం డెబ్యూ డైరెక్టర్ మల్లి అంకంతో చేతులుకలిపారు.. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహనిర్మాత.. శుక్రవారం మేకర్స్ టైటిల్, ఫస్ట్‌లుక్, గ్లింప్స్‌ను విడుదల చేశారు.. అల్లరి నరేష్ తండ్రి ఈవివి



సత్యనారాయణ కెరీర్‌లో ఎపిక్ హిట్‌గా నిలిచిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు' ఈ పేరుని ఈ చిత్రానికి టైటిల్‌గా పెట్టారు.. అల్లరి నరేష్ పాత్రను పరిచయం చేయటంతోపాటు సినిమా ప్రమైజ్‌ను గ్లింప్స్ ఆసక్తికరంగా పరిచయం చేసింది.. అల్లరి నరేష్ పాత్ర పేరు గణ, అతని పెళ్లి గురించి కుటుంబసభ్యులు ఇరుగుపొరుగు వారు అడుగుతారు.. టైటిల్‌ను రివీల్ చేస్తూ ఆ ఒక్కటీ అడక్కు.. అని వారికి సమాధానమిచ్చారు.. పెళ్లి అనేది పాన్‌ఇండియా సమస్య అని చెప్తాడు.. అయితే సినిమా తెలుగులో మాత్రమే విడుదల కానుంది.. టైటిల్ లాగే, గ్లింప్స్ హిలేరియస్‌గా నవ్వులు పూయించింద.. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది.. మార్చి 22న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.

# ఇమ్రాన్‌హష్మీ తెరవెనుక షోటైమ్ సిరీస్

ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా, మౌనిరాయ్ , రాజీవ్ ఖం డేల్‌వాల్ , శ్రియాశరణ్, విశాల్ వశిష్ట కీలకపాత్రల్లో నటించిన వెబ్‌సిరీస్ షోటైమ్..ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై సుమిత్ రాయ్, పోరన్నర్ మిహిర్ దేశాయ్ రూపొందించి, రచించారు.. దీనికి మిహిర్ దేశాయ్ , అర్చిత్ కుమార్ దర్శకత్వం వహించారు. సుమిత్‌రాయ్, మిధున్ గంగోపాధ్యా , లారా చాందిని స్క్రీన్‌ప్లే అందించారు.... జెహాన్ హండా, కరణ్ శ్రీకాంత్ శర్మ సంభాషణలు రాశారు. ఎంతో ఆసక్తిగా




ఎదురుచూస్తున్న సిరీస్ షోటైమ్‌ట్రైలర్‌ను విడుదల చేశారు.. డబ్బు, వ్యాపారం, గ్లామర్, సంబంధాలు, జీవనశైలి బాలీవుడ్‌లో అత్యంత రహస్యంగా ఉంచబడిన అన్ని రహస్యాలను షోటైమ్ మార్చి 8న డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రత్యేకంగా విడుదలకానుంది. కార్యక్రమంలో ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకుడు, ఎండి కరణ్‌జోహార్ మాట్లాడుతూ, షోటైమ్ అనేది పరిశ్రమలోని అనేక విభిన్నఛాయలను ప్రదర్శించే కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో క్రియేటర్ సుమిత్ రాయ్ తదితరులు మాట్లాడారు.,

# దసరా కానుకగా ఎన్టీఆర్ 'దేవర'

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తాజా భారీ చిత్రం దేవర.. ఈసినిమాతో ఎన్టీఆర్ మరోసారి మాస్ అవతార్‌లో తన సత్తా చాటటానికి సిద్ధమవుతున్నారు.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ ఆలీఖాన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించబోతున్న ఈచిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది.. అందులో తొలిభాగం దేవర పార్ట్ 1 ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న విడుదల కానుంది.. దసరా సందర్భంగా దేవర పార్ట్1 అక్టోబర్ 10న తెలుగు, హిందీ,తమిల, కన్నడ, మలయాళ భాషల్లో



విడుదల చేయనున్నారు. ఈమేరకు రిలీజ్ చేసిన పోస్టర్ ఒకటి నెట్టింట్లో అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. ఎన్టీఆర్ పోస్టర్‌ను చూసి పానయన్స్ సంబరపడుతున్నారు.. ఈ పోస్టర్ చూస్తుంటే యాక్షన్ సీక్వెన్స్ హైలెవల్‌లో ఉండబోతోందని తెలుస్తోంది. ఎన్టీఆర్‌ను మరింత మాస్ క్యారెక్టర్‌లో చూపించబోతున్నారని తెలుస్తోంది. ఇదివరకే రిలీజ్ చేసిన దేవర గ్లింప్స్ ఏరేంజ్‌లో ట్రెండ్ అయ్యిందో సోషల్‌మీడియాలో ఎలాంటి రికార్డులు క్రియేట్ చేసిందో తెలిసిందే. ఎన్టీఆర్ టైటిల్‌పాత్రలో నటిస్తున్న దేవర చిత్రంలో ఇంకా ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్ తదితరులు నటిస్తున్నారు .నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్స్‌పై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె. ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు..

# మైండ్ బ్లోయింగ్ యాక్షన్ సీన్స్...

ఫైటర్ చిత్రం విడుదలైన నెలలోనే స్టార్ హీరో హృతిక్ రోషన్ తన తదుపరి చిత్రం కోసం కసరత్తు స్టార్ట్‌చేశారు.. జనవరి 25న విడుదలైన ఫైటర్ చిత్రం థియేటర్లలో విజయవంతంగా రన్ అవుతున్న సంగతి తెలిసిందే.. హృతిక్ నటించబోయే తదుపరి చిత్రం ఏదో కాదు. ఫ్యాన్స్ ఆసక్తికరంఆ ఎదురుచూస్తున్న వార్ 2.. రీసెంట్ ఇంటర్వ్యూలో సైతం హృతిక్ ఈచిత్రం షూటింగ్ గురించి మాట్లాడారు. అతి త్వరలో వార్ 2 మొదలుకాబోతోంది.. బహుశా నాకు ఊపరి తీసుకునే టైంకూడ ఉండదేమో అని తెలిపారు.. 2019లో విడుదలైన వార్ చిత్రంలో హృతిక్ ఏజెంట్ కబీర్ పాత్రలో అదరగొట్టారు. ఆ మూవీ గురించి ఆడియెన్స్ ఇప్పటికే మాట్లాడుకుంటున్నారు.. హృతిక్, టైగర్ ష్రాఫ్ కలిసి నటించిన ఆ చిత్రం అంతలా ప్రభావం చూపింది.. దీంతో వార్2పై ఆసక్తి పెరిగిపోయింది.. వచ్చే వారమే వార్ 2 షూటింగ్ ప్రారంభం కాబోతున్నట్టు తాజాగా యూనిట్ అధికారికంగా ప్రకటించింది. వార్2లో ఈసారి హృతిక్‌తోపాటు యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడ



నటిస్తున్నారు అని చెప్పగానే అంచనాలు తారస్థాయికి చేరారు. ఈ స్పై యూనివర్స్‌లో తారక్ భాగం కాబోతుండటం ఆసక్తిగా మారింది.. యష్ రాజ్ ఫిలిమ్స్ స్పైయూనివర్స్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దర్శకఉడు ఆయాన్ ముఖర్జీ రూపొందిస్తున్నారు. ఈచిత్రంలో హృతిక్ రోషన్‌ను మరింత కొతనగా చూపించబోతున్నట్టు తెలిసింది. హృతిక్ ఫిబ్రవరి 23న ఉంచి వార్ 2 షూటింగ్‌లో జాయిన్ అవుతారు.. ఈ ఫస్ట్‌షెడ్యూల్‌లో దర్శకుడు ఆయాన్ ముఖర్జీ, హృతిక్‌రోషన్ ఇంట్రడక్షన్ సీన్‌ను రెండువారాల పాటు చిత్రీకరించబోతున్నారు. ఆడియెన్స్ కి గూస్ బంప్స్ తెప్పించే విధంగా మైండ్ బ్లోయింగ్ యాక్షన్‌తో హృతిక్ ఇంట్రడక్షన్ ఉండబోతోందని తెలిసింది.. గత రెండు వారాల నుంచి హృతిక్ వార్ 2 చిత్రం కోసం పర్ఫెక్ట్ బాడీ షేప్ పొందేందుకు జిమ్‌లో కష్టపడుతున్నారు. ఆ సమయంలోనే హృతిక్ గాయపడ్డారు. ప్రస్తుతం హృతిక్ కోలుకుంటున్నారు. వచ్చేవారం షూటింగ్ కోసం రంగంలోకి దిగబోతున్నట్టు యూనిట్ తెలిసింది.. ఈచిత్రం డార్క్ ధీమ్‌లో ఇండియన్ స్క్రీన్‌పై నెవర్ బిఫోర్ యాక్షన్ ఫీస్ట్ అందించబోతునన్నట్టు తెలుస్తోంది.

# 'డర్టీఫెలో' సాంగ్ రిలీజ్

శ్రీమతి గూడూరు భద్రకాళీ సమర్పణలో రాజ్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శాంతి చంద్ర, దీపిక సింగ్, మిస్ ఇండియా 2023 సిమ్రితి, హీరోహీరోయిన్లుగా ఆడారి మూర్తి సాయి దర్శకత్వంలో జిఎస్‌బాబు నిర్మించిన చిత్రం డర్టీఫెలో.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకని, రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈసినిమాలోని సందేవేల పాటను ప్రముఖ దర్శకుడు సాయిరాజేష్ రిలీజ్ చేశారు.. ఈకార్యక్రమంలో తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, చిత్రం హీరోశాంతి చంద్ర, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, నా మిత్రుడు శాంతి చంద్ర




నటించిన డర్టీఫెలో సినిమాలో సందెవేళ సాంగ్ బాగుందన్నారు.. సినిమా రిలీజ్ అయ్యి మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో శాంతి చంద్ర మాట్లాడుతూ, త్వరలో ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ కోలగట్ల వీరభద్రస్వామి

## శంఖారావం సభలో లోకేష్ ఆరోపణ






విజయనగరం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి

జగన్ ఒక అవినీతి స్టార్ అని, ఆయన ఏ స్కామ్ తెచ్చినా దాని వెనుక ఒక కుంభకోణం ఉంటుందని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. సెంటు స్థలాల పేరుతో ఏడు వేల కోట్లు దోచేశారని కూడా ఆయన ఆరోపించారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ ప్రభుత్వం తిన్నదంతా కక్కిస్తామని స్పష్టం చేశారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రమైన విజయనగరంలో శుక్రవారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబును చూస్తే కియా గుర్తొస్తుందని, జగన్‌ను చూస్తే కోడికత్తి గుర్తొస్తుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు విజనరీ అయితే జగన్ ప్రిజనరీ అని సెటైర్ వేశారు. జగన్ కేసుల్లో నిందితుడిగా ఉన్న విజయసాయిరెడ్డి మాన్సాస్ ట్రస్టు ద్వారా ప్రజలకు అనేక సేవలు అందించిన అశోక్‌గజపతిరాజును అవమానించారని విమర్శించారు. అశోక్‌గజపతిరాజుతో ఎందుకు పెట్టుకున్నానా అని భయపడేలా చేస్తానని ఈ సందర్భంగా లోకేష్ హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి విజయనగరాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని ఆరోపిస్తూ అవినీతి రాజు ఎవరు అంటే ప్రజలంతా కోలగట్లను చూపిస్తారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే కోలగట్ల తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ అనంత్‌బాబుతో కలిసి విజయనగరాన్ని గంజాయికి అడ్డాగా మార్చారని ఆరోపించారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ ఆడదాం ఆంధ్రా పేరుతో జగన్ ప్రజా జీవితాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. విజయనగరంలో విచిత్రమైన రాజకీయ పరిస్థితులు నెలకొన్నాయని వ్యాఖ్యానించారు. స్థానిక ఎమ్మెల్యే వైసీపీని కాకుండా తనను చూసి ఓటేయ్యాలని కోరుతున్నారని, ఆయన అంతరార్థం ఏంటో తనకు అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఏం అభివృద్ధి చేశారని ఊరు నిండా ఫ్లెక్సీలు వేసుకుంటున్నారని, ఎందుకు ఓటు వెయ్యాలని అశోక్‌గజపతిరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామిని ప్రశ్నించారు. టీడీపీ ఇన్‌ఛార్జ్ అదితి గజపతిరాజు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఏం చేసిందో వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందో ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని సూచించారు. ఎమ్మెల్యే వీరభద్రస్వామి రెవెన్యూ యంత్రాంగాన్ని తన గుప్పెట్లో పెట్టుకుని ప్రతీ పనికి అధికారులతో పాటు ప్రజలను కూడా తన వద్దకు రప్పించుకుంటున్నారని విమర్శించారు. నగరపాలక సంస్థలో ఏ చిన్న పని కావాలన్నా ఎమ్మెల్యే స్వామి వద్దకు వెళ్ళాల్సి వస్తోందని ప్రజలే విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే స్వామి నేతృత్వంలో సెటిల్‌మెంట్లు, భూ ఆక్రమణలు పెరిగిపోయాయని ఆరోపించారు. జనసేన సమన్వయకర్త పాలవలస యశస్వి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పెద్దలు అడ్డగోలుగా దోపిడీకి పాల్పడుతూ పంచభూతాలను కూడా మింగేస్తున్నారని ఆరోపించారు. విజయనగరం నియోజకవర్గం అంతా స్వామి మయమైపోయిందని, ఓటు ఆయుధంతో ఆయనకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. రాష్ట్రంలో టీడీపీ-జనసేన జెండా ఎగరవేసేందుకు ఇరుపార్టీల క్యాడర్ కలిసిమెలిసి పని చేయాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, జనసేన నాయకురాలు లోకం మాధవితో పాటు విజయనగరం నగర పార్టీ అధ్యక్షుడు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గంటా పోలినాయుడు, జొన్నవలస ఎమ్పీటీసీ పూసపాటి రాజేష్‌కుమార్‌తో పాటు టీడీపీ-జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా ఈ సభలో పాల్గొన్నారు.

## నారాయణరావుతో నారా లోకేష్ మాటామంతీ



గుర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజకవర్గం ఐటిడిపి అధ్యక్షుడు నాగుల పల్లి నారాయణరావును టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా లోకేష్ అభినందించారు. గురువారం చీపురుపల్లిలో జరిగిన తెలుగుదేశంపార్టీ శంఖారావం సభ జరిగింది. తదనంతరం నారాయణరావును దగ్గరకు పిలిచి పార్టీకి చేసిన సేవను గుర్తించి అభినందించారు. సోషల్ మీడియాలో మరింతగా కృషి చేయాలని కోరారు. అలాగే రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో జరుగనున్న పార్టీ పరిస్థితిలపై సమస్యలు అడిగి తెలుసుకుని కార్యకర్తలు పట్టుదలతో పార్టీ బలోపేతానికి కృషి చేసేలా పని చేయాలని పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

## దమ్ముంటే నాపై కేసులు పెట్టండి : సంధ్యారాణి

సాలూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో జరిగిన శంఖారావం సభలో నారా లోకేష్ ఒక ఉత్తేజ పూర్వకమైన ప్రసంగం అందించి నియోజకవర్గ టీడీపీ నాయకులకు కార్యకర్తలకు ఎంతో ఉత్సాహాన్ని నింపారని గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరను సిరాలేని పెన్ అని అనేసరికి ఆయనకు ఎంతో రోషం వచ్చిందని దాంతో అట్రాసిటీ కేసు పెడతానని బెదిరిస్తున్నారంటే నిజాలు మాట్లాడతే బిసి, ఓసి వర్గానికి చెందిన వారిపై అట్రాసిటీ కేసులు పెడతారా దమ్ముంటే నాపై కేసులు పెట్టాలని సవాల్ విసిరారు. అంతేకాకుండా బి.సి, సీలు ఓట్లు వేయకుండా మీరు గెలిచి పదవులు పొందారా అలాగే విలేకర్లు మాట్లాడిన రాసిన వారిపై కూడా అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించడం మీకే చెల్లిందని విమిర్శంచారు. డిప్యూటీ సీఎం పదవిలో ఉన్న మీరు మీ కన్నా చిన్న పదవిలో ఉన్న చిన్నశ్రీను ఏం చేస్తే అది చేస్తున్నారని అనడం నిజం కాదా అని ప్రశ్నించారు. 18 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి గిరిజన యూనివర్సిటీ ఎందుకు తప్పించుకోలేక పోయారో గిరిజన మంత్రిగా ఉన్న మీరు గిరిజనులకు అన్యాయం జరిగిన మాట్లాడలేకపోయారని మేము అడిగిన దానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పట్టణంలో వంద పడలక ఆసుపత్రి ఇంతవరకు నిర్మించలేదని మీరు అలాగే గిరిజన రగామాల్లో స్కూళ్ళు మూతపడితే పట్టించుకోలేని మీరు కనీస గిరిజన శాఖ మంత్రిగా ఐటిడిఎను ఒక్కసారి సందర్శించారా అని అనేక విషయాలపై మాట్లాడి వీటికి సమాధానం దమ్ముంటే చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ పట్టణ మండల అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, పరమేష్, కూనిశెట్టి బీమా, అల్లు అప్పయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ దంపతులు



విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

విజయనగరం దర్మపురిలో జిల్లా పరిషత్ చైర్మన్ స్వగృహం, సిరిసహస్ర రైజింగ్ ప్యాలెస్‌లో రథసప్తమి పూజలు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు దంపతులు మజ్జి పుష్పాంజలి, కుమార్తె సిరిసహస్ర పూజలో పాల్గొన్నారు. వీరికి వేదపండితుల ఆధ్వర్యంలో రథసప్తమి పూజలు ఘనంగా నిర్వహించారు. వారు వేదపండితుల ఆశీర్వదం పొందారు. తదనంతరం సిరిసహస్ర నోముల పూజ. చిత్రగుప్తుని పఠంను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. రథసప్తమి వేడుకల్లో భాగంగా ప్రతి రోజు ఒక నోము జరగనుంది. అదేవిధంగా 16 మంది ముంతైదువులకు సిరిసహస్ర తాంబుళాలు అందించారు.

## మానసిక దివ్యాంగుల పాఠశాలలో బ్లాక్‌యూనిట్‌ని ప్రారంభించిన సిరిసహస్ర

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



విజయనగరం స్థానిక వైష్ణవు వారివీధిలో గల వికాస్ మానసిక దివ్యాంగుల పాఠశాల ఆధ్వర్యంలో దివ్యాంగుల మనుగడ కోసం వారి అభివృద్ధి కోసం హస్త కళలను ప్రోత్సహిస్తూ పాఠశాల ఆవరణలో బ్లాక్ ప్రింటింగ్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ వైఎస్సార్ సిపి డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె సిరిసహస్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం కృషితో వస్త్రాలపై పలు డిజైన్లతో ప్రింటింగ్ వేసి వస్త్రాలను తయారు చేయడం ఎంతైనా అభినందించదగ్గ విషయమన్నారు. మహిళలందరూ కలిసి చీరలను అందంగా తయారు చేయడం వారి కృషికి అందరం అభినందించాల్సి ఉందన్నారు. అనంతరం స్థానిక పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులతో సరదాగా ప్రేమానురాగాలతో హక్కును చేర్చుకుని వారికి కావాల్సిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలంతా సిరిసహస్రతో ముచ్చటించారు. అనంతరం పిల్లలందరికీ చాక్లెట్లను పంపిణి చేశారు.

### ఆర్థిక సాయం ...

సాలూరు మండలం మెట్టవలస గ్రామానికి చెందిన గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న నిమ్మక నరేష్ కుటుంబీకులు వచ్చి తమ సమస్యను సిరిసహస్రకు తెలియజేశారు. వెంటనే ఆమె స్పందించి తక్షణమే ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. మీ సమస్యపై ప్రభుత్వ పరంగా ఏమైనా ఆర్థిక సహాయ సహకారాలు అందించేందుకు తన తండ్రి దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.

## రాజాపులోవ గ్రామ అధ్యక్షుడిగా కిలారి అచ్చెన్న నియామకం

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



భోగాపురం మండలం రాజాపులోవ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా కిలారి అచ్చెన్నను నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరగడ రమేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లిమర్ల నియోజకవర్గం పరిధిలో గల గ్రామాలను కాంగ్రెస్ పార్టీ పర్యటిస్తున్న నేపథ్యంలో ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. ఈయన గతంలో రాజాపులోవ గ్రామానికి మాజీ సర్పంచ్‌గా కూడా పని చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు సూచించారు. తమవంతు సహాయ సహకారాలు ఎల్లవేలాల ఉంటాయని మీకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల అధ్యక్షుడు వాకాడ రమణ అప్పలరెడ్డి, డెంకాడ మండల అధ్యక్షుడు టి.సూరిబాబు, పూసపాటి మండల అధ్యక్షుడు గురువులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్న యువత

శృంగవరపుకోట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



జనసేన పార్టీలోకి చేరికలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఎస్.కోట నియోజకవర్గంలోని లక్కవరపుకోట మండలం వీరభద్రపేట, వేపాడ మండల బొద్దాం గ్రామాలకు చెందిన వైసిపి పార్టీ నుంచి సుమారు వంద మంది యువత శుక్రవారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన యువతను పార్టీ కండువాతో ఆహ్వనించి ఆయన అభినందనలు తెలిపారు రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ పార్టీలు అధికారంలోకి రావడం ఖాయమని ఇక మన్ముందు వైసిపి పార్టీ నుంచి భారీ వలసలు ఉంటాయని జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ తెలిపారు. జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 20 నుంచి తోటపల్లి వెంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవాలు

గరుగుబిల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



ఉత్తరా ంధ్రలో చిన్న తిరుపతిగా ప్రిసిద్ధి గాంచిన శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవాలు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని దేవస్థాన కార్యనిర్వహణ అధికారి పి.వి సూర్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 19న సాయంత్రం ఐదు గంటలకు పూజలు ప్రారంభమవుతాయని చెప్పారు. 20న సాయంత్రం నాలుగు గంటల నుంచి కల్యాణ ఉత్సవాల ప్రారంభమవుతాయన్నారు. 24 వరకు అత్యంత వైభవంఆ నిర్వహించనుననట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. కల్యాణంలో పాల్గొనే భక్తులు ముందుగా 500 రూపాయలు కార్యాలయంలో చెల్లించి రషీద్ తీసుకోవాలన్నారు. 20న నిర్వహించే స్వామి వారి కల్యాణంలో భక్తులు పాల్గొనాలన్నారు.

## పల్లె చెంతకే ప్రభుత్వ సేవలు ఎమ్మెల్యే బొత్స

దత్తిరాజేరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



ప్రజలు ఏ ఆఫీసు చుట్టూ తిరగకుండా గ్రామాల్లోని ప్రభుత్వ సేలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మండలంలోని పొరలి గ్రామంలో సచివాలయం భవనం రైతు భరోసా కేంద్రం ఆరోగ్య కేంద్రాలను ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, సర్పంచ్ మిత్తిరెడ్డి ధనలక్ష్మితో భవనాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన మాట నూటికి నూరు శాతం అంతకంటే ఎక్కువ అమలు చేశారన్నారు. నవరత్నాల్లో భాగంగా గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్య స్థాపన లక్ష్యంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించాలని సంకల్పంతోనూ గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వాటి ద్వారా వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి ఇంటి వద్దదకే ప్రభుత్వ పథకాలన్నీ నేరుగా లబ్దిదారులు ఖాతాల్లోకి జమ చేసిన ప్రభుత్వం మరో రాష్ట్రంలో లేదని ఇటువంటి పరిపాలన ఏ సీఎంను చేయలేదని ఇతను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు సీఎం సంక్షేమ పథకాలను అందించారని కాబట్టి ప్రజలను కోరుకునేది మీరు రెండు బటన్ నొక్కితే చాలన్నారు. ఎమ్మెల్యేగా నాకు రెండో బటన్ ఎంపిపి ఫ్యాన్ గుర్తుపై నొక్కాలని కోరారు. ఈ కార్యక్మమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ సుమల శ్రీను, జీసెస్ కన్వీనర్ ఫనీంద్ర, పార్టీ కన్వీనర్ రాపాక కృష్ణార్జున మండల యువజన అధ్యక్షుడు చిరంజీవి, సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్ ర్యాకర్లకు అభినందనలు వెల్లువ

బొబ్బిలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

శ్రీ చైతన్య ఐపిల్ విద్యార్థులు జెఈఈ మెయిన్స్‌లో 16 మంది విద్యార్థులు నూరు శాతం సాధించడం సర్వత్రా ఆనందం తెలియజేశారు. అలాగే అధిక సంఖ్యలో ర్యాంకులు సాధించడం పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. బొబ్బిలికి చెందిన అనేక మంది విద్యార్థులు అక్కడ చదవడం పట్ల మరిన్నో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఇంతటి విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపాల్ నాగభూషణం, సురేష్, వైస్ ప్రిన్సిపాల్ బాగ్యలక్ష్మిను, ఇతర సిబ్బందిని పలువురు ప్రజా సంఘాలు వారికి అభినందనలు తెలియజేశారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## మా యుద్ధం అవినీతిపైన : బోనెల విజయ్‌చంద్ర

పార్వతీపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



మా యుద్ధం వైసిపి ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతిపై తప్ప వ్యక్తిగతంగా కాదని టీడీపీ ఇన్‌ఛార్జి బోనెల విజయచంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ పాల్గొన్నారు. విజయచంద్ర మాట్లాడుతూ రాజకీయాలు హుందాగా చేయాలని అధికారం ఉంది కదా అని అహంకారాన్ని ప్రదర్శిస్తే రానున్న ఎన్నికల్లో ప్రజలు తిప్పి కొట్టడం ఖాయమన్నారు. జాతీయ నాయకుడు లోకేష్ స్థాయి మీ స్థాయి తెలుసుకుని మాట్లాడాలన్నారు. గతంలో ఎంతో మంది రాజకీయ నాయకులను చూశాం కాని ప్రస్తుతం జోగారావు మాదిరి రాజకీయాలను వ్యక్తిగత విమర్శలకు ఏ నాయకులు వాడుకోలేదని అదే మొదలు పెడితే క్షమించేది లేదన్నారు. అవినీతి ఆరోపణలపైన భూ కబ్జాలపైన బహిరంగ చర్చకు తెలుగుదేశం పార్టీ తరపున మేము సిద్ధంగా ఉన్నామని దేనికైనా జోగారావు తన వర్గాన్ని తీసుకుని ముందుకు రావాలని సవాల్ విసిరారు. కార్యకర్తలను కాపాడుకునే పార్టీ తెలుగుదేశం అని చిల్ల మనుషులుగా చూసే పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. అధికారంలో మీరున్నారు మేము అవినీతి చేశామంటున్నారు మీకు ఒక కమిటీని వేసుకుని వెరిఫికేషన్ చేసుకోవచ్చని తన ఇంటి గురించి మాట్లాడితే మా స్థలం గడ్డలో కలిసింది గాని మేము ఎవరి స్థలం ఆక్రమించలేదని ఆ ఇంటికి టౌన్ ప్లానింగ్ కూడా ఉందని రెగ్యులరైజేషన్ చేసిన సర్టిఫికేట్స్ కూడా ఉన్నాయన్నారు. తెలుగుదేశం నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, పి.సీతారాం, మంచి వెంకటేష్, బోస్, చంటి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కురుపాం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



మండలంలో గుంజరాడ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీ కొన్న ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను హుటాహుటీన భద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గుమ్మలక్ష్మీపురం నుంచి నీలకంఠాపురం వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడు పొక్కిడి గ్రామానికి చెందిన సీమల జయశంకర్‌గా గుర్తించారు.

## టైర్స్ అండ్ అలైన్‌మెంటు షాప్ ప్రారంభోత్సవం

రామభద్రపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ విజయదుర్గ టైర్స్ అండ్ వీల్ అలైన్మెంట్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేడుకగా పైడితల్లమ్మ ప్రథమవార్షికోత్సవం

గజపతినగరం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



గజపతినగరంలో వేంచేసి ఉన్న శ్రీ పైడితల్లి అమ్మవారి ప్రథమవార్షికోత్సవం ఆలయ దర్మకర్త కందుల వెంకట చిన్నయ్య స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకగా జరిగాయి. శుక్రవారం అమ్మవారిని దర్శించేందుకు భక్తులు పోటెత్తారు. నిర్వాహకులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయడంతో పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, పలువురు మండల ప్రజాప్రతినిధులు కూడా శుక్రవారం అమ్మవారి దర్శనం చేసుకున్నారు. వీరికి ఆలయ దర్మకర్త చిన్నయ్యస్వామి, ఉప సర్పంచ్ కర్రి రామినాయుడు, కర్రి నానాజీ ముందుగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి నిర్వహించిన రేలారేరేలారే జానపద పాటలు, జబర్దస్త్ టీం అప్పారావు వినోద్ ఆధ్వర్యంలో హస్య భరిత సన్నివేశాలు ప్రేక్షకులను అలరించాయి. అనంతరం నిర్వాహకులు సుమారు పది వేల మందికి మహాన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లు చేపట్టడతో భక్తులు ప్రశాంతంగా ప్రసాదానిన స్వీకరించారు.

## 18న జనసేన జెండా ఆవిష్కరణ

బలిజిపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



మండలంలోని నారాయణపురం గ్రామంలో ఈ నెల 18వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకి జనసేన జెండా ఆవిష్కరన చేస్తూ యాభై కుటుంబాలను జనసేన పార్టీలో జాయిన్ చేయడం కూడా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ కార్యనిర్వాహణ కార్యదర్శి బాబు పాలూరు, బొబ్బిలి టీడీపీ ఇన్‌చార్జి బేబీనాయన, పార్వతీపురం ఇన్‌చార్జి బోనెల విజయ్‌చంద్ర, బలిజిపేట మండల నాయకులు, నారాయణపురం జసనేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది.

## బదిలీ అధికారులకు ఘన సత్కారం

గరివిడి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



గరివిడి మండలంలో గత నాలుగున్నరేళ్ళుగా పని చేస్తూ బదిలీ అయిన అధికారులకు శుక్రవారం గరివిడిలో ఘనంగా సత్కరించారు. గరివిడి ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, తహశీల్దార్ తాడ్డె గోవింద్‌లు గరివిడిలో పని చేస్తూ ఇటీవల బదిలీ అయ్యారు. బదిలీ అయిన బాస్కరరావు, గోవింద్‌లకు ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, మాజీ ఎఎంసి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావులు దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలు అందించి వారి సేవలను కొనియాడారు. నిబద్దత, అంకితభావంతో పని చేసి గరివిడి మండలానికి గుర్తింపు తెచ్చిన ఇద్దరు అధికారులు సేవలు చిరస్మరణీయమని వక్తలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ పి.రామారావు, వివిధ శాఖాధికారులు, నూతనంగా బాధ్యతలు చేపట్టి ఎంపిడిఒ తహశీల్దార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

Id Name Dalai **Govindamm** Name Change **SATIVADA GOVINDAMMA**, New name as per pan card Addhaar card Name Sativada Govindamma W/o Pakeeru Naidu, Galavalli Village, Balijipeta Mandalam, Parvathipuram Manyam Dist.

17-2pg10fV.qxd:17-2pg10fV.qxd 1/1/02 7:38 AM Page 1




MINISTRY OF
NEW AND
RENEWABLE ENERGY
GOVERNMENT OF INDIA

# మీ ఇంటికి ఉచిత విద్యుత్ మరియు సౌరశక్తి కానుకగా ఇవ్వండి
# పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనలో భాగం అవ్వండి



"ఈ పథకం వలన ఆదాయం ఎక్కువ, విద్యుత్ బిల్లులు అతి తక్కువ మరియు ప్రజలకు ఉద్యోగ కల్పనల ప్రయోజనం కలుగుతుంది."
- గౌ॥ శ్రీ నరేంద్ర మోదీ, భారత ప్రధాని

## 1 కోటి ఇళ్ళకు రూ.75000 కోట్లు పథకం

### ఈ పథకం యొక్క ప్రాధాన్య ముఖ్యాంశాలు

- ప్రతీ నెలకు 300 యూనిట్ల వరకు విద్యుత్ సౌకర్యం
- రూ.78000 వరకు సబ్సిడీ
- అతి తక్కువ వడ్డీ రేట్లకు ఋణ సౌకర్యం
- అతి సులువుగా చేరగల విధానం



రిజిస్ట్రేషన్ కొరకు pmsuryaghar.gov.in లాగిన్ అవ్వండి లేదా QR కోడ్ స్కాన్ చేయండి

cbc 28101/13/0015/2324


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.